RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:157 WEDNESDAY,NOVEMBER 18,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :157 బుధవారం, నవంబర్ 18, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



ఫలించిన రేవంత్ రెడ్డి భేటీ

సమ్మక్క సాగర్ ఎన్వోసీకి ఛత్తీస్‌గఢ్ హామీ..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: గోదావరిపై నిర్మించిన సమ్మక్క సాగర్ బ్యారేజీకి ఎన్వోసీ ఇవ్వాలని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ఎన్వోసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు ఆయన హామీ ఇచ్చారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాల వేగం పెంచింది. రెండు రోజుల క్రితం ప్రధాని నరేంద్ర మోదీతోనూ చర్చించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ దిల్లీ నుంచి నేరుగా రాయ్‌పూర్ వెళ్లి ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌సాయితో భేటీ అయ్యారు. సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణానికి నిరభ్యంతర పత్రం ఇవ్వాలని ఛత్తీస్‌గఢ్ సీఎంను రేవంత్ రెడ్డి కోరారు. ఎల్‌నినో పరిస్థితుల వల్ల తెలంగాణలో నీటి అవసరాలు మిగతా2లో

ముధోల్‌లో మారుతున్న రాజకీయ స్వరం



కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు..

గులాబీ కండువా కప్పుకున్న 11 మంది సర్పంచులు, నలుగురు ఉపసర్పంచులు మరియు పలువురు ముఖ్య నాయకులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ముధోల్ నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. నియోజకవర్గంలో రాజకీయ స్వరం మారుతున్నదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొంటున్న నేపథ్యంలో, వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో, పార్టీ సీనియర్ నాయకురాలు రమాదేవి ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. పార్టీలో చేరిన వారికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ మంచి భవిష్యత్తు మిగతా2లో

చరిత్ర సృష్టించనున్న నవంబర్ 19

లక్షలాది ఇళ్లలో సంక్షేమ వెలుగులు

సంక్షేమ వెలుగులు కొత్త పింఛన్లు, రూ. 5 లక్షల ఇందిరమ్మ జీవిత బీమా, నేతన్నలు-గీత కార్మికులకు సరికొత్త భరోసా..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: భారతీయ ప్రజాస్వామ్య చరిత్రలో, సంక్షేమ రంగంలో తెలంగాణ రాష్ట్రం మరో అపూర్వ ఘట్టానికి వేదికవుతోంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కేవలం మాటల గారడీలు కాకుండా, చేతల్లోనే చేవ చూపిస్తూ అడుగులు వేస్తోంది. పాలన పగ్గాలు చేపట్టిన నాటి నుంచి ప్రజా ఆకాంక్షలను నెరవేరుస్తూ, ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వమే ఒక పెద్ద దిక్కుగా నిలుస్తుందనే భరోసాని ఇస్తోంది. ఇందులో భాగంగా నవంబర్ 19వ తేదీ తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ మైలురాయిగా నిలవనుంది. ఒకే రోజు బృహత్తర సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, దేశం గర్వించదగ్గ రీతిలో రేవంత్ సర్కార్ మిగతా2లో



డేటింగ్ యాప్ ముఠా గుట్టురట్టు గ్రిండర్ వేదికగా మత్తుమందుతో దోపిడీలు,

36 తులాల బంగారం స్వాధీనం..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: హైదరాబాద్ డేటింగ్ యాప్ ద్వారా యువకులతో పరిచయాలు పెంచుకుని, బాధితుల నుంచి భారీగా నగదు, బంగారు ఆభరణాలు దోచుకుంటున్న ఐదుగురు సభ్యుల ముఠాను మల్కాజిగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. వీడియో కాల్స్ ద్వారా బాధితుల ఆస్తుల వివరాలు ఆరా తీసి, నమ్మకంగా మాట్లాడుతూ వారి ఇళ్లకు వెళ్లి మద్యంలో మత్తుమందు కలిపి దోపిడీలకు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. అనంతరం బాధితుల ప్రైవేట్ ఫొటోలు, వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్ చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఈ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. పక్కా సమాచారంతో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి మిగతా2లో

ఇంటర్ బోర్డు రద్దు ఆలోచనను విరమించుకోండి

బడుగు బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తుకు ఇదే వారధి..
అన్ని జిల్లాల్లో పబ్లిక్ హియరింగ్ నిర్వహించాకే నిర్ణయం తీసుకోవాలి
లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదు కల్వకుంట్ల కవిత

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: ఇంటర్మీడియట్ బోర్డును రద్దు చేయాలనే ప్రభుత్వ ఆలోచనను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. మంగళవారం సోమాజిగూడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇంటర్ బోర్డును రద్దు చేస్తే అన్నింటికంటే ఎక్కువగా నష్టపోయేది ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత చదువులకు వెళ్లడానికి ఇంటర్మీడియట్ విద్య మిగతా2లో



వెండి మెరుపుల మాటున కిడ్నీలను తినేసే విషం

- స్వీట్లు, పాన్ షాపుల్లో కల్తీ మాఫియా మృత్యుపాశం..!
- రూ.100 కోసం ప్రాణాలతో చెలగాటం..
- నాలుగు డెన్‌లపై పోలీసుల మెరుపు దాడి!





తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: నోరూరించే స్వీట్లు, పాన్‌లపై మెరిసేది స్వచ్ఛమైన వెండి పూత అనుకుని తింటున్నారా? అయితే మీరు తింటున్నది వెండి కాదు.. మీ కిడ్నీలను, నరాలను తినేసే భయంకరమైన అల్యూమినియం విషం! లాభాల కక్కుర్తితో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీ మాఫియా గుట్టును హైదరాబాద్ పోలీసులు రట్టు చేశారు. నగరంలోని నాలుగు రహస్య తయారీ కేంద్రాలపై మెరుపు దాడులు చేసి సీజ్ చేశారు.ల భారీగా నకిలీ సరుకు స్వాధీనం: టాస్క్‌ఫోర్స్ పోలీసులు మిగతా2లో

హైదరాబాద్‌లో మరోసారి భూముల మెగా వేలం..



- నవంబర్ 25, 27 తేదీల్లో హెచ్ఎండీఏ స్థలాల ఈ-వేలం
- రాయదుర్గం టీ-హబ్‌లో ముగిసిన ప్రీ-బిడ్ సమావేశం
- హుడా హైట్స్, నియోపొలిస్, మూసాపేట్ ప్రాంతాల్లో భూముల విక్రయం
- ఆన్‌లైన్ బిడ్డింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించిన ఎంఎస్‌టీసీ
- ఈఎండీ, వసతులపై బిడ్డర్ల సందేహాలు నివృత్తి చేసిన అధికారులు



రాజీవ్, సోనియాల అనుబంధంపై వ్యాఖ్యలు..

- సోనియా గాంధీ పుస్తకావిష్కరణలో తల్లిదండ్రుల అనుబంధాన్ని గుర్తుచేసుకున్న రాహుల్
- తల్లిదండ్రుల భోజన సమయాల గురించి మాట్లాడిన వ్యాఖ్యలపై విమర్శలు
- విమర్శలకు కౌంటర్‌గా ఎక్స్‌లో శివపార్వతుల శిల్పం ఫొటో పోస్ట్ చేసిన ప్రతిపక్ష నేత
- బీజేపీ, ఆర్ఎస్ఎస్ మద్దతుదారులను ఉద్దేశించి రాహుల్ గాంధీ రాజకీయ వ్యాఖ్యలు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

ఫలించిన రేవంత్ రెడ్డి భేటీ..

ఎల్‌నినో పరిస్థితుల వల్ల తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకాశం ఉందని సీఎం వివరించారు. సమ్మక్క సాగర్ బ్యారేజీలో నీటిని నిల్వ చేసుకునేం దుకు అనుమతి ఇవ్వడంతో పాటు ప్రాజెక్టుకు సంబంధించిన మిగిలిన అనుమతులకూ సహకరి ంచాలని కోరారు.

ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ ఎన్వోసీ కీలకం

ఛత్తీస్‌గఢ్‌లో భూసేకరణ, పరిహారం, పునరావాసానికి అవసరమైన నిధులను నిబంధనల ప్రకారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఎన్వోసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు హామీ ఇచ్చినట్లు తెలంగాణ సీఎంవో తెలిపింది. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిని కలిసిన బృందంలో రేవంత్ రెడ్డితో పాటు ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు ఉన్నారు. గోదావరి నదిపై నిర్మించిన సమ్మక్క సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావాలంటే ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి ఎన్వోసీ కీలకంగా మారింది. ప్రాజెక్టులో నీటిని పూర్తి స్థాయిలో నిల్వ చేసినప్పుడు బ్యాక్ వాటర్ కారణంగా ఛత్తీస్‌గఢ్ పరిధిలోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశాలున్నా యన్నది ఆ రాష్ట్ర అభ్యంతరం. గతంలోనూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిని కలిసి ప్రాజెక్టు వివరాలను వివరించి ఎన్వోసీ కోరారు...?

ముధోల్‌లో మారుతున్న రాజకీయ స్వరం..

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో, పార్టీ సీనియర్ నాయకురాలు రమాదేవి ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. పార్టీలో చేరిన వారికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ముధోల్ నియోజకవర్గంలోని తాండూర్, కుభీర్ మండలాలకు చెందిన 11 మంది సర్పంచులు, నలుగురు ఉపసర్పంచులు, ఇద్దరు మాజీ ఎంపీటీసీలు, పలువురు మాజీ సర్పంచులు మరియు ముఖ్య నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన 11 మంది సర్పంచుల్లో ఎనిమిది మంది బీజేపీ నుంచి, ఒకరు కాంగ్రెస్ నుంచి, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందిన వారు ఉన్నారు. నలుగురు ఉపసర్పంచులు కూడా బీజేపీకి చెందిన వారే కాగా, గతంలో కాంగ్రెస్‌లో పనిచేసిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకురాలు రమాదేవి మాట్లాడుతూ, ముధోల్ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యే ఉన్నప్పటికీ అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని విమర్శించారు. కొత్త పనులకు పునాదులు వేయకుండా కేవలం ప్రారంభోత్సవాలకే పరిమితమయ్యారని ఆమె ఆరోపించారు. లోకేశ్వరం, తాండూర్ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించకపోవడంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. బాసర ట్రిపుల్ ఐటీలో నీటి సరఫరా, నాణ్యమైన ఆహారం వంటి కనీస సదుపాయాల కల్పనలో ప్రభుత్వం విఫలమైందని, గతంలో కేసీఆర్ హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధికి మరియు విద్యాసంస్థలకు ప్రత్యేక ప్రాధాన్యత లభించిందని ఆమె అభిప్రాయపడ్డారు. తాజా చేరికలతో నియోజకవర్గంలో బీఆర్ఎస్ మరింత బలోపేతమైందని రమాదేవి పేర్కొన్నారు. మరోవైపు, ఈ ఆరోపణలు మరియు చేరికలపై స్థానిక కాంగ్రెస్, బీజేపీ నాయకుల స్పందన తెలియాల్సి ఉంది.

చరిత్ర సృష్టించనున్న నవంబర్ 19 లక్షలాది ఇళ్లలో సంక్షేమ వెలుగులు

ఇందులో భాగంగా నవంబర్ 19వ తేదీ తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ మైలురాయిగా నిలవనుంది. ఒకే రోజు బృహత్తర సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, దేశం గర్వించదగ్గ రీతిలో రేవంత్ సర్కార్ తన సామాజిక స్పృహను చాటుకుంటోంది.

లక్షలాది మంది ఆత్మగౌరవానికి అండగా 'కొత్త పింఛన్ల' పంపిణీ

సంవత్సరాలుగా పింఛన్ల కోసం ఎన్నో ఎదురు చూపులు చూసిన నిరుపేదల ముఖాల్లో చిరునవ్వులు పూయించే తరుణం వచ్చేసింది. ప్రభుత్వ పారదర్శక విధానాల వల్ల తాజాగా ఎంపికైన 4,63,857 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్లు అందనున్నాయి. ఇందులో అభాగ్యులైన 2,77,894 మంది వితంతువులు, కంటికి రెప్పలా ఆదుకోవాల్సిన 1,00,224 మంది దివ్యాంగులు, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న 53,844 మంది ఒంటరి మహిళలు, కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న 27,444 మంది గీత కార్మికులు, అలాగే 4,451 మంది చేనేత కార్మికులు కొత్తగా పింఛన్లను అందుకోనున్నారు. సాధారణ కేటగిరీ వారికి నెలకు రూ. 2,016, దివ్యాంగులకు నెలకు రూ. 4,016 చొప్పున అందిస్తూ ప్రభుత్వం వారి ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేస్తోంది. ఏ మూలన ఉన్న నిరుపేద అయినా ప్రభుత్వ పథకానికి అర్హుడే అనే నినాదంతో ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

దేశానికే రోల్ మోడల్‌గా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా'

ఈ సంక్షేమ యజ్ఞంలో అత్యంత విప్లవాత్మకమైన అడుగు 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం. పేదరికంలో మగ్గుతున్న కుటుంబాలకు అసలు సిసలు రక్షణ కవచం ఇదే. కుటుంబానికి ఆధారమైన సంపాదించే వ్యక్తి దురదృష్టవశాత్తు కన్నుమూస్తే, ఆ కుటుంబం రోడ్డున పడకుండా రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణను ప్రభుత్వమే భరిస్తూ ముందుకు రావడం సామాన్యమైన విషయం కాదు. కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తున్నప్పటికీ, ఎవరి పేరుపై బీమా ఉండాలనే దానిని ఆ కుటుంబమే స్వేచ్ఛగా ఎన్నుకునే సౌలభ్యాన్ని కల్పించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రజాస్వామ్య విలువలకు నిదర్శనం. నవంబర్ 19న లాంఛనంగా ప్రారంభమై, నవంబర్ 20 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి గడపకూ ఇందిరమ్మ కమిటీల ద్వారా దరఖాస్తుల సేకరణ చేపట్టడం ప్రభుత్వ యంత్రాంగం పనితీరుకు నిలువెత్తు సాక్ష్యం.

కులవృత్తులకు పునరుజ్జీవనం: చేనేత, గీత కార్మికుల సంక్షేమం

తెలంగాణ సంస్కృతికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకైన కులవృత్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన చేనేత మరియు గీత కార్మికులకు ఈ ప్రభుత్వ హయాంలో దక్కుతున్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. వారిని కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా, సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపే ఆర్థిక శక్తిగా మార్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. కొత్త పింఛన్ల జాబితాలో వీరికి ప్రత్యేక కోటా కింద ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకుంది. నేతన్నలకు, గౌడన్నలకు అండగా నిలుస్తూ ప్రభుత్వం ఇస్తున్న ఈ భరోసా రాష్ట్రవ్యాప్తంగా హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తోంది.

పాలన అంటే ప్రజల కన్నీళ్లు తుడవడమే!

సంక్షేమం అంటే కేవలం ఎన్నికల హామీలు కాదు, అర్హులైన ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపడమే అసలైన పరీక్ష అని రేవంత్ సర్కార్ నిరూపిస్తోంది. చేనేతలు, గీత కార్మికులు, వితంతువులు, దివ్యాంగులు, నిరుపేద కుటుంబాల భవితను భుజాన వేసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాలు సమాజంలో అసమానతలను రూపుమాపడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రకటనలకే పరిమితం కాకుండా, ప్రతి గడపకూ సంక్షేమాన్ని చేరవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కల నాయకత్వ బృందానికి రాష్ట్ర ప్రజల నుంచి అభినందనల వెల్లువ కురుస్తోంది. నవంబర్ 19 నుంచి అమలులోకి రానున్న ఈ చరిత్రాత్మక పథకాలు తెలంగాణను దేశానికే రోల్ మోడల్‌గా నిలపడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రజా మరింత కాలం వర్ధిల్లాలని రాష్ట్ర ప్రజలందరూ మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నారు...

డేటింగ్ యాప్ ముఠా గుట్టురట్టు గ్రిండర్ వేదికగా మత్తుమందుతో దోపిడీలు, 36 తులాల బంగారం స్వాధీనం..!

అనంతరం బాధితుల ప్రైవేట్ ఫొటోలు, వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్ చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఈ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. పక్కా సమాచారంతో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుంచి సుమారు 36 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈజీ మనీకి అలవాటుపడి సరికొత్త తరహా దోపిడీలకు పాల్పడుతున్న ఈ ముఠా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో దాదాపు 14 నేరాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. గ్రిండర్ యాప్‌లో ఆన్‌లైన్ చాటింగ్, వీడియో కాల్స్ ద్వారా బాధితులతో నిందితులు పరిచయం పెంచుకునేవారు. బాధితులు ఒంటరిగా ఉంటున్నారా, వారి వద్ద బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులు ఉన్నాయా అనే వివరాలను వీడియో కాల్స్‌లో ముందే గమనించి ఆరా తీసేవారు.

మద్యంలో మత్తుమందు కలిపి దోపిడీ

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, మోయినాబాద్‌కు చెందిన మహ్మద్ ఆరిఫ్ ఈ ముఠాలో ప్రధాన నిందితుడు. అతడు తేజావత్ సంతోష్ (25), కబానోతు విద్యాసాగర్ (21), బానోతు కార్తీక్ (18), రెడ్డిగారి దినేశ్ కుమార్ రెడ్డి (32), అలాగే చందుతో కలిసి ఓ ముఠాను ఏర్పాటు చేశాడు. నిందితుల్లో ఒకరైన దినేశ్ వృత్తిరీత్యా వైద్యుడు కాగా, గతంలో పలు ఆసుపత్రుల్లో పనిచేశాడు. తనకు ఒకటే కిడ్నీ ఉండటంతో ఎక్కువ కష్టపడకుండా సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ ముఠాతో చేతులు కలిపినట్లు తెలిసింది. పక్కా ప్రణాళికతో గ్రిండర్ యాప్‌లో బాధితులను గుర్తించి, నమ్మకం కుదిరిన తర్వాత వారి ఇంటికి వెళ్లి కలిసి మద్యం సేవించేవారు. ఆ సమయంలో మత్తుమందు కలిపిన బీరు ఇచ్చి బాధితులు స్పృహ కోల్పోయాక ఇంట్లోని బంగారం, నగదు, విలువైన వస్తువులను దోచుకుని పరారయ్యేవారని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి వెల్లడించారు.

నిందితుల నుంచి 36 తులాల బంగారం స్వాధీనం

ఇటీవల జీడిమెట్లలో జరిగిన ఘటనపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు కుషాయిగూడలో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కొందరు బాధితుల ప్రైవేట్ ఫొటోలు, వీడియోలను రహస్యంగా రికార్డు చేసి, వాటిని బయటపెడతామని బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసేవారని సీపీ సుమతి తెలిపారు. నిందితుల వద్ద నుంచి సుమారు 36 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నామని, పరారీలో ఉన్న ప్రధాన నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నామని ఆమె వివరించారు. ఆన్‌లైన్ డేటింగ్ యాప్‌లలో పరిచయమైన అపరిచిత వ్యక్తులను గుడ్డిగా నమ్మవద్దని, వ్యక్తిగత వివరాలు, ప్రైవేట్ ఫొటోలు, వీడియోలను ఎట్టిపరిస్థితుల్లోనూ పంచుకోవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు. ఎవరైనా ఇలాంటి మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

రాజీవ్, సోనియాల అనుబంధంపై వ్యాఖ్యలు.. రాహుల్ గాంధీ కౌంటర్

తల్లిదండ్రులైన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, సోనియా గాంధీల మధ్య ఉన్న అనుబంధంపై తాను చేసిన వ్యాఖ్యలపై వచ్చిన విమర్శలకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ప్రేమను వ్యక్తపరచడం, అనుభవించడం అనే అంశంపై ఆయన ఒక రాజకీయ ప్రకటనను విడుదల చేస్తూ, దానికి సోనియా గాంధీ జీవిత అనుభవాలతో రాసిన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' అనే పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సోమవారం రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఈ సందర్భంగా తన తల్లిదండ్రుల మధ్య ఉన్న ప్రేమానురాగాలను ఆయన గుర్తుచేసుకున్నారు. భోజనం చేసే ప్రతిసారీ తన తండ్రి రాజీవ్ గాంధీ ఒళ్లో తల్లి సోనియా గాంధీ కూర్చునేవారని రాహుల్ పేర్కొన్నారు. "ప్రతి రోజూ భోజన సమయంలో నాన్న ఉండేవారు, నాన్న ఒళ్లో అమ్మ కూర్చునేది" అని రాహుల్ అనడంతో, వేదికపై ఉన్న సోనియా గాంధీ కాస్త ఇబ్బందిగా నవ్వారు. సాధారణంగా ఇతర కుటుంబాల్లో ఇలాంటి దృశ్యాలు కనిపించవని ఆ తర్వాత తనకు అర్థమైందని, చిన్నతనంలో ఇది సాధారణ విషయమే అనుకుని ఒక స్నేహితుడిని వారి తల్లిదండ్రుల గురించి కూడా అలాగే ప్రశ్నించానని రాహుల్ వివరించారు.

ఇంటర్ బోర్డు రద్దు ఆలోచనను విరమించుకోండి

ఇంటర్మీడియట్ బోర్డును రద్దు చేయాలనే ప్రభుత్వ ఆలోచనను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. మంగళవారం సోమాజిగూడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇంటర్ బోర్డును రద్దు చేస్తే అన్నింటికంటే ఎక్కువగా నష్టపోయేది ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత చదువులకు వెళ్లడానికి ఇంటర్మీడియట్ విద్య ఒక ముఖ్యమైన వారధిగా నిలుస్తోందని గుర్తు చేశారు. ఈ వ్యవస్థను బలహీనపరిచే విధంగా తీసుకునే ఏ నిర్ణయమైనా సామాన్య విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. విద్యావ్యవస్థకు సంబంధించిన ఇంతటి కీలకమైన నిర్ణయం తీసుకునే ముందు ప్రభుత్వం అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. ఇందుకోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బహిరంగ విచారణ (పబ్లిక్ హియరింగ్) నిర్వహించాలని కోరారు. కేవలం అధికారుల స్థాయిలోనే కాకుండా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తల సూచనలు, సలహాలు తీసుకున్న తర్వాతే ప్రభుత్వం తుది నిర్ణయానికి రావాలని సూచించారు.ప్రజాభిప్రాయాన్ని కాదని ప్రభుత్వం ఇంటర్ బోర్డు రద్దు నిర్ణయంతో ముందుకు వెళ్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆమె హెచ్చరించారు. విద్యార్థుల హక్కులు, వారి భవిష్యత్తు కోసం ఎంతవరకైనా పోరాడతామని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు...

వెండి మెరుపుల మాటున కిడ్నీలను తినేసే విషం..

నోరూరించే స్వీట్లు, పాన్‌లపై మెరిసేది స్వచ్ఛమైన వెండి పూత అనుకుని తింటున్నారా? అయితే మీరు తింటున్నది వెండి కాదు.. మీ కిడ్నీలను, నరాలను తినేసే భయంకరమైన అల్యూమినియం విషం! లాభాల కక్కుర్తితో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీ మాఫియా గుట్టును హైదరాబాద్ పోలీసులు రట్టు చేశారు. నగరంలోని నాలుగు రహస్య తయారీ కేంద్రాలపై మెరుపు దాడులు చేసి సీజ్ చేశారు. భారీగా నకిలీ సరుకు స్వాధీనం: టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిర్వహించిన ఈ దాడుల్లో 49 బండిళ్ల నకిలీ సిల్వర్ ఫాయిల్స్, కిలో నకిలీ షుగర్ బాల్స్, 13 కిలోలకు పైగా ప్రమాదకర అల్యూమినియం ఫ్లేక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు భారీ మొత్తంలో తంబాకు, టాల్కమ్ పౌడర్, పాన్ చట్నీలు, తయారీకి వాడే మిక్సర్లు, ప్యాకింగ్ మెషిన్లను సీజ్ చేశారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా సాగుతున్న ఈ దందాపై కేసులు నమోదు చేసి, చార్మినార్, ఫలక్‌నుమా ప్రాంతాల్లోని పలు దుకాణాలపై కొరడా ఝుళిపించారు. రూ.900 బదులు రూ.100 తోనే దందా: అసలు విషయాన్ని టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ వివరిస్తూ, స్వీట్లపై వాడే 50 గ్రాముల స్వచ్ఛమైన సిల్వర్ వరాక్ (వెండి పూత) ఖరీదు రూ.900 వరకు ఉంటుందని తెలిపారు. అయితే ఖర్చు తగ్గించుకుని భారీగా లాభాలు గడించేందుకు వ్యాపారులు కేవలం రూ.100 లకే దొరికే నకిలీ అల్యూమినియం వరాక్‌ను వాడుతున్నారని వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ నుంచి ఈ అల్యూమినియం ముడిసరుకును తెప్పించి నగరంలోని బేకరీలు, స్వీట్ హౌస్‌లు, పాన్ షాపులకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. నగరంలోని అత్యధిక పాన్ షాపుల్లో వాడే పాన్ చట్నీల్లో కూడా ఇదే నకిలీ సిల్వర్ వాడుతున్నారని స్పష్టం చేశారు. కిడ్నీలు, నరాలపై తీవ్ర ప్రభావం: ఈ కల్తీ పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై హైదరాబాద్ సీపీ మహేష్ భగవత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆహార పదార్థాల్లో అల్యూమినియం వాడటం వల్ల కిడ్నీలపై తీవ్ర ప్రభావం పడుతుందని, నరాల బలహీనత, ఎముకలు, జీర్ణకోశ సంబంధిత ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజలు బయట స్వీట్లు, పాన్ ఉత్పత్తులు కొనుగోలు చేసేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు...

హైదరాబాద్‌లో మరోసారి భూముల మెగా వేలం..

హైదరాబాద్ మహానగర పరిధిలోని అత్యంత కీలకమైన ప్రాంతాల్లోని స్థలాలను విక్రయించేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) సిద్ధమైంది. ఈ నెల 25, 27 తేదీల్లో నిర్వహించనున్న మెగా ఈ-వేలానికి సంబంధించిన సన్నాహక సమావేశం (ప్రీ-బిడ్ మీటింగ్) రాయదుర్గంలోని టీ-హబ్‌లో విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశంలో హెచ్ఎండీఏ ఉన్నతాధికారులతో పాటు వేలం నిర్వహణ సంస్థ ఎంఎస్‌టీసీ, ప్రాజెక్ట్ కన్సల్టెన్సీ కేపీఎంజీ ప్రతినిధులు పాల్గొన్నారు. వేలంలో పాల్గొనడానికి ఆసక్తి చూపిస్తున్న పలువురు డెవలపర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిడ్డర్లకు స్థలాల వివరాలు, నిబంధనలను అధికారులు సమగ్రంగా వివరించారు. హుడా హైట్స్, నియోపొలిస్, మూసాపేట్ ప్రాంతాల్లో ఉన్న ప్లాట్లకు సంబంధించిన భౌగోళిక పరిస్థితులు, రవాణా అనుసంధానం, ఇప్పటికే అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, భవిష్యత్ అభివృద్ధి అవకాశాలపై కేపీఎంజీ ప్రతినిధులు ఒక ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఎంఎస్‌టీసీ అధికారులు ఆన్‌లైన్ వేలం ప్రక్రియలో ఎలా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, బిడ్లను ఎలా దాఖలు చేయాలనే సాంకేతిక అంశాలను విపులంగా వివరించారు. ఈ సందర్భంగా బిడ్డర్లు లేవనెత్తిన పలు సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. భూముల విస్తీర్ణం, ప్రాంతాల ప్రత్యేకతలు, తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాలు, ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఈఎండీ) చెల్లింపులు, ఆ తర్వాత చేపట్టే ప్రాజెక్టులకు సంబంధించిన నిబంధనలపై స్పష్టతనిచ్చారు. పారదర్శకమైన రీతిలో ఈ-వేలం నిర్వహించడమే తమ లక్ష్యమని అధికారులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో పాదుకా దర్శనోత్సవం

తానూర్:నవంబర్17(తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంలోని ఎం.ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్లో మంగళవారం పాదుకా దర్శనోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. జగద్గురు శ్రీమద్ రామానందాచార్య నరేంద్రాచార్య జీ ఆశీస్సు లతో, పూజ్యపాద కనిఫ్‌నాథ్ మహారాజ్ (ఉత్తరాధి కారి) ఆదేశాల మేరకు పాదుకా దర్శి నోత్సవం ఘనంగా నిర్వహించారు .ముందుగా భక్తులు గురువుల పాదుకలను పల్లకిలో ఉంచి మంగళవాయి ద్యాలు, భజనల నడుమ పట్టణ పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎం. ఎస్.ఆర్. గార్డెన్‌కు చేరుకుని ప్రత్యేక పూజలు, పాదు కా దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహిం





చిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలు, భక్తి ప్రవచ నాలు భక్తులను ఆకట్టుకున్నాయి. గురువుల ఆశీస్సు లు పొందడం భక్తుల జీవితాల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమ

లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వరూప సంప్రదాయ జిల్లా సేవా సమితి, నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో వేడుకలకు ఏర్పాట్లు చేశారు.

ఆర్ ఎఫ్ ఎల్ - 1 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

-ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో

-డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రిటైర్డ్ ఐపీఎస్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్మదినం సందర్భంగా...

కల్వకుర్తి నవంబర్ 17 తెలంగాణ పత్రిక

కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో ఆర్ ఎస్ పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో లిఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ సహ కారంతో నిర్వహిస్తున్న ఆర్ ఎఫ్ ఎల్ – 1 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బి ఆర్ ఎస్





పార్టీ నాయకులు... ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బావండ్ల మధు, కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, మున్సిపల్ మాజీ స్పెషల్ నాలెడ్జ్ పర్సన్ కుడుముల మనోహర్ రెడ్డి, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు దాచేపల్లి శ్రీనివాసులు, గంధము కిరణ్ ప్రసాద్, గంప శ్రీనివా

సులు, పూరి రమేష్, బిఆర్ఎస్ నాయకులు దారమోని గణేష్, గండికోట రాజు, పాండు గౌడ్,మేకల శ్రీనివాసులు,నిర్వాహకులు బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్,నరేష్, దుబ్బ నాగేష్,అనిల్, ఆర్ఎస్పి ఫౌండేషన్ సబ్యులు అశ్విన్,కిరణ్,రాము తదితరులు పాల్గొన్నారు.

భూభారతి పెండింగ్ దరఖాస్తులు, రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

-సర్వే బృందాల కేటాయింపు, వేగంగా రీ-సర్వే పూర్తికి ఆదేశం

-జీఓ 58, 59, 76 పెండింగ్ అంశాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

-భూదాన్ భూములు, భూసేకరణ, హైకోర్టు కేసుల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచన

-రెవెన్యూ అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రెవిన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్ లోకేష్ కుమార్

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 17 (తెలంగాణ పత్రిక)

భూభారతి దరఖాస్తులు, రీ-సర్వే, భూదాన్ భూముల వివరాలు, భూసేకరణ (ల్యాండ్ అక్విజిషన్), వివిధ జీఓలకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని సీఎస్ఎల్ ప్రిన్సిపల్ సెక్రటరీ, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్ లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం భూభార తి పెండింగ్ అంశాలు, హైకోర్టు కేసులు, రీ-సర్వే ప్రోగ్రామ్, భూదాన్ భూముల వ్యవహారాలు, భూసేక రణ (ల్యాండ్ అక్విజిషన్) పెండింగ్ అంశాలు, జీఓ 58, జీఓ 59, జీఓ 76 పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్ లోకేష్ కుమార్ అన్ని జిల్లాల





రెవిన్యూ అదనపు కలెక్టర్లతో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.శ్రీరా ములుసంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ, భూభారతికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పూర్తి చేయా లని స్పష్టం చేశారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, భూదాన్ భూముల రికార్డులు, సంబంధిత సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే హైకోర్టు పరిధిలో ఉన్న భూ సంబంధిత కేసుల పరిష్కార ప్రక్రియకు ప్రాధాన్యత ఇస్తూ, ఎప్ప టికప్పుడు కౌంటర్లు దాఖలు చేయాలని సూచించారు.

రీ-సర్వే ప్రోగ్రామ్‌ను వేగవంతం చేసేందుకు గాను సర్వే బృందాలను కేటాయించాలని, నిర్దేశిత ప్రణాళిక ప్రకారం రీ-సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.?ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్న జీఓ 58, జీఓ 59, జీఓ 76 లకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులు, అం శాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండలాల్లో జీఓ 58, జీఓ 59, జీఓ 76 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఒక నిర్దిష్ట కాలపరిమితిలో సమగ్రంగా పరిశీలించి పరిష్కరిం చాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.?ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ పరిపాలనాధికారి బి. ప్రకాష్, సెక్షన్ పర్యవేక్షకులు ధీరజ్, విజయ్, ఈశ్వర్, సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 17 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు





నిర్వహించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వాములతో కలిసి భక్తులకు అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తి, సేవాభావం, సమానత్వం వంటి విలువలు సమాజంలో మరింత బలపడాలని పేర్కొన్నారు.అయ్యప్ప స్వాము ల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. అన్నదా నం వంటి సేవా కార్యక్రమాలు సమా జం లో మానవత్వం, సోదరభావాన్ని పెంపొం దిస్తాయన్నారు.ఈ కార్యక్ర మంలో ఆల య కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాము లు, భక్తులు తదిత రులు పాల్గొన్నారు.



ఆదివాసీ యువకుడి మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

-నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి హత్య కేసు నమోదు చేయాలి

-ప్రైవేట్ లాడ్జి లైసెన్స్ రద్దు చేసి సీజ్ చేయాలి

-ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్

తెలంగాణ పత్రిక దమ్మపేట, నవంబర్ 17



భద్రాచలంలోని ఓ ప్రైవేట్ లాడ్జిలో ఆదివాసీ యువకుడు తెల్లం శరత్ అను మానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ఈ ఘటనకు కారకులైన లాడ్జి యాజమా న్యం, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకో వాలని ఆదివాసీ సంఘాల ఐక్య కార్యా చరణ కమిటీ దమ్మపేట మండల నా యకులు డిమాండ్ చేశారు. అన్నపురె డ్డిపల్లి మండలం తొట్టిపంపు గ్రామానికి చెందిన ఆదివాసీ యువకుడు తెల్లం శరత్ నిన్న రాత్రి భద్రాచలంలోని ఓ ప్రైవేట్ లాడ్జికి గది కోసం వెళ్లగా, అక్కడ లాడ్జి యాజమాన్యం, సిబ్బంది విచక్షణారహితంగా దాడి చేయడంతో ప్రాణాలు కోల్పోయినట్లు నాయకులు ఆరోపించారు. ఒక నిరుపేద ఆదివాసీ యువకుడి ప్రాణాలను బలిగొనడం అత్యంత హేయమైన చర్యగా వారు అభివర్ణించారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని, వారిపై హత్య కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సంబంధిత ప్రైవేట్ లాడ్జి లైసెన్స్‌ను రద్దు చేయడంతో పాటు లాడ్జిని సీజ్ చేయాలని కోరారు. భద్రాచలంలో ఆదివాసీలకు భద్రత ఏది? భద్రాచలంలో వరుసగా చోటుచేసుకుంటున్న హత్యలు, దాడుల ఘటనలు ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయని, ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ఇటువంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని నాయకులు విమర్శిం చారు. భద్రాచలంలో ప్రజలకు, ముఖ్యంగా ఆదివాసీలకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ న్యాయం చేయడంతో పాటు తగిన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ నాయకులు కొర్సా వెంకటేష్ దొర, బండారు సూర్యనారాయణ, తోలెం శ్రీను, ఊకే అప్పారావు, కారం నాగేంద్రబాబు, కారం బోడయ్య, తంబళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

పాలంబాట రహదారుల పనులకు శ్రీకారం



తానూర్:17నవంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని హిప్పల్లి గ్రామంలో వి.బి.జి. రామ్ జీ పథకం కింద పొలంబాట రహదారుల పనులను మంగళవారం ఏపీడీ విఠల్ ప్రారంభించారు. వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు, కూలీలకు రాకపోకలు సులభతరం చేయడంతో పాటు పంట ఉత్పత్తులను తరలించేందుకు ఈ రహదారులు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగా సాగర శివరామ్, ఉపసర్పంచ్ గంగాధర్, ఏపీఓ శివలింగం,టిఏ పోశెట్టి, కార్యదర్శి అజీజ్, ఎఫ్ఏ సంజు, వార్డు సభ్యులు,గ్రామస్థులు, వ్యవసాయ కూలీలు,తదితరులు పాల్గొన్నారు.

బేక్ మ్యాక్స్ ఫుడ్స్ పరిశ్రమను సందర్శించిన విద్యార్థులు



ధర్మసాగర్, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ బాలికలు పాఠశాల 9, 10 తరగతి విద్యార్థినీ విద్యార్థులకు వృత్తి విద్యలో భాగంగా 2026 సంవత్సరానికి సంబంధించి పారిశ్రామిక విజ్ఞాన యాత్రలో భాగంగా హైదరాబాద్‌లోని బేక్ మ్యాక్స్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆహార శు ద్ధి పరిశ్రమలో ఉత్పత్తుల తయారీ, బేకింగ్, ప్యాకింగ్, మార్కెటింగ్ విధానాలను పరిశీలించి వాటి గురించి అవగాహన పొందారు. పరిశ్రమలో ఉత్పత్తుల తయారీ నుంచి మార్కెటింగ్ వరకు జరిగే వివిధ దశలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ఈ పారిశ్రామిక సందర్శనలో ఎం. వేణుగోపాల్ (ఎఫ్ ఏ ఓ , హెచ్ఎం), వృత్తి విద్యా శిక్షకురాలు (ఫుడ్ ప్రాసెసింగ్) టి. మౌనిక, ఉపాధ్యాయులు ఎం. పాల్గునాచారి , జె. సత్య, ఎం. శ్రావణి పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ప్రభుత్వ ఆస్పత్రుల్లో బీపీ మాత్రల కొరత : డాక్టర్ వీరారెడ్డి



కరీంనగర్ జిల్లా నవంబర్ 17 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో బిపి మాత్రల కొరత నెలకొంది అని రోగులు ఇబ్బంది పడుతున్న అధికారులు స్పందించకపోవడం శోచనీయం జిల్లాలోని 2 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, 18ానజల లోనూ 6 అర్బన్ హెల్త్ సెంటర్లో, 4 బస్తి దావకానాల్లోను, బీపీకి సంబంధించిన టెల్మా మాత్రలు లేకపోవడంతో ప్రైవేట్ మెడికల్ షాపుల్లో కొనుగోలు చేస్తున్నట్లు రోగులు తెలిపారు కాగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు ప్రైవేటు మెడికల్ స్టోర్ నుంచి బీపీ మాత్రలు కొనుగోలు చేసి ఇస్తున్నట్లు ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వీరారెడ్డి తెలిపారు.

పెద్దపెండ్యాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం..
ధాన్యం కొనుగోలు కేంద్రం, సీసీ రోడ్డు ప్రారంభం



ధర్మసాగర్, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామంలో మంగళవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం 9:30 గంటలకు గ్రామానికి చేరుకున్న ఆయన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రూ.36 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన చేయూత పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అర్హులైన పేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్, తహసీల్దార్ బావు సింగ్, డీపీఎం, పెద్దపెండ్యాల సర్పంచ్ తోట నాగరాజు, వార్డు సభ్యులు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కడియం
శ్రీహరి అండ రూ.4 లక్షల ఎల్ఓసీ అందజేత



ధర్మసాగర్, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక):

ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన రేమిడి సంపత్ రెడ్డి కుమారుడు రంజిత్ రెడ్డి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంటనే స్పందించారు. ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా విజ్ఞప్తి మేరకు చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.4 లక్షల విలువైన ఎల్ఓసీని మంజూరు చేయించారు. మంగళవారం తన క్యాంపు కార్యాల యంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసీని అందజేశారు. ఆపదలో ఉన్న బాధిత కుటుంబానికి తక్షణమే స్పందించి అండగా నిలిచిన ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కరువు భత్యం కింద 15 కిలోల బియ్యం, 14 రకాల నిత్యావసర సరుకులు అందించాలి

-ఆరు గ్యారంటీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య

-కొలతలతో సంబంధం లేకుండా ఉపాధి కూలీలకు రోజుకు రూ.700 చెల్లించాలి జిల్లా అధ్యక్షుడు జే. అంజయ్య

-ఈ నెల 26న చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయాలని పిలుపు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 17, (తెలంగాణ పత్రిక)

రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితుల దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కార్మికులను, రైతులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) డిమాండ్ చేసింది. కరువు భత్యం కింద ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి నెలకు 15 కిలోల బియ్యంతో పాటు 14 రకాల నిత్యావసర సరుకులను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య కోరారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్‌లో నక్కలి జంగయ్య అధ్యక్షతన జరిగిన బికేఎంయు చేవెళ్ల డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

తాగునీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం..

ఈ సందర్భంగా బుద్దుల జంగయ్య మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో సకాలంలో వర్షాలు కురవకపో



వడంతో పంటల దిగుబడి పూర్తిగా పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ బోర్లలో నీళ్లు అడుగంటిపోవడంతో అక్కడక్కడా వరి చేలు కూడా ఎండిపోయే దుస్థితి నెలకొందని, భవిష్యత్తులో తీవ్ర తాగునీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యం..

ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బుద్దుల జంగయ్య డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ.2,500, ఉపాధి కూలీలకు ఏడాదికి రూ.12,000 ఆర్థిక సాయం ఎందుకు ఇవ్వలేకపోతున్నారో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని నిల దీశారు. అదేవిధంగా వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000 చొప్పున పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26న నిర్వహించే 'చలో కలెక్టరేట్' కార్యక్రమానికి కార్యకర్తలు, కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి. జే. అంజయ్య

బికేఎంయు జిల్లా అధ్యక్షుడు జే. అంజయ్య మాట్లాడుతూ.. కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో వలసలు నివారించేందుకు అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలన్నారు. ఉపాధి కూలీలకు ఏడాదికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ.700 కూలీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

నూతన డివిజన్ కార్యవర్గం ఎన్నిక..

ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) చేవెళ్ల డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షురాలిగా స్వరూప, ఉపాధ్యక్షులుగా పి. సుధీర్, కే. గోపాల్, ప్రధాన కార్యదర్శిగా నక్కలి జంగయ్య, సహా య కార్యదర్శులుగా నర్సింహులు, రాజు, కోశాధికా రిగా వెంకటేష్‌లతో పాటు మరో ఐదుగురిని డివిజన్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నట్లు నాయకులు వెల్లడించారు.

గ్రామీణ ఉపాధికి భరోసా.. గ్రామాల అభివృద్ధికి నూతన దిశ వి బి జి ర్యామ్ పథకం





(తెలంగాణ పత్రిక)17/11/26జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి

ఎండలు చాలా ఉన్నాయి కాబట్టి గ్రామ కార్యదర్శులు టెంట్స్ – మంచి నీటి సౌకర్యం కల్పించాలి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామం లో పనులు పరిశీలించి అనంతరం వారు మాట్లాడుతూ...ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేద కుటుంబాల ఆర్థిక స్వావలంబన, కూలీలకు ఉపాధి భరోసా కల్పించే లక్ష్యంతో వికసిత్ భారత్ -- గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) వికసిత్ భారత్ జి ర్యామ్ జి పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చిందని గతంలో ఉపాధి హామీ పథకం కింద సంవత్సరానికి 100 రోజుల పని కల్పించే విధానం ఉండగా, నరేంద్ర మోదీ ప్రభుత్వం కొత్త చట్టం ద్వారా సంవత్సరానికి 125 రోజుల వేతన ఉపాధికి చట్టబద్ధమైన హామీ కల్పించిందని తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల్లో శాశ్వతవనులు ఐన నీటి భద్రత, సీసీ రోడ్స్,స్కూల్ బిల్డింగ్స్ ,జీపీ బిల్డింగ్స్,ఇతర జీవనోపాధి అభివృద్ధి, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే నిర్మాణాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు వివరించారు. గ్రామసభలు, గ్రామపంచాయతీల భాగస్వామ్యంతో గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను గుర్తించి అమలు చేసే విధానం ఈ పథకంలో ప్రత్యేకత అని పేర్కొన్నారు. డిజిటల్ పారదర్శకత, సామాజిక తనిఖీలు, ప్రజలకు జవాబుదారీతనం వంటి అంశాలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. 2026 జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన ఈ పథకం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు శాశ్వత అభివృద్ధి ఆస్తుల నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం గ్రామాల అభివృద్ధితోనే సాధ్యమని, ప్రతి పేద కుటుంబానికి ఉపాధి భరోసా, ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందించాలన్నదే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి సంకల్పమని అదేవిధంగా తీవ్రమైన ఎండలు దుష్టిలో ఉంచుకొని జిల్లాఉన్న జీపీ కార్యదర్శులు టెంట్స్ మరియు మంచి నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిషాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీం సేన్ రావు అయిజ మండల మరియు పట్టణ అధ్యక్షులు గోపాల కృష్ణ,తెలుగు నర్సింహ, నాయకులు లక్ష్మణ్ గౌడ్,శ్రీకాంత్ ముదిరాజ్,రజక నర్సింహ,భీమన్న తదితరులు పాల్గొన్నారు...

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- అర్హులందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు
- ఆత్మకూరులో నూతన చేయూత పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ఆత్మకూర్, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక):

పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జీఎస్ఆర్ గార్డెన్స్‌లో మండల పరిధిలోని వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, నేత మరియు గీత కార్మికులకు నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో పింఛన్ల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అర్హులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తూ నూతన పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. గత బీఆర్ఎస్ పాలకులు



అభివృద్ధి పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో పరకాల ఇందిరా మహిళా డెయిరీ, నూతన రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ చీరలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ.500 బోనస్, సన్న బియ్యం పంపిణీ, మహాలక్ష్మి పథకం, గ్యాస్



సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇళ్ల వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని, పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక అధికారి, ఆయా గ్రామాల సర్పంచులు కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల వివరాల నమోదు వాయిదా

-జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 17నవంబర్

మెదక్ జిల్లాలో అగ్రిగోల్డ్ బాండ్లు కొనుగోలు చేసి బాధితులుగా ఉన్నవారి వివరాల నమోదు ప్రక్రియకు సంబంధించిన తదుపరి తేదీలను త్వరలో తెలియజేస్తామని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. ఈ ప్రక్రియ ఎప్పుడు నిర్వహించనున్నారనే విషయాన్ని తదుపరి తేదీలను ఖరారు చేసిన అనంతరం తెలియజేస్తామని ఎస్పీ పేర్కొన్నారు. కావున అగ్రిగోల్డ్ బాధితులు తదుపరి తేదీల ప్రకటన కోసం వేచి ఉండాలని, తేదీలు ఖరారైన వెంటనే సంబంధిత వివరాలను తెలియజేస్తామని ఎస్పీ తెలిపారు.

విధుల్లో అలసత్వం చూపే ఉద్యోగులను తొలగించాలి

-ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.
-హాజరు నమోదు చేయని ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు.
-రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి.
-వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
-ఆసుపత్రి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి
-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

(తెలంగాణ పత్రిక)17/11/26జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి

విధుల్లో అలసత్వం చూపే ఉద్యోగులను తొలగించాలని, హాజరు సక్రమంగా నమోదు చేయని ముగురు ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మికంగా సందర్శించి వివిధ విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, ప్రసూతి, శిశు సంరక్షణ విభాగాలు, ఇన్‌పేషెంట్ వార్డులు, మందుల లభ్యత, పారిశుద్ధ్యం, వైద్య సిబ్బంది హాజరు, తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రసూతి, డెలివరీ విభాగాల్లో అనవసరమైన రద్దీ లేకుండా చూడాలని, ప్రసవం అనంతరం తల్లులు, శిశువులను నిర్దేశించిన వార్డులకు తరలించాలని సూచించారు. నవజాత శిశువుల గుర్తింపు కోసం తల్లి, తండ్రి వివరాలు, ప్రత్యేక ఐడీతో కూడిన ట్యాగింగ్ విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నియోనాటల్ స్పెషలిస్ట్ సేవల అవసరాన్ని పరిశీలించాలని సూచించారు. మాతా సంరక్షణ విభాగంలో బెడ్ షీట్ల కొరతపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిబ్బంది పనితీరు మెరుగుపరచుకోకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అభివృద్ధి పనులకు రూ.50 లక్షల నిధులు మంజూరు. ఆసుపత్రిలో వివిధ మరమ్మత్తులు, అభివృద్ధి పనులకు రూ.50 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందని, పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అన్ని వార్డుల్లో ఫ్యాన్లు, ఏసీలు, లైట్లు, తదితర సక్రమంగా పనిచేసేలా చూడాలని ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్వహణ, వార్డుల పరిశుభ్రత, రోగులకు అందించే ఆహార నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైన చోట జెరియాట్రిక్ వార్డును అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వివిధ వార్డుల్లో పర్యటించి రోగులతో మాట్లాడారు. వారి కేసు షీట్లను పరిశీలించి అందిస్తున్న వైద్య సహాయంపై ఆరా తీశారు. గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్య సేవలు అందించాలని, రోగులను ఇతర ప్రాంతాలకు అనవసరంగా రిఫర్ చేయడం తగదన్నారు. నిబంధనల ప్రకారం ఇన్ పేషెంట్ లకు ఆహారం అందజేయాలని, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



రోగులతో దబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు.

ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అవసరమైన మందులు, ఇంజెక్షన్లు ఆసుపత్రిలోనే అందుబాటులో ఉంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ బయట మెడికల్ షాపుల్లో కొనుగోలు చేయాలని రోగులను సూచించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. డిస్పెన్సరీ, సెంట్రల్ స్టోర్స్‌లో మందుల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. రోగుల నుంచి డబ్బులు వసూలు చేయడం, అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులకు పంపించడం లేదా బయట మందులు కొనుగోలు చేయాలని సూచించడం, ప్రభుత్వ వైద్య సామాగ్రిని బయట అమ్ముకోవడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైద్య సిబ్బంది హాజరుపై ప్రత్యేక పర్యవేక్షణ

వైద్యులు, ప్రొఫెసర్లు, నర్సింగ్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరుకావాలని, బయోమెట్రిక్ హాజరును తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. పర్యవేక్షకుల ఛాంబర్ లో కలెక్టర్ ఉద్యోగుల, ఇతర సిబ్బంది హాజరు రిజిస్టర్ లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గత 45 రోజుల హాజరు వివరాలను పరిశీలించి, మాన్యువల్ రిజిస్టర్, ఆన్‌లైన్, బయోమెట్రిక్ హాజరు వివరాలను సరిపోల్చి సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. అవుట్‌సోర్సింగ్ సిబ్బంది హాజరు, పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని, దీర్ఘకాలంగా విధులకు హాజరుకాని వారి స్థానంలో ఆమోదిత మెరిట్ జాబితా ప్రకారం తదుపరి అర్హులైన అభ్యర్థులను నియమించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మెరిట్ జాబితాలో ఎలాంటి మార్పులు చేయడానికి ఏజెన్సీలకు అధికారం లేదని స్పష్టం చేశారు.

మూడు షిఫ్టుల్లో వైద్య సేవలు అందించాలి.

ఆసుపత్రిలో వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా మూడు షిఫ్టుల్లో సిబ్బంది విధులు నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించాలని సూచించారు. ఓపి బ్లాక్ వద్దకు వెళ్ళిన కలెక్టర్ అక్కడి ఔట్ పేషెంట్ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులకు ఇబ్బంది లేకుండా టోకెన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని సూచించారు. గైనకాలజీ విభాగం ఇరుకుగా ఉండడంతో మరోచోటికి తరలించాలన్నారు. కొత్తగా చేరిన నర్సింగ్, సాంకేతిక సిబ్బందికి అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో థియరీతో పాటు ప్రాక్టికల్ శిక్షణ అందించాలని తెలిపారు. ఎంఎల్టి, ఎంపీహెచ్డబ్ల్యూ పూర్తి చేసిన విద్యార్థులు ఆసుపత్రికి శిక్షణ నిమిత్తం రావడంతో కలెక్టర్ వారితో మాట్లాడారు. విద్యార్థులు పనిలో నైపుణ్యాలను మెరుగుపరచుకొని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

ఆసుపత్రిలో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యతనివ్వాలి.

ఆసుపత్రి పరిసరాల్లో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచాలని, భద్రతా సిబ్బంది విధులను పటిష్టంగా పర్యవేక్షించాలని, వాహనాల పార్కింగ్‌ను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. రోగుల సహాయకులు పరిసరాల్లో ఎక్కడపడితే అక్కడ కూర్చోకుండా వారికి తగు ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీటి కొరత లేకుండా చూడాలని, వాష్రూమ్స్ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వాహనాల పార్కింగ్ అస్తవ్యస్తంగా ఉండకుండా పలుచోట్ల భారీ కేడ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ తనిఖీలో గుర్తించిన లోపాలను తక్షణమే సరిచేయాలని, చేపట్టిన చర్యలపై విభాగాల వారీగా సమగ్ర యాక్షన్ టేకెన్ రిపోర్టును సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి పేద రోగికి మెరుగైన వైద్యం, నాణ్యమైన సౌకర్యాలు అందించడం అధికారుల ప్రధాన బాధ్యత అని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఆసుపత్రి పర్యవేక్షకురాలు ఝాన్సీ లక్ష్మి, ఇతర వైద్యాధికారులు, తదితరులున్నారు.

సర్వే డబ్బులు ఇప్పించాలని తహసీల్దార్‌కు బీఎల్‌వోల వినతి



ముధోల్:నవంబర్17(తెలంగాణ పత్రిక)

ఎస్ఐఆర్ సర్వే విధులు పూర్తి చేసినప్పటికీ ఇప్పటి వరకు తమకు డబ్బులు చెల్లించలేదని మండల బీఎ ల్‌వోలు ఆవేదన వ్యక్తం చేశా రు.మంగళవారం ముధోల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీలతకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీఎల్‌వోలు మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ సర్వేను పూర్తి చేసి విధులు నిర్వహించినప్పటికీ తమకు రావాల్సిన డబ్బులు ఇప్పటి వరకు అందలేదన్నారు. పక్క జిల్లాల్లో సర్వే నిర్వ హించిన బీఎల్‌వోలకు ఇప్పటికే డబ్బులు చెల్లించారని,తమకు మాత్రం ఇంకా అంద లేదని తెలిపారు. వెంటనే తమకు రావాల్సిన సర్వే డబ్బులు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ప్రమీల,స్వరూప, రాణి,లలిత,వందన, సత్యవతి,తో పాటు పలువురు బీఎల్‌వోలు పాల్గొన్నారు.

ప్రమాదానికి గురైన మాజీ ఎస్ఎంసీ చైర్మన్‌కు కాంగ్రెస్ నేతల పరామర్శ



పెద్దవంగర, నవంబర్ 17: తెలంగాణ పత్రిక

చిట్యాల గ్రామ మాజీ ఎస్ఎంసీ చైర్మన్ వల్లపు లింగమల్లు ఇటీవల ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. లింగమల్లుకు ధైర్యం చెప్పడంతో పాటు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని అన్నారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రమాదం కారణంగా విశ్రాంతి తీసుకుంటున్న లింగమల్లు త్వరగా కోలుకుని తిరిగి ప్రజా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆవుల మహేష్, చిట్యాల గ్రామ యువ నాయకులు ఈదురు భాష, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మొగలగాని రజనీకాంత్, చిట్యాల గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నిమ్మల వీరస్వామి యాదవ్, యూత్ నాయకులు అన్నపురం సుదీర్, అన్నపురం ఉమేష్ గౌడ్, సుమంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం మేడ్చల్ మండల నూతన కమిటీ ఏర్పాటు

-కళాకారుల ఐక్యతే సంఘం బలోపేతానికి పునాది
-జిల్లా అధ్యక్షుడు రాచర్ల శేఖర్

మేడ్చల్ తెలంగాణా పత్రిక, నవంబర్ 17:

తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలోని మేడ్చల్ మండల కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు రాచర్ల శేఖర్ హాజరయ్యారు. ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో మేడ్చల్ మండల నూతన కమిటీని ఏర్పాటు చేసి, కమిటీ సభ్యుల పేర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా రాచర్ల శేఖర్ మాట్లాడుతూ బ్యాండ్ వాయిద్య కళాకారులందరూ ఐక్యంగా ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘం ఒక వేదికగా నిలవాలని, కళాకారుల ఐక్యతతోనే వారి హక్కులను కాపాడుకోవడంతో పాటు సంక్షేమానికి కృషి చేయడం సాధ్యమవుతుందని తెలిపారు. మండల స్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ కళాకారులందరినీ ఒకే తాటిపైకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం మేడ్చల్ మండల నూతన కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా ఒగ్గు శేఖర్ (పిరాణి), ఉపాధ్యక్షుడిగా చిన్ని కృష్ణ, కార్యదర్శిగా బాలు యాదవ్, సహాయ కార్యదర్శిగా ముక్కెర శ్రీశైలం, గౌరవ సలహాదారుడిగా గాల్ల మల్లేష్ (పిరాణి), సహాయ సలహాదారుడిగా యటాల కుమార్, కోశాధికారిగా బుద్ధుల హరిచరణ్, సమాచార కార్యదర్శిగా గడ్డం శ్రావణ్ కుమార్ నియమితులయ్యారు. అలాగే గడ్డం ప్రదీప్, దిండిగల్ శివ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు రాచర్ల శేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి, బ్యాండ్ వాయిద్య కళాకారుల ఐక్యతకు, వారి సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. మండలంలోని కళాకారులందరినీ సంఘంలో భాగస్వాములను చేస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కమిటీ సభ్యులుగా డి.సందీప్, కే. బబ్లూ, జి. నాగరాజు, ఆర్. మురళీ, వై. రాజు, డి.విష్ణు, ఎ.రమేష్, వై.ధర్మ, పి.రమేష్, జి.కృష్ణ ఎన్నికయ్యారు.



ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నా ఎల్వి గ్రామం

-కార్తీక పౌర్ణమి ఉత్సవాల సందర్భంగా
-ఆరో వార్షిక అఖండ హరినామ సప్తాహం, జ్ఞానేశ్వరి పారాయణ మహోత్సవం

తానూర్:18నవంబర్(తెలంగాణ పత్రిక)



కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకుని తానూర్ మండలంలోని ఎల్వి గ్రామంలో మంగళవారం నుంచి 24వ తేదీ వరకు ఆరో వార్షిక అఖండ హరినామ సప్తాహం, జ్ఞానేశ్వరి పారాయణ మహోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు.ఎనిమిది రోజుల పాటు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొననుంది. ప్రతిరోజూ ఉదయం కాకడ హారతి, జ్ఞానేశ్వరి పారాయణం, గాథా భజన, హరిపాఠ్, హరికీర్తన, జాగరణ భజన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన హరిభక్తులు, కీర్తనకారులు పాల్గొని భక్తి ప్రవచనాలు, హరికీర్తనలు చేయనున్నారు. ఈ నెల 23న జ్ఞానేశ్వరి పూజ, గాథా పూజ, భవ్య ఊరేగింపు నిర్వహించనుండగా, 24న గోపాల కాల శేజార్థితో ఉత్సవాలు ముగింపు కార్యక్రమంతో పాటు మహాప్రసాద వితరణ చేపట్టనున్నారు. ఆరో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

భక్తితోనే ఆధ్యాత్మిక ప్రశాంతత: పూజారి గంగానాథ్ అప్పా

పూజారి మాట్లాడుతూ భగవంతుడిపై నమ్మకం, భక్తిశ్రద్ధలు కలిగి ఉండాలి. భజనలు, కీర్తనలు, దైవనామస్మరణ ద్వారా మనసుకు ప్రశాంతత లభించడంతోపాటు సన్మార్గంలో నడిచే స్ఫూర్తి కలుగుతుంది. భక్తులందరూ ఐకమత్యంతో స్వామివారి ఉత్సవాల్లో పాల్గొని దైవకృపకు పాత్రులు కావాలి. ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని భావితరాలకు అందించాలి అన్నారు

నూతనంగా నిర్మించబోయె శిశు మందీర్కు బారి విరాళములు



“ హస్తస్య భూషణం దానం” అనే పదానికి నిలువెత్తు నిదర్శనం, గంజి శ్రీనివాస్,డాక్టర్ శివ్వ శ్రవణ్

-సమాజ సేవకుడు పిప్పిరి రవి

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 17 నవంబర్

“ హస్తస్య భూషణం దానం” అనే పదానికి నిలువెత్తు నిదర్శనం, గంజి శ్రీనివాస్,డాక్టర్ శివ్వ శ్రవణ్లు అని సమాజ సేవకుడు పిప్పిరి రవి అన్నారు. మెదక్ లో నూతనంగా నిర్మించబోయె శిశు మందీర్కు బారి విరాళములు అందచేసిన గంజి శ్రీనివాస్,డాక్టర్ శివ్వ శ్రవణ్లకు దాన్యవాదాలు తెలి పారు.అనంతరాము అయన మాట్లాడుతు.. ఎంతోమంది జాతీయ వాదులను,ఎంతోమంది



దేశభక్తులను ఈ దేశానికి సమాజానికి అందించిన ఒక గొప్ప సంస్థ,మహానుభావులు భారతరత్న శ్రీ నానాజీ దేశ్ముఖ్ గారు స్థాపించిన శ్రీ సరస్వతి శిశు మందిర్,మెదక్ లో నూతనంగా నిర్మిస్తున్న భవనానికి పెద్ద మనసుతో 5 లక్షల 16 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు గంజి శ్రీనివాస్,డాక్టర్ శివ్వ శ్రవణ్ లు ఈ స్కూలు వలన ప్రతి సంవత్సరం కొన్ని వందల మంది దేశభక్తి గల పిల్లలు సమాజశీ లోకి వస్తారు,అటువంటి గొప్ప విద్యాలయంకు గంజి శ్రీనివాస్,డాక్టర్ శివ్వ శ్రవణ్ లు ఇంత పెద్ద ఆర్థిక సహాయం చేయడం చాలా సంతోషం అన్నారు. వారికి వారి కుటుంబానికి ఆ భగవంతుడు ఇంతకు 100 రెట్లు ప్రతిఫలాన్ని ఇవ్వాలని కోరారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

కారు బైక్ డీ వ్యక్తి మృతి



పాపన్నపేట, నవంబర్ 17:(తెలంగాణ పత్రిక)

కారు బైక్ డీకొన్న సంఘటన లో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేట శివారులోని గ్రామీణ బ్యాంక్ సమీపన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, కుటింబికుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కుర్తి వాడ గ్రామానికి చెందిన సార యేసు (45) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం మెదక్ పట్టణం లోని తమ బంధువుల వద్దకు వెళ్ళి వస్తానని కుటింబికులకు తెలియజేసి తన ద్విచక్ర వాహనం పై వెళ్ళి తిరిగి స్వగ్రామమైన కుర్తివాడకు వస్తున్న క్రమంలో యూసుఫ్ పేట గ్రామ సమీపంలో బొడ్మట్ పల్లి వైపు నుండి మెదక్ వైపు వెళుతున్న కారు అతివేగంగా డీ కొనడం తో కిందపడి అక్కడి కక్కడే మృతి చెందగా. స్థానికులు వెంటనే ప్రమాదాన్ని గుర్తించి వెంటనే పాపన్నపేట పోలీసులకు, కుటింబికులకు సమాచారం చేరావేయడం తో పోలీసులు, కుటింబికులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా అప్పటికే యేసు మృతి చెందడం తో పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రి తరలించి మృతుడి భార్య సుమతి పిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కాగా మృతుడికి భార్య సుమతి తో పాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

పూసల పుల్లయ్య అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించిన రవి పటేల్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) నవంబర్, 17

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భూపాలపల్లి మండలం రూరల్ ఆజాంనగర్ గ్రామానికి చెందిన పూసల పుల్లయ్య మరణించగా, వారి అంత్యక్రియల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలకు కష్టాల్లోనైనా, సంతోషాల్లోనైనా 24 గంటలు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆజాంనగర్ గ్రామానికి చెందిన టీఆర్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మామిడి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి రోడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తా

-- ఎమ్మెల్యే రామారావు పటేల్



ముధోల్:17నవంబర్(తెలంగాణ పత్రిక)

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని డీలక్స్ ఫంక్షన్ హాల్ లో నూతన పింఛన్ల మంజూరు కార్యక్రమానికి ఆయన హాజరై ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాల ను గుర్తించి ప్రభుత్వ నిబం ధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.అర్హత ఉన్నప్పటికీ ఇళ్లు మంజూరు కాని వారు ఆందోళన చెందాల్సిన అవ సరం లేదని, ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ లక్ష్మణ్,ఎంపీడీవో లవకుమార్, బిజెపి మండల అధ్యక్షులు కోరి పోతన్న, నాయకు లు సతీష్ రెడ్డి, తాటివార్ రమేష్, సప్పటోళ్ల పోతన్న,ధర్మపురి శ్రీనివాస్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక హబ్‌గా షాద్‌నగర్.. ఏరోస్పేస్ రంగంలో కీలక అడుగు

-తిగాపూర్‌లో జేహెచ్ ఏరోస్పేస్ టూలింగ్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

-దిగుమతులకు చెక్.. దేశీయ తయారీకి ఊతం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 17 (తెలంగాణ పత్రి)

తెలంగాణ పారిశ్రామిక ముఖచిత్రంలో రంగారెడ్డి జిల్లా, షాద్‌నగర్ నియోజకవర్గం మరో కీలక ఘట్టానికి వేదికైంది. కొత్తూర్ మండలం తిగాపూర్ గ్రామంలో జేహెచ్ ఏరోస్పేస్ సంస్థ నెలకొల్పిన అత్యున్నత ప్రమాణాల టూలింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో షాద్‌నగర్ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయి ఏరోస్పేస్ టూలింగ్ సెంటర్ తిగాపూర్‌లో ఏర్పడటం నియోజకవర్గ అభివృద్ధికి నిదర్శనమన్నారు. విమానాలు, ఏరో ఇంజిన్ల తయారీ, నిర్వహణలో కీలకమైన పరికరాలు, ఫిక్చర్ల తయారీ ఇక్కడే జరగడం గర్వకారణమని చెప్పారు. ఇప్పటివరకు విదేశీ దిగుమతులపైనే ఆధారపడుతున్న ఏరోస్పేస్ రంగానికి, ఈ కేంద్రం రాకతో దేశీయ తయారీ శక్తి మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ ప్రెసిషన్ ఇంజినీరింగ్ హబ్‌గా మార్చడంలో ఇలాంటి పరిశ్రమల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువతకు నైపుణ్య



శిక్షణతో పాటు స్థానికంగానే ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. షాద్‌నగర్ పరిసరాల్లో కొత్త పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా జేహెచ్ ఏరోస్పేస్ ప్రతినిధులు విశాల్, వెంకటేష్ మరియు సంస్థ బృందానికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూర్ మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, అంబటి ప్రభాకర్, సాయిలు, కొర్ర రవి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ





-అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-పిల్లల పెరుగుదల పర్యవేక్షణ కార్డుల ఆవిష్కర

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 17 జిల్లాలో ముస్తాబాద్ మండలం

అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెడతారని, వారిని ప్రతి రోజూ కేంద్రాలకు పంపించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.ముస్తాబాద్ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పది నిమిషాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా అంగన్వాడి కేంద్రంలో పిల్లల ఎత్తు, బరువును పరిశీలిస్తుండగా తనిఖీ చేశారు. సామ్, మామ్ పిల్లలపై ఆరా తీశారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయగా, పరిశీలించారు. పిల్లల పెరుగుదల పర్యవేక్షణ కార్డులను ఆవిష్కరించారు.

ప్రాథమిక పాఠశాలలో తనిఖీ

అక్కడే ఉన్న ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతన యూనిఫాంలు వేసుకున్న విద్యార్థులతో మాట్లాడారు. గణితం, ఇతర అంశాలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా పోషణ మాసం ప్రాముఖ్యతను గర్భిణులు, బాలింతలు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతి మంగళవారం పది నిమిషాలు కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్రాల సేవలు, వసతులు మెరుగు పరచడం, పోషకాహారం పంపిణీ, బాలల హక్కుల రక్షణ, వసతుల పెంపు తదితర అంశాలపై స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు.ప్రతి రోజూ తల్లిదండ్రులు బాధ్యతగా ఆరేళ్లలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా తీసుకెళ్లాలని వారి ఎత్తు, బరువు నమోదు చేయించాలని దానికి అనుగుణంగా పోషకాహారం అందించాలని సూచించారు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇప్పటి నుంచే సరైన పోషకాహారం అందించాలని స్పష్టం చేశారు.అంగన్వాడీ కేంద్రాలకు నిత్యం పంపించడంతో పిల్లలకు పోషకాహారం అందుతుందని, ఆట, పాటలు బొమ్మల ద్వారా విద్య బుద్దులు చెపుతారని వివరించారు. బాలల మొదటి వెయ్యి రోజుల దశ కీలకమని, వారికి సరైన పోషకాహారం ఇంట్లో సైతం ఇవ్వాలని సూచించారు. త్వరలో ఎనిమియా ముక్త్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. సర్పంచులు అంగన్వాడీ కేంద్రాల్లో పరిశీలించాలని, సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పోషకాహారం అందేలా చూడాలని సూచించారు.

తల్లులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

రక్త హీనతతో ఉన్న మహిళలు ప్రతి ఆరు నెలల ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, నువ్వులు, బెల్లం, మునగ ఆకులు, కాయలు ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు.

వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రం

ఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్లు, పుట్టుకతో వచ్చే లోపల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు, సరిగా మాట్లాడ లేని పిల్లలు, రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు. అలాగే కరీంనగర్ లో ఎన్ ఆర్ సీ కేంద్రంలో సేవలు అందిస్తారని, ఉన్నత వైద్య సేవలు హైదరాబాద్ లో అందిస్తారని వెల్లడించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ రెడ్డి, సెస్ డైరెక్టర్ అంజి రెడ్డి, సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి నిర్మల, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ ఫారూఖ్, ఎంపీడీఓ లచ్చాలు తదితరులు పాల్గొన్నారు.





తీగలగుట్టపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన : ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసన్న మరియు నగర మేయర్ కొలాగాని శ్రీనివాస్

కరీంనగర్ జిల్లా నవంబర్ 17 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్ జిల్లా తీగల గుట్టపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న మరియు కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ కొల్లాగాని శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు ఎట్టి పరిస్థితుల్లో మధ్యవర్తులు అయిన దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని వారు గుర్తు చేసినారు ముఖ్యంగా రైస్మిల్ల ద్వారా వచ్చిన దళారులకు మాత్రము ఎట్టి పరిస్థితుల్లో ధాన్యాన్ని అమ్మకూడదని వారు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్యాక్స్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, డైరెక్టర్ సాయిళ్ళ మహేందర్, కాసెట్టి శ్రీనివాస్. గారు మరియు అధికారులు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు



గిరిజన ఆత్మగౌరవంపై కాంగ్రెస్ కత్తి







-బీఆర్ఎస్ సర్పంచ్ పై కాంగ్రెస్ గుండాల దాడి అమానుషం..!
-పాలకుర్తిలో భగ్గుమన్న బీఆర్ఎస్ నిరసన జ్వాల..
-గిరిజన ప్రజాప్రతినిధులపై కాంగ్రెస్ అక్కసు..
-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఉసిగొల్పడం వల్లే సర్పంచ్‌పై దాడి జరిగిందని బీఆర్ఎస్ నేతల ఆరోపణ
-రాజీవ్ చౌరస్తాలో మహా ధర్నా.. ప్రభుత్వానికి, స్థానిక కాంగ్రెస్ నేతలకు వ్యతిరేకంగా నినాదాల హోరు
-ఆందోళనకారులను అడ్డుకున్న పోలీసులు..
-ఇరువర్గాల మధ్య తీవ్ర తోపులాట, పట్టణంలో ఉద్రిక్తత
-రణరంగంగా మారిన పాలకుర్తి
-బాధిత సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్, పసునూరి నవీన్, ధరావత్ గాంధీ నాయక్‌ల అరెస్ట్
-దాడిపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు వినతిపత్రం

పాలకుర్తి, నవంబర్ 17(తెలంగాణ పత్రిక):

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గిరిజన సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున రోడ్డెక్కడంతో పట్టణంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గిరిజన ప్రజాప్రతినిధులపై అధికార కాంగ్రెస్ పార్టీ అక్కసు వెళ్లగక్కుతోందని, స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఉసిగొల్పడం వల్లే ఈ దాడి జరిగిందని బీఆర్ఎస్ నాయకులు తీవ్ర స్థాయిలో ఆరోపించారు.

అధికార అహంకారంతోనే దాడులు: పసునూరి నవీన్

స్థానిక రాజీవ్ చౌరస్తాలో నిర్వహించిన మహా ధర్నాలో పాలకుర్తి మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకత్వంపై విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన గిరిజన ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ప్రోద్బలంతోనే నియోజకవర్గంలో దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

ప్రజాప్రతినిధులకే రక్షణ కరువు

గిరిజన ప్రజాప్రతినిధులకే రక్షణ లేకపోతే సామాన్య గిరిజనుల, ప్రజల పరిస్థితి ఏమిటని బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని నిలదీశారు. గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి అమానుష ఘటనలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టులాంటివని, వీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని వారు స్పష్టం చేశారు.

రాజీవ్ చౌరస్తాలో ఉద్రిక్తత.. పోలీసులతో తోపులాట

రాజీవ్ చౌరస్తాలో బైఠాయించిన బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రభుత్వానికి, స్థానిక కాంగ్రెస్ నేతలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. దీంతో రాజీవ్ చౌరస్తా ప్రాంతం కొంతసేపు ఉద్రిక్తంగా మారింది.

ముఖ్య నేతల అరెస్ట్.. స్టేషన్‌కు తరలింపు

పరిస్థితి అదుపు తప్పకుండా ఉండేందుకు పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో బాధిత గిరిజన సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్, పాలకుర్తి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పసునూరి నవీన్, జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ గాంధీ నాయక్‌లను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

పోలీసులకు వినతిపత్రం అందజేత.. పోరాటం ఆగదని హెచ్చరిక

అంతకుముందు దాడి ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పోలీసులకు వినతిపత్రం అందజేశారు. బాధిత సర్పంచ్ మహేందర్ నాయక్‌కు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం కోసం తమ పోరాటం కొనసాగిస్తామని పార్టీ శ్రేణులు స్పష్టం చేశాయి. భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు ఈ నిరసన కార్యక్రమంలో పాలకుర్తి మండల గిరిజన నాయకులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా మరియు మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, మహిళలు, యువజన విభాగం నాయకులు, సోషల్ మీడియా విభాగం కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం నింపిన బాలల దినోత్సవ వేడుకలు

-దమ్మపేట మనోవికాస కేంద్రంలో ఆటపాటలు, చిత్రలేఖనం పోటీలు
-విజేతలకు బహుమతుల ప్రదానం

తెలంగాణ పత్రిక దమ్మపేట, నవంబర్ 17

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని దమ్మపేట మండల కేంద్రంలోని దివ్యాంగుల మనోవికాస పునరావాస సేవల కేంద్రంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ చిన్నారు లతో పాటు వారి తల్లిదండ్రులకు వారి వారి వైకల్యా లకు అనుగుణంగా వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. పాటలు పాడించడం, చిత్రలేఖనం వంటి కార్యక్రమాలు చేపట్టి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే ప్రయత్నం చేశారు. పోటీల్లో పా ల్గొన్న వారిని ప్రోత్సహిస్తూ విజేతలకు బహుమతులు అందజేశారు.

దివ్యాంగులకు ప్రోత్సాహం అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారు





ఈ సందర్భంగా మండల సమాఖ్య అధ్యక్షురాలు మాట్లాడుతూ దివ్యాంగులకు తగిన సహకారం, ప్రోత్సాహం అందిస్తే వారు సైతం సమాజంలో అం దరితో సమానంగా అన్ని రంగాల్లో రాణించగలరని అన్నారు. దివ్యాంగుల అభివృద్ధి కోసం మనోవికాస కేంద్రం ద్వారా అందిస్తున్న శిక్షణ, పునరావాస సేవల ను కొనియాడారు. కేంద్రం సిబ్బంది మరింత అంకిత భావంతో పనిచేస్తూ దివ్యాంగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లోని దివ్యాంగులూ సేవలను వినియోగించుకోవాలి

ఏపీఎం సంతోష్ కుమార్ మాట్లాడుతూ మనోవికాస కేంద్రంలో అందిస్తున్న సేవలను మండలంలోని అన్ని గ్రామాలకు విస్తృతంగా తెలియజేయాలని కోరారు. అవసరమైన దివ్యాంగులందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకునేలా గ్రామ సమాఖ్యల ప్రతినిధులు చొరవ తీసుకుని సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సమాఖ్య ప్రతినిధులు సరస్వతి, నరసింహారావు, కేంద్ర సమన్వయకర్త సత్తిబాబు, నిపుణులు స్వాతి, నాగేశ్వరరావు, లక్ష్మణరావుతో పాటు కార్యకర్తలు, సామాజిక పునరావాస సేవకులు, కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

విభిన్న పంటల సాగు.. మెరుగైన ఆదాయం



-డ్రిప్ ఇరిగేషన్ తో నీటి సద్వినియోగం
-ఐదు రకాల కూరగాయల సాగు.. నిరంతర ఆదాయం
-ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామంలో పరిశీలించిన
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 17 :

వరి సాగును వదిలి.. విభిన్నమైన పంటలు సాగు చేస్తూ మెరుగైన ఆదాయం పొందుతున్నారు. మూడెకరాల్లో డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో నీటిని సద్వినియోగం చేసుకుంటూ ఐదు రకాల పం టలు సాగు చేస్తూ చేస్తున్నారు. ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామంలో చింతలకుల చంద్రం సాగు చేస్తున్న పంటలను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ క్షేత్రస్థాయి పరిశీలించి అభినం దించారు. ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామానికి చెందిన రైతు చింతలకుల చంద్రం సాంప్రదాయంగా సాగు చేస్తున్న వరిని వదిలి కూరగాయలు పండిస్తున్నారు. ఫామ్ ఫాండ్ ఏర్పాటు చేసుకుని దానికి డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్ ఏర్పాటు చేసి మూడు ఎకరాల విస్తీర్ణంలో దోసకాయ, కాకరకాయ, బీరకాయ, టమాట, పచ్చిమిర్చి, వేరు శెనగ సాగు చేస్తున్నారు. నీటిని సద్వినియోగం చేసుకుంటూ.. ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు సాగు చేస్తూ నిరంతరం ఆదాయం వచ్చేలా ముందుకు సాగుతున్నారు.





ఎక్కడ విక్రయిస్తారు..?

ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామానికి చెందిన రైతు చింతలకుల చంద్రం ఆదర్శంగా కూరగాయల సాగు చేస్తుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ క్షేత్రస్థాయిలో పరిశీలించి.. సాగు విధానాన్ని తెలుసుకున్నారు. ఎన్ని ఎకరాల్లో వేశారు? దిగుబడి ఎంత వస్తుంది? ఎక్కడ విక్రయిస్తారు? ఆదాయం ఎంత వస్తుందని రైతును ఆరా తీశారు. తనకు మూడు ఎకరాల్లో వివిధ రకాల కూరగాయల సాగుతో ఏడాదికి రూ.3 నుంచి నాలుగు లక్షల ఆదాయం వస్తుందని, పంట ఉత్పత్తులు ముస్తాబాద్, సిరిసిల్లలో విక్రయిస్తామని జిల్లా కలెక్టర్ దృష్టికి రైతు తీసుకువెళ్ళారు.కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి ప్రదీప్, తహసీల్దార్ ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకి వినతిపత్రం

-సెంట్రల్ లైటింగ్, సైడ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి



పాలకుర్తి,నవంబర్ 17(తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గం స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధికి సంబంధించిన వినతిపత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా పాలకుర్తి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రధాన రహదారుల వెంట సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, సైడ్ డ్రైనేజీ నిర్మాణం, గ్రామంలోని వివిధ వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు.గ్రామంలో పెరుగుతున్న జనాభా, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రాత్రివేళల్లో ప్రజలకు మెరుగైన వెలుతురు సౌకర్యం కల్పించేందుకు సెంట్రల్ లైటింగ్, మురుగునీటి సమస్యల పరిష్కారానికి సైడ్ డ్రైనేజీలు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా పాలకవర్గం పేర్కొంది. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్, ఉపసర్పంచ్ గాదెపాక కిరణ్, వార్డు సభ్యులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మతసామరస్యాన్ని చాటిన జన్మదిన వేడుకలు

-మతసామరస్యానికి ప్రతీక.. ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు నాణేలతో తులాభారం
-రూ. 46,600 పోచమ్మ ఆలయానికి విరాళంగా అందజేసిన మైనార్టీ నాయకులు



హైదరాబాద్, నవంబర్ 17 జూబ్లీహిల్స్ తెలంగాణ పత్రిక) :

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలు మతసామరస్యానికి వేదికగా నిలిచాయి. ఏజీ కాలనీ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజరుద్దీన్ (షేక్ అజ్జూ), జూబ్లీహిల్స్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ ఖాలీద్, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ నయీమ్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు, అభిమానులు కలిసి ఎమ్మెల్యేకు వినూత్న రీతిలో తులాభారం వేశారు. సంప్రదాయ త్రాసులో ఒకవైపు ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను కూర్చోబెట్టి, మరోవైపు 23,300 రెండు రూపాయల నాణేలతో (మొత్తం రూ. 46,600) తూకం వేశారు. అనంతరం మతసామరస్యాన్ని చాటుతూ ఆ రూ. 46,600 నగదును ఎమ్మెల్యే చేతుల మీదుగా యూసుఫ్‌గూడలోని పోచమ్మ ఆలయానికి విరాళంగా అందజేశారు. తమ నాయకుడిపై ఉన్న అభిమానంతో పాటు సమాజానికి మంచి సందేశం ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు షేక్ అజ్జూ తెలిపారు. ఈ వేడుకల్లో నాయకులు హంజా, అలీ, నిజాం, షేక్ అహ్సాన్, అబ్దుల్ వసీ, అబ్రార్, షెహబాజ్, లోకేష్, వరుణ్, చిన్నా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



వద్దన్నా వరి వైపే

ఎలిగేడు, నవంబర్16,(తెలంగాణ పత్రిక):-



యాసంగిలో వరి వెయ్యొద్దని ఆరుతడి పంటలే సాగు చేయాలని ప్రభుత్వం, వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తున్న చాలామంది రైతులు వరి సాగు వైపే మొగ్గు చూపుతున్నారు. వానాకాలం వరి కోతలు చివరి దశకు చేరుకుంటున్నా ప్రస్తుత త్వరణంలో కొందరు రైతులు వరి నాట్లు వేసేందుకు సిద్ధం చేసుకుంటున్నారు. ఇంకొన్ని చోట్ల నారు కూడా పోశారు.

చిన్నారి రిత్వికకు జన్మదిన ఆశీస్సులు అందించిన కల్వకుంట్ల కవిత



కల్వకుర్తి నవంబర్ 17 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామానికి చెందిన టి ఆర్ ఎస్ తలకొండపల్లి మండల అధ్యక్షుడు వద్దే సాయి శశిరేఖదంపతుల కుమార్తె చిన్నారి రిత్విక జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మంగళవారం వద్దే సాయి కుటుంబ సమేతంగా టి.ఆర్. ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ని మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం చిన్నారి రిత్విక పుట్టినరోజు సందర్భంగా కవిత స్వయంగా కేక్ కట్ చేయించి, చిన్నారికి మిఠాయి తినిపించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.తమ బిడ్డ పుట్టినరోజున కవిత ఆశీర్వదించడం ఎంతో సంతోషంగా ఉందని వద్దే సాయి దంపతులు హర్షం వ్యక్తం చేశారు.

వానాకాలం (ఖరీఫ్) 2026-27 ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ సమీక్ష



కామారెడ్డి నవంబర్ 17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వానాకాలం (ఖరీఫ్) 2026-27 సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై కామారెడ్డి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని, ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లను సకాలంలో పూర్తి చేసేలా సమన్వయంతో పనిచేయాలని, కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా పౌర సరఫరాల అధికారి , జిల్లా మేనేజర్ స్టేట్ వారేహౌజ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో గంజాయి పట్టివేత: ముగ్గురు యువకులు అరెస్ట్

కల్వకుర్తి నవంబర్ 17 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి పోలీసులు మంగళవారం మధ్యాహ్నం తలకొండపల్లి ఎక్స్ రోడ్ వద్ద మాటు వేసి బైక్‌పై గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులను పట్టుకున్నారు. తలకొండపల్లి ఇన్‌స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎస్ఐ కె. శేఖర్ మరియు సిబ్బంది వారిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద 137 గ్రాముల గంజాయి లభించింది. నిందితులను కొంగర తాండకు చెందిన కొల రాహుల్, దేవరీ శివ మరియు గుమ్మడివెల్లి గ్రామానికి చెందిన సభావత్ సాయికుమార్‌గా గుర్తించారు. వారి నుండి 137 గ్రాముల గంజాయి, ఒక బైక్, మూడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

డిజిటల్ యుగంలో విద్యార్థులు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి







- విద్యార్థులు ఆన్‌లైన్‌లో పరిచయమైన వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు.
- వైద్య విద్యార్థులు ర్యాగింగ్, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఉత్తమ డాక్టర్లుగా ఎదిగాలి.
- విద్యార్థుల ప్రవర్తనపై కళాశాల యాజమాన్యం పర్యవేక్షణ ఉండాలి.
-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 17:

ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్యార్థులు సోషల్ మీడియా, ఆన్‌లైన్ వేదికలను అధికంగా వినియోగిస్తున్న నేపథ్యంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండలాని, ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ వైద్యులుగా ఎదగాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు.జిల్లా పరిధిలోని మెడికల్ కాలేజ్ వైద్య విద్యార్థులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ పాల్గొని అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులతో కలిసి గంజాయి, ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.సోషల్ మీడియాలో కనిపించే ప్రతి సమాచారం నిజమని నమ్మవద్దని, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు, మెసేజ్‌లు, అనుమానాస్పద లింక్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో పరిచయమైన వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, కుటుంబ సమాచారం, ఓటీపీలు, బ్యాంకింగ్ వివరాలు పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు.సైబర్ నేరగాళ్లు విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని నకిలీ ఉద్యోగ ప్రకటనలు, బహుమతుల ఆశలు, ఫేక్ సోషల్ మీడియా అకౌంట్లు, ఆన్‌లైన్ గేమింగ్ , డిజిటల్ అరెస్ట్, తదితర మార్గాల్లో మోసాలకు పాల్పడే అవకాశం ఉందని తెలిపారు. ఏదైనా అనుమానాస్పద సమాచారం లేదా ఆన్‌లైన్ వేధింపులు ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మొబైల్ ఫోన్‌ను చెడు మార్గాలకు కాకుండా, మంచి పనులకు విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఉపయోగించుకోవాలని సూచించారు.సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.కళాశాల ఆవరణలో సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా అందరూ స్నేహపూర్వక వాతావరణంలో విద్యను అభ్యసించాలని, ర్యాగింగ్ గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తుందని,వాటి జోలికి వెళ్లకూడదని , తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని , మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చడంలో ప్రతి విద్యార్థి భాగస్వామ్యం కావాలన్నారు.వైద్య విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కష్టపడి చదివి ఉత్తమ వైద్యులుగా ఎదగాలని, కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కళాశాల యాజమాన్యం విద్యార్థుల నడవడికను నిరంతరం పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని , ఎవరైనా విద్యార్థులు ర్యాగింగ్ కి గురైతే వెంటనే కళశాలలో ఏర్పాటు చేసిన యాంటీ ర్యాగింగ్ కమిటీ దృష్టికి తీసుకవెళ్లని సూచించారు.ఎవరైనా ర్యాగింగ్ కి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలని, ద్విచక్ర నడిపే సమయాల్లో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్‌కు దూరంగా ఉంటూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు.విద్యార్థినుల భద్రత కోసం జిల్లా షీ టీం పకడ్బందీగా పనిచేస్తుందని, ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే షీ టీం నంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం వైద్య విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాల వలన కలుగు అనర్థాలపై స్కిట్ ద్వారా మిగతా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అవగాహన సదస్సులో పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కలశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, కలశాల అధ్యాపకులు, సైబర్ ఆర్.ఎస్.ఐ జునైద్, సైబర్ సిబ్బంది గంగారెడ్డి, మహేష్, కిట్టు , అభిషేక్, విజేయ్ , వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వం మరో ముందడుగు

- తొర్రూరు మండలం, మున్సిపాలిటీలో 1,169 మందికి నూతన పింఛన్లు
-ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన ప్రజలు
-పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారుల్లో ఆనందం

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :





అర్హులైన నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, వారి జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని రామా ఉపేంద్రమ్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తొర్రూరు మండలానికి చెందిన 865 మంది, తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 304 మంది కలిపి మొత్తం 1,169 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్లను మంజూరు చేశామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్నవారు, వితంతువులు, దివ్యాంగులు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నూతన పింఛన్లను మంజూరు చేస్తోందని తెలిపారు. తొర్రూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 1,169 మంది అర్హులకు నూతన పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ప్రతి నెలా అందే పింఛన్ సొమ్ము లబ్ధిదారుల దైనందిన జీవితానికి ఆర్థిక చేయూతగా నిలుస్తుందని, ఇతరులపై ఆధారపడకుండా గౌరవప్రదమైన జీవనం సాగించేందుకు దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని, ప్రజల అవసరాలను గుర్తించి వారి సమస్యలకు పరిష్కారం చూపే దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ నిర్ణయాల ద్వారా పేద కుటుంబాలకు అండగా నిలవడంతో పాటు సామాజిక భద్రతకు భరోసా కల్పిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల, పట్టణ ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, నూతన పింఛన్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు మండల ప్రత్యేక సమావేశం

-ఎమ్మెల్యే చేతుల మీదుగా పింఛన్ల పత్రాల అందజేత

తానూర్:17నవంబర్(తెలంగాణ పత్రిక)





మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 9:30 గంటలకు మండల ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సమక్షంలో జరిగే ఈ సమావేశంలో గ్రామాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, పంచాయతీ పరిపాలన, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలోని ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ చేతుల మీదుగా నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు హాజరుకావాలని కోరారు.

అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



ముధోల్: 17నవంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని కొలీ గల్లీలో అగ్నిప్రమా దానికి గురైన బాధిత కు టుంబాలను మంగళవారం ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పరామ ర్శించారు.ఈ సందర్భంగా బాధితులు కందోల్ల గంగవ్వ, కందోల్ల అనిత, జింకొల్ల పండరీ, జింకొల్ల ఎర్రన్న కుటుంబాలను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. అగ్నిప్రమాదంతో నష్టపోయిన బాధిత కుటుం బాలకు ధైర్యం చెబుతూ అన్ని విధాలా అండగా ఉండి ఆదుకునేందుకు తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ గంట శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షులు కోరిపోతన్న, నాయకుడు ధర్మపురి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ల మంజూరుకు కృషి







- ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

ముధోల్:17(తెలంగాణ పత్రిక)

అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లను మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని డీలక్స్ ఫంక్షన్ హాల్ లో మంజూరైన 486 నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేయూత పథకం కింద వితంతు వులు, వికలాంగులు, ఒంటరి మ హిళలకు మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆ యా గ్రామాల్లో 486 పింఛన్ల ను ఆయన చేతుల మీదు గా లబ్ధిదా రులకు అందజే శారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడు తూ.. చేయూత పింఛన్ల కోసం అర్హులైన లబ్ధి దారులు గత 12 ఏళ్లుగా ఎదురు చూశార న్నారు. సీ ఎం రేవంత్ రెడ్డి పింఛన్లను మంజూరు చేయడం హర్షం చదగ్గ విషయమన్నారు. ఎ న్నికల్లో కాంగ్రెస్ పార్టీ రూ. 2 వేల పింఛను 4వేలకు, 4వే ల పింఛన్ 6వేలకు ఇస్తామ ని హామీ ఇచ్చి విస్మరించిం దన్నారు. ఈ విషయమై అసెంబ్లీలో ప్రస్తావించి లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా పోరాటం చేస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందేందు కు కృషి చేస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృ ద్ధికి కట్టుబడి ఉన్నానని రోడ్లు, నీటి సౌకర్యా లు, విద్య, ఆస్పత్రి పై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రభు త్వ సంక్షేమ పథకాలను ప్ర తి ఒక్కరికి చేరేలా చూస్తాన న్నారు. అనంతరం గ్రామా ల వారిగా పింఛన్ ల పత్రాల ను ఎమ్మెల్యే, సర్పంచ్ లు అధికారులు అందజేస్తారు. ఈ కార్య క్రమంలో ఆత్మ చైర్మన్ నర్సారెడ్డి, మండల ప్రత్యేక అధికారి లక్ష్మణ్, ఎంపీడీవో లవకుమార్, ఎంపీవో శివకుమా ర్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కల్లెడ కిష్టయ్య, సర్పం చులు షాబాన బేగం ఎజాజోద్దీన్, రావుల లావ ణ్య శ్రీనివాస్, అరిఫోద్దీన్,గంగాధర్, ఆత్మస్వరూప్, ధూ మనాక్, సర్వేశ్, కరిపే రమేష్, మె త్రి నారాయ ణ, మౌనిక మహేందర్ రెడ్డి, అప్పల రాజు, లక్ష్మీ గంగా ధర్, రుచిత దిగంబర్, జయశ్రీ కాంతారావు, శ్రావణి గంగాశేఖర్, అనురాధ గణేష్ యాదవ్, సర్దా ర్ కునా ల్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీ నర్సాగౌడ్, ఆత్మ డైరె క్టర్ కిషన్ పతంగే, నాయకులు ప్రేమనాథ్ రెడ్డి, బీజే పీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న, ఉపసర్పంచు లు శి వరాజ్ పటేల్, సాయి నాథ్ గౌడ్, ఏఎంసీ మాజీ డైరె క్టర్ రామనాథ్, నాయ కులు సతీష్ రెడ్డి, తాటివా ర్ రమేష్, ధర్మపురి శ్రీనివా స్ సప్పటోళ్ల పోతన్న, లబ్ధి దా రులు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు

మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

-ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరవి నర్సింలు

కామారెడ్డి, నవంబర్ 17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఈ నెల 21న నిర్వహించనున్న మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పిలుపుమేరకు కామారెడ్డి జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాల్లో ముదిరాజ్ సోదరులు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొరవి నర్సింలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రెస్‌మీట్లు, సమావేశాలు ఏర్పాటు చేసి మత్స్యకారుల సమస్యలు, హక్కుల సాధనపై చర్చించాలని ఒక ప్రకటనలో కోరారు.గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటల్లో ముదిరాజ్ సోదరులకు చేప పిల్లల పంపిణీ, ప్రభుత్వ సబ్సిడీలు, మత్స్యకార సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని గ్రామస్థాయి కమిటీలు పరిశీలించాలని సూచించారు.మత్స్యకారులుగా మనకు రావాల్సిన హక్కులు, ప్రభుత్వ పథకాలు, రాయితీలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు. రాష్ట్రస్థాయి పిలుపుమేరకు కామారెడ్డి జిల్లాలో పెద్ద ఎత్తున సమావేశాలు నిర్వహించి మత్స్యకారుల ఐక్యతను చాటాలని కోరారు. ఈ నెల 21న మత్స్యకారుల దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించి, మన హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని ముదిరాజ్ సోదరులకు కొరవి నర్సింలు విజ్ఞప్తి చేశారు.

భారత్ సమ్మిట్ పేరుతో భారత రాజ్యాంగ వ్యవస్థలను అవమానించిన రాహుల్ గాంధీ

- పి ఈ ఎస్ నేత జియాకోమో ఫిలిబెక్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి:
- బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి
- జిల్లా ఎస్పీకి బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఫిర్యాదు
- విదేశీ ప్రతినిధి వీసా, ఇమ్మిగ్రేషన్ నిబంధనలపై విచారణ జరపాలని డిమాండ్

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 17:



హైదరాబాద్‌లో నిర్వహించిన 'భారత్ సమ్మిట్ 2026' వేదికగా భారతదేశ అంతర్గత రాజకీయ వ్యవహారాల్లో విదేశీ ప్రతినిధుల జోక్యాన్ని ప్రోత్సహించే విధంగా వ్యవహరించడంపై బీజేపీ జిల్లా శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. సదస్సుకు విదేశీ ప్రతినిధులను ఆహ్వానించి, భారత ప్రజాస్వామ్య వ్యవస్థలు, రాజ్యాంగ సంస్థలపై రాజకీ య వ్యాఖ్యలు చేసేలా వేదిక కల్పించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు, పార్టీ ఆఫ్ యూరోపియన్ సోషలిస్ట్స్' పి ఈ ఎస్ సెక్రటరీ జనరల్ ఇటలీకి చెందిన జియాకోమో ఫిలిబెక్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్ చేసింది.భారత్ సమ్మిట్ వేదికగా జియాకోమో ఫిలిబెక్ "వోట్ చోర్.. గద్దీ ఛోడ్" అంటూ నినాదాలు చేయడం భారతదేశ అంతర్గత రాజకీయ వ్యవహారాల్లో విదేశీయుల జోక్యానికి నిదర్శనమని బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పేర్కొన్నా రు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను, ఎన్నికల ప్రక్రియను ప్రశ్నించేలా విదేశీ ప్రతినిధులు వ్యవహరి ంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ, జియాకోమో ఫిలిబె క్‌తో పాటు ఈ వ్యవహారంలో బాధ్యులైన వారిపై సమగ్ర విచారణ జరిపి, చట్ట ఉల్లంఘనలు జరిగిన ట్లు నిర్ధారణ అయితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతూ బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ తరఫున జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బిగిత్ అది కారికంగా ఫిర్యాదు చేశారు.అలాగే జియాకోమో ఫిలి బెక్ భారతదేశానికి వచ్చిన సందర్భంలో వీసా నిబంధనలు, ఇమ్మిగ్రేషన్ నిబంధనలు ఉల్లంఘిం చారా లేదా అనే అంశంపై విచారణ జరిపించాలని, సదస్సు నిర్వాహకుల పాత్రను కూడా పరిశీలిం చాలని ఫిర్యాదులో కోరారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ, "భారత దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. మన దేశ ఎన్నికల ప్రక్రియ, రాజ్యాంగ వ్యవస్థలు, ప్రజాస్వామ్య సంస్థల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. విదేశీ ప్రతినిధులను ఆహ్వానించి మన దేశ అంతర్గత రాజకీయ వ్యవహా రాల్లో జోక్యం చేసుకునేలా వ్యవహరించడం ఆమోద యోగ్యం కాదు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమ ంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్, లింగంపల్లి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రాజాసింగ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు కిరణ్ నాయక్, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు షేక్ సాబీర్, ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వంతడుపుల సుధాకర్, జిల్లా నాయకులు గజ బింకర్ చందు, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ ప్రకాష్, యువ మోర్చా నాయకులు జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోటగిరిలో వినాయకుడికి కోట మైసమ్మ విగ్రహాలకు ప్రత్యేక పూజలు

-గంగాధర్ దేశాయ్ అధ్వర్యంలో



కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 17.



కాకతీయుల కాలం నాటి చరిత్ర కలిగినటువంటి ద్వార పాలకులు శిథిలావస్థకు చేరడంతో పురాణ హిందూ దేవాలయాల పరిరక్షణలో భాగంగా కోటగిరి గ్రామ యువత స్పందించి మంగళవారం రోజున వినాయకుడి విగ్రహం,కోట మైసమ్మ విగ్రహాలకు గ్రామ పెద్దలు గంగాధర్ దేశాయ్ ఆధ్వర్యంలో చిన్న మహారాజ్ మంత్రోచ్చరణతో అభిషేకం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గంగాధర్ దేశాయితోపాటు గాండ్ల భూమయ్య, దామరంచ హనుమండ్లు,సున్నం పురుషోత్తం,వన్నె దశరత్, పల్లె శ్రీనివాస్,రౌతు సుదీప్ కుమార్,నల్లోల్ల సాయిలు,కుర్లం సాయిలు, వన్నె భీమ్ రావు,యువకులు మామిడి కన్న,డాన్ రాజు, మోతిపేట చోటు,వర్షిత్ గుప్తా,వీరేశం, విద్యసాగర్, తదితర గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలి

-దరఖాస్తుల నమోదులో తప్పులకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

-లిఅదనపు కలెక్టర్ బి.వెంకటేశ్వర్లు

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (తెలంగాణ పత్రిక)





ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా క్షేత్రస్థాయి అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబా నికి పథకం ప్రయోజనం అందేలా దరఖాస్తుల నమో దు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సూచించా రు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి సంబంధిత క్షేత్రస్థాయి అధికారుల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పథకం అమలు, దరఖాస్తుల నమోదు విధానంపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడు తూ.. బీమా దరఖాస్తులను పూర్తి వివరాలతో, అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. కుటుంబ సభ్యుల పేర్లు, నామినీ వివరాలు, నామినీ వాటా, ఆధార్, రేష న్ కార్డు వివరాలు తదితర సమాచారాన్ని తప్పులు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలన్నారు. దరఖా స్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహించరాదని, ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా ధ్రువీకరిం చుకోవాలని ఆదేశిం చారు. పథకానికి సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించి నివృ త్తి చేసుకోవాలని, నమోదు ప్రక్రియలో ఎలాంటి పొర పాట్లకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా విధు లు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కా న్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి సీపీఓ గంగారెడ్డి, ఈడీ ఎం నదీం,ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే నవీన్ యాదవ్



హైదరాబాద్, నవంబర్ 17 (జూబ్లీ హిల్స్, తెలంగాణ పత్రిక):

జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలోని మహమూద్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ పాల్గొని, నియోజకవర్గ పరిధిలోని 2,352 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేసి, వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఇది పేదల ప్రభుత్వం.. గరీబోళ్ల ప్రభుత్వం అని, ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలబడి వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ జితేందర్ రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మార్వో ప్రేమ్ కుమార్, షేక్‌పేట్ డిప్యూటీ ఎమ్మార్వో శంకర్, ఇతర ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండలో ఘనంగా 70వ క్రీడోత్సవాలు

- జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం
-20 జట్లు పాల్గొన్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు
-విజేతలకు బహుమతుల ప్రదానం
-క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎదుగుదల కు ముఖ్యశీ.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబరు17.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 70వ క్రీడోత్సవాల్లో భాగంగా స్థానిక సర్పంచ్ ఎంపీడీవో సమక్షంలో అండర్-17 బాలుర జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఘనంగా ప్రారంభించారు. కీర్తిశేషులు తుమ్మల రామ్‌రెడ్డి, వసంత గార్ల జ్ఞాపకార్థం వారి కుమారులు తుమ్మల వెంకటరెడ్డి, సంధ్యారాణి కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సహకారంతో ఈ క్రీడోత్సవాలను నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా సుమారు 20 జట్లు పాల్గొని ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించాయి. క్రీడోత్సవ బహుమతుల్లా దాతలు శాలువాతో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఎంఈఓ, మండల పరిధిలోని వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, మండల మరియు జిల్లా స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పోటీల్లో విజయం సాధించిన జట్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. నిర్వాహకులు, దాతల సహకారంతో క్రీడోత్సవాలు విజయవంతంగా నిర్వహించడంతో విద్యార్థులు, క్రీడాభిమానుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బిజినె

కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రకు ఫిర్యాదు అందజేసిన బిజెపి నాయకులు



కామారెడ్డి ,నవంబర్ 17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బీజేపీ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రకి హైదరాబాద్లో జరిగిన 'భారత్ సమ్మిట్ 2026'లో విదేశీ రాజకీయ ప్రతినిధి పార్టీ ఆఫ్ యూరోపియన్ సోషలిస్ట్ సెక్రటరీ జనరల్ శ్రీ జియాకోమో ఫిలిబెక్ చేసిన రాజకీయ ప్రసంగం ద్వారా వీసా నిబంధనలు, ఇమ్మిగ్రేషన్ చట్టాల ఉల్లంఘనపై విచారణ జరిపించడం మరియు 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారివర్స్ యాక్ట్, 2025' కింద సదస్సు నిర్వాహకుల పాత్రపై తగిన చట్టపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ హైదరాబాద్లో జరిగిన 'భారత్ సమ్మిట్'లో విదేశీ రాజకీయ సంస్థ అయిన పార్టీ ఆఫ్ యూరోపియన్ సోషలిస్ట్ సెక్రటరీ జనరల్ శ్రీ జియాకోమో ఫిలిబెక్ పాల్గొన్న తీరు, ఆయన ప్రవర్తన మరియు ఆయన చేసిన బహిరంగ రాజకీయ వ్యాఖ్యలపై నిష్పక్షపాతమైన, సమగ్రమైన దర్యాప్తు జరపాలని, సదరు సదస్సులో ప్రసంగిస్తూ శ్రీ జియాకోమో ఫిలిబెక్ బహిరంగంగా ఓట్ చోర్, గద్దీ చోడ్ అనే రాజకీయ నినాదాన్ని లేవనెత్తి, ఆ తర్వాత దానిని ఆంగ్లంలోకి 'ఓటు దొంగ, నీ సీటును వదిలి వెళ్ళుమని అనువదించినట్లు నివేదించబడిందనీ, భారత భూభాగంలో జరిగిన ఒక కార్యక్రమంలో, ఒక విదేశీ రాజకీయ సంస్థకు చెందిన సీనియర్ బాధ్యుడు చేసిన పై వ్యాఖ్యలు భారతదేశ అంతర్గత రాజకీయ చర్చలలో ఆయన జోక్యం చేసుకున్న తీరు, ఆయన పర్యటనకు ప్రకటించిన ఉద్దేశం, ఆయన ఏ కేటగిరీ వీసాపై భారత్లోకి ప్రవేశించారు మరియు దేశంలోకి ప్రవేశించడానికి, నివసించడానికి ఆయనకు అనుమతించిన నిబంధనలకు సంబంధించి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయనీ అన్నారు. ఈ విషయంలో సరియగు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు.ం

ప్రగతిలో అలరించిన 'స్పార్కిల్ 2ఖ26' వేడుకలు

-16 నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్న విద్యార్థులు



రాయికల్ మండల నవంబర్ 17(తెలంగాణ పత్రిక):

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 'స్పార్కిల్ 2కే26' వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన 16 రకాల నృత్య ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అయ్యప్ప, శివతాండవం, సేవ్ వాటర్, కరుప్పా, జోకర్, జానపద పాటలతో పాటు పలు వైవిధ్యభరితమైన నృత్యాలతో చిన్నారులు సందడి చేశారు. తమ ప్రతిభతో సభికులను అలరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ బాలలలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. చదువుతో పాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. బాలల దినోత్సవం విద్యార్థుల్లో ఆనందం, సృజనాత్మకతను పెంపొందించే వేడుకగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, ఉత్సాహభరితమైన కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జయశ్రీ, డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, పోషకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వేములవాడలో ఘనంగా గోపాష్టమి వేడుకలు

-జిల్లా గోరక్ష ప్రముఖ్ గా గన్నమనేని ప్రదీప్ రావు నియామకం

వేములవాడ, నవంబర్, 17, తెలంగాణ పత్రిక.

కార్తీక శుద్ధ అష్టమి (గోపాష్టమి) పర్వదినాన్ని పురస్కరించుకుని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని శ్రీ గాయత్రి దేవాలయంలో గోపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రాసం సమర్పించారు. భారతీయ సంస్కృతిలో గోవుకు ఉన్న విశిష్ట స్థానాన్ని వివరిస్తూ, ప్రతి ఒక్కరూ గోసంరక్షణకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.అదేవిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా విశ్వహిందూ పరిషత్ నూతన గోరక్ష ప్రముఖ్ గా గన్నమనేని ప్రదీప్ రావు నియమితులైనట్లు నాయకులు ప్రకటించారు. తనపై





నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన క్షేత్ర ప్రముఖ్ గుమ్మల సత్యం, విభాగ్ సహ కార్యదర్శి గజం రాజు, జిల్లా కార్యదర్శి గడప కిషోర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు నాగుల రాము గౌడ్ లకు ప్రదీప్ రావు ధన్యవాదాలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఆయనకు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్షేత్ర ప్రముఖ్ గుమ్మల సత్యం, విభాగ్ సహ కార్యదర్శి గజం రాజు, జిల్లా కార్యదర్శి గడప కిషోర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు నాగుల రాము గౌడ్, వేములవాడ పట్టణ అధ్యక్షులు పల్లె శ్యామ్ సుందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి గుండోజు గోపాల్ తో పాటు సనుగుల భాస్కర్, తిప్పర్తి సాయి కృష్ణ, తిప్పర్తి రమేష్, దండి గణేష్, కొక్కు గోపాలకృష్ణ, నంది శివ కుమార్ తదితర కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం సామాన్య పౌరులకు ప్రభుత్వం అందించిన ఒక శక్తివంతమైన ఆయుధము

-అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 17 నవంబర్

ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత , జవాబు దారీతనాన్ని మరింత పెంపొందించే లక్ష్యంతో ఆధ్వ ర్యంలో సమాచార హక్కు చట్టం అవగాహన కార్య క్రమం నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎం సి ఆర్హెచ్ఆర్డి ఇన్స్టిట్యూ ట్ వారి ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం (ఆర్×ూఐ, 2005) మెదక్ జిల్లా స్థాయిలో పౌర సమాచార, సహాయ పౌర సమాచార అధికారులకు 02 రోజుల ప్రత్యేక శిక్షణలను ఏర్పాటు చేశారు. మొదటిరోజు శిక్షణా కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా





ఆయన మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం సామాన్య పౌరులకు ప్రభుత్వం అందించిన ఒక శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. దరఖాస్తుదా రులు కోరిన సమాచారాన్ని చట్ట నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా (సాధారణ సమాచారం 30 రోజుల్లోగా, ప్రాణ/స్వేచ్ఛకు సంబంధించిన సమాచా రం 48 గంటల్లోగా) ఖచ్చితత్వంతో అందజేయాలని అధికారులకు సూచించారు. ఎటువంటి గోప్యతకు తావి వద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సి హెచ్ ఆర్ డి శంకర్ ,వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన పౌర సమాచార అధికారులు, సహాయ పౌర సమాచార అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చేయూత పింఛన్ల మంజూరు కాపీలు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ రావు

-ఎంపీ కడియం కావ్య

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) నవంబర్, 17

జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి మున్సిపాలిటీ మరియు రూరల్ పరిధిలో నిర్వహించిన చేయూత పింఛన్ల ప్రొసీడింగ్ కాపీలు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమ ంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ రావు. వరంగల్ ఎంపీ శ్రీమతి కడియం కావ్య , జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ , జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ చైర్మన్ పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వ ంలోని ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన పేదలకు ఆర్థిక



భరోసా కల్పించడమే లక్ష్యంగా చేయూత పింఛన్లను అందిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీ మరియు రూరల్ పరిధిలో సుమారు 1,300 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను అందించడం సంతోషకరమన్నారు. అదేవిధంగా అనారోగ్య సమస్య లతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని నిరుపే ద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. భూపాల పల్లి నియోజకవర్గ పరిధిలో 399 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.1 కోటి 45 లక్షల 54 వేల 500 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించా రు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తోందని, ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య ,జిల్లా కలెక్టర్ ,అడిషనల్ కలెక్టర్,జిల్లా అధికారులు, మున్సిపాలిటీ కమిషనర్, మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, కోఆప్షన్ మెంబెర్స్, గ్రామ సర్పంచ్లు,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

సిరిసిల్ల కొత్తచెరువు నాలాల కబ్జాపై సిరిసిల్ల పురపాలక సంఘం ముట్టడి



-ఏఐఎఫ్ టియు న్యూ నాయకులు బాధితులు.

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 17 :

ఏ ఐ ఎఫ్ టి యు న్యూ ఆధ్వర్యంలో సిరిసిల్ల కొత్తచెరువు నాలాల కబ్జాలు తొలగించి పూడిక తీయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఏఐ ఎఫ్ టి యు న్యూ . రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సోమిశెట్టి దశరథం మాట్లాడుతూ గత అనేక సంవత్సరాల నుంచి కొత్తచెరువు నాళాలుకబ్జా గురి అవుతున్నాయని వాటిని కాపాడాలని వాటి పూడికతీత పనులు చేపట్టాలని గతంలో ఏదైతే పూర్వపు నాళాలు ఎలా ఉండేదో అలాగే తీయాలని అట్టి సర్వే నెంబర్లు గుర్తించి సర్వేనెంబర్ 39 లో ఉన్న రొడ్డం పునర్నిర్మించి శాంతినగర్ ప్రజల శ్రీనగర్ కాలనీవాసుల కష్టాలను తొలగించాలని అధికారులు వెంటనే స్పందించి కబ్జాదారులపై చర్యలు తీసుకొని వెంటనే పనులు చేపట్టాలని గత కొద్ది రోజులుగా ఉద్యమం ఉదృతం అవుతున్న అధికారుల్లో చలనం రాక రాజకీయ నాయకుల పట్టింపు లేక ఇక్కడి ప్రజలను కేవలం ఓట్లు వేసి ఓటరుగానే గుర్తిస్తూ ఐదు సంవత్సరాలకొచ్చే ఓట్ల కోసం ఎదురుచూస్తారే తప్ప ప్రజల కష్టసుఖాలు పాలుపంచుకోరు స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ గారు చెరువు కాలువను తాత్కాలికంగా కచ్చా కాలువ కొద్ది రోజుల మందమే అని



తీపించి పరోక్షముంపుకు ఇక్కడి ప్రజలను గురిచేసి సమస్యను జటిలం చేసి కూర్చున్నారు ఇక్కడ ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ మౌనవ్రతం చేస్తూ ఇక్కడ ప్రజలు కష్టాల్లో ఉన్న యదేచ్ఛగా చెరువు నాళాలు కబ్జా గురి అవుతున్న రోడ్లకు అడ్డంగా భవనాలు నిర్మిస్తున్న ఇంకా అనేక అక్రమాలు జరుగుతున్న తమకేమి పట్టనట్టుగా కన్నులుండి చూడలేని కబోదిగా, చెవులు ఉండి వినలేని చెవిటి మేళంగా, నోరుండి మాట్లాడని మౌన ముషిగా కాలం వెల్లదిస్తూ ఉన్నది బిజెపి కూడా రోడ్లమీద దిష్టిబొమ్మలను కాలబెడుతూ కాలయాపన చేస్తూ ఇక్కడ ప్రజా సమస్యలే లేనట్టుగా ఒక్క బీజేపీ నాయకులే దేశభక్తులైనట్టుగా ఎన్నికల అప్పుడు వారే రామ భక్తులుగా ఈ దేశంలో అంద భక్తులుగా తయారై ప్రజా సమస్యలు ఎటు పోతే మాకేంది ఉనికి కోసం రోడ్లమీద బొమ్మలు కాలపెడుతూ కాలయాపన చేస్తూ ఉన్నారు ఇక్కడ అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్, బిజెపిలు ఇక్కడి ప్రజల సమస్యపై స్పందించాలని డిమాండ్ చేస్తూ త్వరలోనే కలెక్టర్ ముట్టడి కార్యాలయాన్ని చేపడతామని హెచ్చరించినారు ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు కొండా శ్యామ్,ఆకన సత్తయ్య,గుజ్జ దేవదాస్, పంతం సుజాత, తడిగొప్పుల వజ్రవ్వ, గడదాసు లతా, సోమిరెడ్డి సుజాత ఇంకా సుమారు వంద మంది మహిళలు పాల్గొన్నారు

పేదల జీవితాల్లో కొత్త వెలుగులు.. ప్రజాప్రభుత్వం "చేయూత"

-పేదల కళ్లలో ఆనందం.. ప్రజాప్రభుత్వ సంక్షేమం

-మెదక్ నియోజకవర్గంలో చేయూత పింఛన్ల పంపిణీ

-కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 18 నవంబర్





పేదల జీవితాల్లో కొత్త వెలుగులు.. నింపాలనే ఉద్దేశంతో ప్రజాప్రభుత్వం "చేయూత"పింఛన్ల కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమాలు మంగళవారం ఘనంగా జరిగాయి. మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు స్వయంగా పలు మండలాలు, గ్రామాలు, మెదక్ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని నూతనంగా మంజూరైన చేయూత పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.పేదల కళ్లలో ఆనందం.. చూడాలనే ఉద్దేశంతో ప్రజాప్రభుత్వ సంక్షేమం మెదక్ నియోజకవర్గంలో ఘనంగా చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పింఛన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా నిరుపేద కుటుంబాలకు ఆత్మగౌరవంతో జీవించేందుకు తోడ్పడే భరోసా అని పేర్కొన్నారు.

నార్సింగి మండలంలో పింఛన్ల పంపిణీ చేశారు.

నార్సింగి మండలంలోని నాలుగు గ్రామాలకు సంబంధించినలి 86 నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు రైతు వేదికలో ఎమ్మెల్యే పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేదలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తానని తెలిపారు.

లిరామాయంపేట పట్టణం, మండలంలో పింఛన్ల పంపిణీలి

రామాయంపేట పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో రామాయంపేట పట్టణం,142 మండల పరిధిలోని 323 నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధాప్యంలో కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా, పేదలకు నెలనెలా ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

లినిజాంపేట మండలంలో చేయూత పింఛన్లు పంపిణీలి

నిజాంపేట మండలానికి చెందిన 257 నూతన పింఛన్ లబ్ధిదారులకు రేణుక ఫంక్షన్ హాల్‌లో పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందించే చేయూత పింఛన్లు నిరుపేద కుటుంబాలకు ఎంతో ముఖ్యమైన ఆర్థిక ఆధారమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మరియు కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు సుధా స్కూల్లో ఉచిత కంటి పరీక్షలు



పాలకుర్తి నవంబర్ 17 (తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండల కేంద్రము లోని సుధా స్కూల్లో శరత్ మాక్సివిజన్ ఐ హాస్పిటల్ హనుమకొండ డాక్టర్ల ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నవంబర్ 18 బుధవారం రోజున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది కావున టీచర్స్, స్టూడెంట్స్, పేరెంట్స్ ఆధార్ కార్డు సెల్ నెంబర్ పట్టుకొని వచ్చి కంటి పరీక్షలు చేయించుకోగలరని సుధా టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ రాపాక విజయ్ కుమార్ తెలియజేశారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞాన వికాసం నవోదయ విద్యార్థుల ర్యాలీ



నిజాంసాగర్ (తెలంగాణ పత్రిక) నవంబర్ 17

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు 2026 నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు నవంబర్ 17న జవహర్ నవోదయ విద్యాలయం గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో గ్రంథాలయాల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జవహర్ నవోదయ విద్యాలయం నుంచి నిజాంసాగర్ వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొంటూ ర్యాలీ చేపట్టారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవచ్చని, గ్రంథాలయాలు విద్యార్థుల మేధో వికాసానికి ఎంతగానో దోహదపడతాయని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

రైతులు వ్యాపారవేత్తలుగా మారినప్పుడే గ్రామ అభివృద్ధి సాధ్యం: కొనగల రమేష్

పాలకుర్తి నవంబర్ 17(తెలంగాణ పత్రిక):





జనగామ జిల్లా పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామంలో జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు కొనగల రమేష్ పర్యటించారు. గ్రామస్థులు, రమేష్ కి డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. గ్రామంలోని జీవనోపాదులు ఉపాధి అవకాశాలపై మహిళలు, రైతులతో చర్చించారు. రైతులు తాము పండించిన పంటలను ప్రొడ్యూస్ చేసి వ్యాపారవేత్తలుగా మారినప్పుడే రైతులు బాగుపడతారని తెలిపారు.. గ్రామంలో సోలార్ మిర్చి ప్రాజెక్టు చేపడుతున్నట్లు వారు సమావేశంలో వివరించారు.కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర అధ్యక్షులు, కన్నారపు పరుశరాములు, నేషనల్ కో- కన్వీనర్లు అనంత రామ్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ అంగిరేకుల శ్రీకాంత్, జనగామ జిల్లా కన్వీనర్ గాదేపాక శ్రీనివాస్, కో- కన్వీనర్లు తోడేటి ఆంజనేయులు, ఎండి రబియా, సంస్థ, కార్యకర్తలు, పి సరూప, ఐత మల్లేష్, పోలేపాక బిక్షపతి ఆ గ్రామ సర్పంచ్, పోశాల వెంకన్న గౌడ్, పాలకవర్గం, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళలు, రైతులు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాప్రభుత్వ సంక్షేమం





- పింఛన్లను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు.

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట తెలంగాణ పత్రిక నవంబర్ 17

చిన్నశంకరంపేట: ప్రజాప్రభుత్వం "చేయూత"పింఛన్ల కార్యక్రమాన్ని స్థానిక రాదేశామ్ ఫంక్షన్ హాల్ లో పింఛన్ల పత్రాలను మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పంపిణీ చేశారు చిన్నశంకరంపేటలో అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు స్వయంగా పాల్గొని చేయూత పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహత్ రావు మాట్లాడుతూ, పేదలు వృద్ధులు వితంతువులు దివ్యాంగులు ఉంటది మహిళలకు హార్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్షమని తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు పింఛన్లను కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా నిరుపేద కుటుంబాలకు ఆత్మగౌరవంతో జీవించేందుకు తోడ్పడే భరోసాని పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరంలలో ఒక్కరికి పింఛన్ ఇచ్చిన దాక లేవని అన్నారు పింఛన్ పత్రాలు అందుకున్న వికలాంగులు వితంతులు మహిళలు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ను పూలమాలతో శాలువలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సర్పంచుల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ హలవత్ మోహన్ నాయక్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ రాజిరెడ్డి స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి నాయిని ప్రవీణ్ కుమార్, ,యాదవ రావు, శంబుని రాజకుమార్, తీగుళ్ల బిక్షపతి, (గుడ్డు) మన్నె బాలస్వామి పెద్ద అక్బర్. అశోక్. రాజాసింగ్, వడ్ల శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, ఎంపీడీవో దామోదర్ ఎంపీ ఓ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

ఏడుపాయలు --ఎర్రవల్లి పాదయాత్ర

-కంటారెడ్డి తిరుపతిరెడ్డి సంపూర్ణ సంఘీభావం.

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట తెలంగాణ పత్రిక నవంబర్ 17

ఏడుపాయల శ్రీ వనదుర్గ భవానీ అమ్మవారి ఆలయం నుంచి ఎర్రవల్లిలోని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నివాసం వరకు బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన పాదయాత్రకు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సంపూర్ణ సంఘీభావం తెలిపారు. తిరుపతి రెడ్డి మాజీ సర్పంచ్ కుమార్ గౌడు మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రి కావడమే లక్ష్యమని అమ్మవారికి పూజలు నిర్వహించి పాదయాత్ర చేపట్టారు శంకరంపేట మండలం గవ్వల చౌరస్తా వద్ద పాదయాత్ర బృందాన్ని కలిసి అభినందించారు ఈ కార్యక్రమంలో.కల్వకుంట సర్పంచ్ అందె.కొండల్ రెడ్డి, చిన్నశంకరంపేట మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్. తిగుల్ల స్వామి పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు టిఆర్ఎస్ కార్యకర్తలు పాదయాత్ర బృందానికి ఘన స్వాగతం పలికి, నాయకులను సన్మానించారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, రజక్‌పల్లి సర్పంచ్ కనకరాజు, బీఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకులు గంజి నవీన్ శ్రీనివాస్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మావురం రాజు, వార్డు సభ్యుడు పంపరి నాగేష్‌తో పాటు వివిధ మండలాలకు చెందిన నాయకులు వినయ్, ప్రవీణ్, సాయి, విల్సన్, సల్మాన్, అంతేలి నాగరాజు, కనుక రాజు, రమేష్, స్వామి, రాజు, శేఖర్, శ్రీకాంత్, నరేష్, లక్ష్మణ్, శంకరంపేట్ మండల సర్పంచ్ లు మాజీ సర్పంచ్ లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



టాక్లిలో గ్రామ ప్రజలకు చట్టాల పై అవగాహన

-జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో

పోతంగల్ తెలంగాణ పత్రిక నవంబర్ 17.

పోతంగల్ మండలంలోని టాక్లీ గ్రామంలో నిజామాబాద్ లీగల్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ ప్రజలకు చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా గ్రామ ప్రజల యొక్క సమస్యలను రాజీ పడదగిన సమస్యల పై వారికి మధ్యవర్తిత్వం ద్వారా కుటుంబ తగాదాలు, భూ సమస్యలు మొదలైన అంశాల పై రాజీమార్గమే రాజా మార్గము అను నినాదము ద్వారా ప్రతి ఇంటి సమస్యను పరిష్కరించి అందరూ ఆనందంగా ఉండాలి అని గ్రామపంచాయతీలో " లీగల్ ఎయిడ్ క్లినిక్ " న్యాయ సహాయ కేంద్రమును , జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అసిస్టెంట్స్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్స్ మరియు టాక్లీ గ్రామ సర్పంచ్ మగారి పద్మావతి సాయికిరణ్ ఆధ్వర్యంలో న్యాయ సహాయ కేంద్రమును నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సురేఖ జ్యోతి పాల్ గ్రామ కార్యదర్శి రాము అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిలింగ్ శుభం ప్రమోద్ నిజామాబాద్ డిఎల్ఎస్ఎ స్టాఫ్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నవారు :



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ఆపదలో ఉన్న నవీన్ కుటుంబానికి అండగా పద్మాదేవేందర్ రెడ్డి

-అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.5 వేల ఆర్థిక సహాయం.



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 18 నవంబర్

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందడంతో విషాదంలో ఉన్న కుటుంబానికి మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మాదేవేందర్ రెడ్డి అండగా నిలిచారు.హవేలి ఘనపూర్ మండలం రాజీపేట గ్రామానికి చెందిన పైతర నవీన్ సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పద్మాదేవేందర్ రెడ్డి నవీన్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంత్యక్రియల నిర్వహణకు ఆర్థిక ఇబ్బందులు కలగకుండా రూ.5,000లను తన వంతు సహాయంగా అందించారు. స్థానిక నాయకుల సాయగౌడ్ ద్వారా ఈ ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాకోబు, వార్డు సభ్యుడు స్వామి, నాయకులు ఆంజనేయులు, పాండురంగారావు, కిషన్ గౌడ్, అనూక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో ఇందిరమ్మ భీమా

-జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్

కామారెడ్డి ,నవంబర్17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం మరో చారిత్రాత్మక సంక్షేమ పథకం నవంబర్ 19 నాడు “ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం” ప్రవేశ పెట్టడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “ఇందిరమ్మ కుటుంబ బీమా” పథకం ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి 5 లక్షల ఆర్థిక భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రజా ప్రభుత్వ నిర్ణయం హర్షణీయమన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రజా పాలన సాగిస్తున్న ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా మరో కీలకమైన సంక్షేమ పథకాన్ని ప్రారంభించడమే దీనికి నిదర్శనమన్నారు.కుటుంబంలో అనుకోని కారణాల వల్ల సభ్యులు ఎవరైనా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా అండగా నిలవాలనే గొప్ప సంకల్పంతో కాంగ్రెస్ పాలనలో రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు చేయనున్నారన్నారు ఈ పథకం ద్వారా ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, ప్రతి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసాను కల్పించడం ప్రజా పాలన ప్రధాన లక్ష్యమన్నారు ఈ ప్రతిష్టాత్మక ఇందిరమ్మ భీమా సంక్షేమ పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామన్నారు ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకే అందిస్తూ సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతో పాటు ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా చేయుతనందిస్తూ కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తామన్నారు ఇందిరమ్మ భీమా సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు, మంత్రి వర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలు

-దివ్యాంగులకు వీల్ ఛైర్లు,వినికిడి యంత్రాలు పంపిణీ

హైదరాబాద్, నవంబర్ 17 (జూబ్లీ హిల్స్, తెలంగాణ పత్రిక):



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం శ్రీనగర్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డిగూడలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే దివ్యాంగులకు వీల్‌చైర్లు, వినికిడి లోపం ఉన్న వారికి వినికిడి యంత్రాలు, నడవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి వాకింగ్ స్టాండ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈఎంఆర్ఎస్ గాంధారి విద్యార్థుల ఘన విజయాలు

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విద్యార్థి, ఉపాధ్యాయ బృందం

కామారెడ్డి, నవంబర్ 17,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాఈఎంఆర్ఎస్ గాంధారి పాఠశాల విద్యార్థులు సాధించిన విశేష విజయాలు సంస్థకు గర్వకారణంగా నిలిచాయి. పాఠశాలకు చెందిన విద్యార్థి కె. నవీన్ నీట్-2026 పరీక్షలో అర్హత సాధించి ప్రభుత్వ వైద్య కళాశాల, సిద్ధిపేటలో ప్రవేశం పొందగా, ఎల్. సంతోష్ తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఈఎంఆర్ఎస్ సైన్స్ విభాగంలో టాపర్‌గా నిలిచి ప్రతిభ చాటుకున్నారు. వీరిద్దరూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసే అరుదైన అవకాశాన్ని కూడా దక్కించుకున్నారు. ఈ నేపథ్యంలో కె. నవీన్, డీసీఓ కామారెడ్డి శ్రీనివాస్ స్వామి, గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ అమర్ సింగ్, ఈఎంఆర్ఎస్ గాంధారి ప్రిన్సిపాల్ రవీంద్ర కుమార్, టీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు గోపాల్ మండల్, ఈఎంఆర్ఎస్ గాంధారి ఎస్ఎస్ఏ ఎం. రవి తదితరులు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి విద్యార్థుల విజయాలను వివరించారు. విద్యార్థుల ప్రతిభను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ, కె. నవీన్ నీట్‌లో అర్హత సాధించి ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రవేశం పొందడం ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే ఎల్. సంతోష్ రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం పాఠశాలకు గర్వకారణమని కొనియాడారు. గిరిజన విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సమగ్ర వికాసానికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని, అవసరమైన అన్ని విధాలుగా తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఈ విజయాలు వారి కృషి, పట్టుదలతో పాటు ఉపాధ్యాయుల నిరంతర మార్గదర్శకత్వం, పాఠశాల యాజమాన్యం సహకారం , జిల్లా అధికారుల ప్రోత్సాహానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఈ విజయాలు ఇతర గిరిజన విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పాఠశాల ప్రతినిధులు పేర్కొన్నారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు, సమగ్ర అభివృద్ధిని అందిస్తూ మరిన్ని విజయాలు సాధించే దిశగా ఈఎంఆర్ఎస్ గాంధారి నిరంతరం కృషి చేస్తోందనీ తెలిపారు.

రాజన్న ఆలయం ఎవరి జాగీరు కాదు.. కోట్లాది హిందువుల ఆరాధ్య దైవం!

-గర్భగుడిని ముట్టుకోమని చెప్పి.. ఇప్పుడు శిఖరాన్ని తొలగించే ప్రయత్నం ఎందుకు?

-ఆలయ అభివృద్ధి పనులపై పారదర్శకత ఏది?

-మీడియా, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఆలయంలోకి అనుమతి కల్పించాలి

-బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

వేములవాడ, నవంబర్, 17, తెలంగాణ పత్రిక.



దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పేరుతో జరుగుతున్న పనులు ఆలయ ప్రాచీన వైభవాన్ని, ఆగమ సంప్రదాయాలను, హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కొనసాగుతున్నాయని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో బిజెపి వేములవాడ పట్టణ అధ్యక్షులు శ్రీ రాపల్లి శ్రీధర్ ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. .గత ఏడాది కాలంగా వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో జరుగుతున్న పనుల విషయంలో భారతీయ జనతా పార్టీ ఎంతో సంయమనం పాటించిందని తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని అధికార పార్టీ చేసిన విజ్ఞప్తికి అనుగుణంగా బీజేపీ కూడా సహకరిస్తూ వచ్చిందని, అయితే అభివృద్ధి పేరుతో ఆలయ పవిత్రతకు, ప్రాచీన నిర్మాణాలకు నష్టం కలిగించే చర్యలు చోటుచేసుకుంటుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.గర్భగుడిని ముట్టుకోమని చెప్పి.. గర్భగుడి శిఖరాన్ని ఎందుకు తొలగిస్తున్నారు?. గతంలో ఆలయ అభివృద్ధి పనుల సందర్భంగా గర్భగుడిని ముట్టుకోబోమని, దాని ప్రాచీన నిర్మాణానికి ఎలాంటి నష్టం కలిగించబోమని స్పష్టంగా చెప్పిన అధికారులు ఇప్పుడు గర్భగుడి శిఖరాన్ని తొలగించే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని గోపి ప్రశ్నించారు. తాజాగా తమ దృష్టికి వచ్చిన ఫొటోల్లో గర్భగుడి శిఖరాన్ని తొలగిస్తున్నట్లు కనిపిస్తోందని, ఇది భక్తుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోందని అన్నారు.అసలు గర్భగుడి నిర్మాణాన్ని ముట్టుకోకూడదని చెప్పినప్పుడు దాని శిఖరాన్ని తొలగించాల్సిన అవసరం ఏమొచ్చింది? శిఖరాన్ని తొలగించడానికి ఎవరు అనుమతి ఇచ్చారు? ఈ నిర్ణయం తీసుకున్నది ఎవరు? ఆలయ ఆగమ సంప్రదాయాలను, ప్రాచీన నిర్మాణాల పరిరక్షణను పరిగణనలోకి తీసుకున్నారా? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.స్లాబ్ నిర్మాణం వల్ల గోపుర శిఖరం కనబడని పరిస్థితి ఎందుకు వచ్చింది?.ఆలయంలో చేపట్టిన స్లాబ్ నిర్మాణం వల్ల భక్తులు గోపుర శిఖరాన్ని దర్శించుకునే పరిస్థితి లేకుండా పోయిందని గోపి ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా చేపట్టిన నిర్మాణ పనుల్లో లోపాలు జరిగాయా? కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ఉందా? అధికారుల పర్యవేక్షణ లోపించిందా? అనే విషయాలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు.చేసిన తప్పిదాలను సరిదిద్దాల్సింది పోయి, వాటిని కప్పిపుచ్చుకునేందుకు శృంగేరి పీఠాధిపతుల పేరును ప్రస్తావించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. శృంగేరి పీఠం అనుమతి ఇచ్చిందని చెబుతున్న అధికారులు, అసలు ఏ పనులకు అనుమతి తీసుకున్నారు? గర్భగుడిని ముట్టుకోకుండా గోపుర శిఖరాన్ని తొలగించేందుకు అనుమతి ఇచ్చారా? పీఠం నుంచి లిఖితపూర్వక అనుమతి పొందారా? అనుమతి పత్రాలను ప్రజలకు ఎందుకు చూపించడం లేదు? అని నిలదీశారు.ఈ వ్యవహారంపై వాస్తవాలు తెలుసుకునేందుకు బీజేపీ నాయకులు స్వయంగా శృంగేరి వెళ్లి పీఠాధిపతులను కలిసి వివరాలు తెలుసుకుంటామని తెలిపారు. శృంగేరి పీఠాధిపతుల పేరును ఉపయోగించుకుని ఇక్కడ జరుగుతున్న తప్పిదాలకు వారిని బాధ్యులుగా చూపించే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. రాజన్న ఆలయం ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదు.. హిందూ సమాజం విశ్వాసానికి ప్రతీక. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ అధికారులు ఒక విషయం గుర్తుంచుకోవాలని గోపి అన్నారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం ఎవరి వ్యక్తిగత జాగీరు కాదు. అది కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం, పేదల పెన్నిధి, భక్తుల కొంగుబంగారం. ఆలయ అభివృద్ధి పేరుతో భక్తుల విశ్వాసాన్ని, ఆలయ ప్రాచీన వైభవాన్ని దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు.రాజన్న ఆలయ పవిత్రతకు భంగం కలిగించే నిర్ణయాలు తీసుకునే ముందు భక్తుల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారు లు, పాలకులపై ఉందని అన్నారు.ఆలయ అభివృద్ధి పనులపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి!.ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని గోపి పేర్కొన్నారు.1. రాజన్న ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్ని కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది?.2. మంజూరైన నిధుల్లో ఇప్పటివరకు ఎంత మొత్తం ఖర్చు చేశారు?.3. ఏయే పనులకు ఎంతెంత నిధులు కేటాయించారు?.4. పనుల నిర్మాణ బాధ్యతలు చేపటన కాంట్రాక్టర్ ఎవరు? పనుల పర్యవేక్షణ బాధ్యత ఎవరిది?.5. గర్భగుడి శిఖరాన్ని తొలగించాల్సిన అవసరం ఏమొచ్చింది? దీనికి అనుమతి ఇచ్చింది ఎవరు?.6. శృంగేరి పీఠం నుంచి ఏయే నిర్మాణ పనులకు అనుమతులు తీసుకున్నారు? వాటికి సంబం ధించిన పత్రాలను ఎందుకు బయటపెట్టడం లేదు?.7. ఆలయంలోని దక్షిణామూర్తి విగ్రహం, వెయ్యి స్తంభాల మండపం వంటి ప్రాచీన నిర్మాణాల ప్రస్తుత పరిస్థితి ఏమిటి?.8. ఆలయ అభివృద్ధి పనుల్లో ప్రాచీన కట్టడాల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?.9. అభివృద్ధి పనులు ఎప్పటికి పూర్తవుతాయి? ఆలయాన్ని భక్తులకు ఎప్పుడు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తారు?.10. పనులు పూర్తయ్యే వరకు భక్తులకు రాజన్న దర్శనం కల్పించేందుకు ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు?.ఈ ప్రశ్నలన్నింటికీ ప్రభుత్వం, ఆలయ అధికారులు ప్రజలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆలయ అభివృద్ధి పేరుతో జరుగుతున్న పనుల్లో పారదర్శకత ఉండాలని, ఖర్చు చేసిన నిధులు, చేపట్టిన పనుల వివరాలను బహిరంగపరచాలని కోరారు.మీడియా ప్రతినిధులకు, అన్ని రాజకీయ పార్టీలకు ఆలయంలోకి ప్రవేశం కల్పించాలి!వేములవాడ ఆలయంలో అసలు ఏం జరుగుతుందో తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందని గోపి అన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్, జిల్లా కలెక్టర్ కి బీజేపీ తరఫున విజ్ఞప్తి చేస్తూ.. పాత్రికేయ మిత్రులకు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఆలయంలోకి ప్రవేశం కల్పించాలని కోరారు.ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మీడియా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గర్భగుడి శిఖరం, దక్షిణామూర్తి విగ్రహం, వెయ్యి స్తంభాల మండపం తదితర ప్రాచీన నిర్మాణాల పరిస్థితిని అందరికీ చూపించాలని కోరారు.ఆలయంలో ఏం జరుగుతోంది? ఇప్పటివరకు ఎలాంటి మార్పులు చేశారు? ప్రాచీన నిర్మాణాలకు ఎలాంటి నష్టం జరిగింది? అనే విషయాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. అభివృద్ధి పనులపై ప్రశ్నలు అడిగితే అనుమతులు నిరాకరించడం, నాయకులను అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. బీజేపీ నాయకుల అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు!.ఆలయంలో జరుగుతున్న పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, గర్భగుడి శిఖరాన్ని తొలగి ంచే ప్రయత్నాలను అడ్డుకోవాలనే ఉద్దేశంతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ప్రయత్ని స్తే పోలీసులు వారిని అరెస్టు చేయడం దురదృ ష్టకరమని గోపి విమర్శించారు. ఆలయ పరిరక్షణ కోసం ప్రశ్నిం చడం నేరమా? భక్తుల మనోభా వాలను కాపాడాలని కోరడం తప్పా? ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించాల నుకోవడం తప్పా? అని ప్రశ్నించారు. అధికారులు తక్షణమే స్పందించి మీడియా ప్రతినిధులకు, రాజకీయ పార్టీల నాయకులకు ఆలయంలోకి ప్రవేశం కల్పిం చాలని డిమాండ్ చేశారు. ఈ అవ కాశం కల్పించే వరకు భారతీయ జనతా పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని, అవసరమైతే ప్రతి రోజూ ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన కార్యక్రమాలు చేపట్టి ఆలయంలో జరుగుతున్న పనులపై పర్యవేక్షణకు అనుమతి కోరుతామని స్పష్టం చేశా రు .రాజన్న ఆలయ అభివృద్ధికి బీజేపీ వ్యతిరేకం కాదని, కానీ అభివృద్ధి పేరుతో ఆలయ ప్రాచీన వైభవాన్ని, ఆగమ సంప్రదాయాలను, శిల్పకళా వారసత్వాన్ని దెబ్బతీ యడాన్ని మాత్రం సహించబోమని స్పష్టం చేశారు. రాజన్న ఆలయ పరిరక్షణే మా లక్ష్యం.. హిందువుల మనోభావా లను దెబ్బతీస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదు! అని రెడ్డబోయిన గోపి హెచ్చరించారు.ఈ సమావేశంలో పాల్గొన్నవారు: బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సిరికొండ శ్రీనివాస్, పొన్నాల తిరుపతిరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రెగుల సంతోష్ బాబు, పట్టణ కౌన్సిలర్లు వంగల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షులు షేక్ సాబీర్, రుద్రంగి మండల అధ్యక్షులు కర్ణబత్తుల వేణుగోపాల్, చందుర్తి మండల అధ్యక్షులు మోకిలే విజయేందర్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు వంతడుపుల సుధాకర్, మల్లారం తిరుపతి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సందేవేని రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి, బీజేపీ నాయకులు రెగుల రాజ్ కుమార్, రెగుల శ్రీకాంత్, మామిండ్ల లక్ష్మీరాజకుమార్, మంద రాజేందర్, పిన్నింటి హనుమాన్లు, బిల్లా కృష్ణ, గుడిసె మనోజ్ కుమార్, లాలా శేఖర్, ముదాం శంకర్, తోట శేఖర్, చేపూరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

వంద శాతం అక్షరాస్యతే లక్ష్యం.. షాబాద్‌లో ఐదు రోజుల్లో ఇంటింటి సర్వే

-రాష్ట్రంలోనే తొలి సంపూర్ణ అక్షరాస్య మండలంగా తీర్చిదిద్దాలి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక)

రాష్ట్రంలోనే మొట్టమొదటి 100 శాతం అక్షరాస్య మండలంగా షాబాద్‌ను తీర్చిదిద్దేందుకు అధికార యంత్రాంగం సమాయత్తం కావాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు. 'ఉల్లాస్ -- నవ భారత్ సాక్షరతా కార్యక్రమం' కింద మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఐదు రోజుల్లోగా ఇంటింటి సర్వేను పూర్తి చేయాలని మండల స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టం చేశారు.

15,507 కుటుంబాలపై ప్రత్యేక దృష్టి

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే గణాంకాల ప్రకారం షాబాద్ మండలంలోని 41 గ్రామ పంచాయతీల పరిధిలో 15,507 కుటుంబాలు ఉన్నాయని కలెక్టర్ వివరించారు. ఈ కుటుంబాలను అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) గ్రామ సంఘ సహాయకులు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు సమానంగా కేటాయించాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి నిరక్షరాస్యుల వివరాలను పక్కాగా సేకరించాలని ఆదేశించారు.

ఉల్లాస్ యాప్‌లో నమోదు తప్పనిసరి

సర్వేలో భాగంగా 15 ఏళ్లు నిండిన ప్రతి నిరక్షరాస్యుడిని గుర్తించి వయోజన విద్యాశాఖ అందించే నిర్ణీత నమూనా పత్రంలో వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా 15 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న నిరక్షరాస్యులందరినీ గుర్తించి 'ఉల్లాస్' యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. సర్వేకు కావాల్సిన నమూనా పత్రాలు, శిక్షణ, సాంకేతిక సహకారాన్ని జిల్లా వయోజన విద్యా ఉప సంచాలకులు శ్రీమతి కె. అనిత అందిస్తారని తెలిపారు.

సమన్వయంతో పనిచేయాలి

ఈ సర్వే ప్రక్రియకు షాబాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) మండల స్థాయి పూర్తి బాధ్యులుగా వ్యవహరిస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు. మండల రెవెన్యూ అధికారి, మండల విద్యాశాఖ అధికారి, శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సహాయ ప్రాజెక్టు మేనేజర్,



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సహాయ ప్రాజెక్టు అధికారి తమ పరిధిలోని సిబ్బందిని వెంటనే కేటాయించి సమన్వయంతో గడువులోగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే ముగిసిన వెంటనే గ్రామాల్లో అక్షర కేంద్రాలు ఏర్పాటు చేసి, స్వచ్ఛంద సేవకులు, కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత నిధుల సహకారంతో బోధనా తరగతులు ప్రారంభించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి







-అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా పరిహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

-పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి.

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్య చందన.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 17

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం విజయవంతానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అధికారులను ఆదేశించారు. పథకం అమలులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అర్హులైన కుటుంబాల వివరాలను ఖచ్చితంగా సేకరించి నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లకు మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నాగలక్ష్మి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జె. సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ, కుటుంబానికి ప్రధాన జీవనాధారంగా ఉన్న సంపాదనపరుడు అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా రూ.5 లక్షల జీవిత బీమా పరిహారం అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పథక మార్గదర్శకాల ప్రకారం అర్హులైన కుటుంబాలను గుర్తించి నమోదు చేయాలని, కులం, ఆదాయం, ఏపీఎల్, బీపీఎల్ వంటి అంశాలతో సంబంధం లేకుండా నిర్దేశించిన అర్హతల ఆధారంగా లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. బీమా పొందే వ్యక్తి వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకొని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని అన్నారు. అర్హులైన కుటుంబాల వివరాలను నిర్దేశించిన విధానంలో సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, కుటుంబ సభ్యులు, నామినీల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. నామినీ మైనర్ అయితే సంరక్షకుడి వివరాలను కూడా తప్పనిసరిగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. దరఖాస్తులో పొందుపరిచిన వివరాలను బీమాదారుడికి చదివి వినిపించి, సరిచూసిన అనంతరం ఆయన సంతకం తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో నిర్వహించే శిబిరాల్లో కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇంటర్నెట్ సదుపాయాలతో పాటు టెంట్లు, కుర్చీలు, తాగునీరు, మైక్ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. దరఖాస్తుదారులకు సహాయం అందించేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడంతో పాటు డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మార్గనిర్దేశం చేసే సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణీ మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ఆధారంగా అందుబాటులో ఉన్న ప్రీ-ఫిల్డ్ డేటాను ఉపయోగించుకొని దరఖాస్తులు నింపాలని, రేషన్ కార్డులు లేని కుటుంబాల వివరాలను ప్రత్యేక ఖాళీ దరఖాస్తుల ద్వారా సేకరించాలని తెలిపారు. ప్రతి వివరాన్ని జాగ్రత్తగా పరిశీలించి నమోదు చేయాలని, శిక్షణలో అందించిన సూచనలు, సాంకేతిక అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ-డీఎం సైదేశ్వరరావు సమావేశంలో ఆన్‌లైన్ దరఖాస్తు నమోదు ప్రక్రియను ప్రత్యక్షంగా చేసి చూపించారు. నమూనా దరఖాస్తును నింపుతూ ప్రీ-ఫిల్డ్ డేటా పరిశీలన, బీమాదారుడు, నామినీల వివరాల నమోదు విధానాన్ని వివరించారు. దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. నమోదైన దరఖాస్తులను స్కాన్ చేసి సంబంధిత బీమా సంస్థకు పంపించాలని, అసలు దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో భద్రపరచాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, జిల్లా వ్యాప్తంగా ఉన్న పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

నేడు ప్రకృతి వైద్య దినోత్సవం లెక్చరర్ ఉమాశేషారావు



కామారెడ్డి, నవంబర్ 17,(తెలంగాణ పత్రికజిల్లా ప్రతినిది)

వంటిల్లే ఒక వైద్యశాల,పోపుల పెట్టెలోఉండేపసుపు, కారం,ధనియాలు, జీలుకర, పొడి, ధనియాలు,బెల్లం ,మిరప గింజలు ఇలా ప్రతిధి ఒక వ్యాధికి పని చేస్తుంది.ఆధునిక కాలం లో చెపుతున్న సన్ బాత్,బంక మట్టి పూసుకుని స్నానము చెయ్యడం ,నదిస్నానం,ఉదయం గోరెచ్చని నీళ్లు తాగడం ఇవ్వన్నీ ప్రకృతి తో ముడి పడి దీర్ఘకాల వ్యాధులుసైతంతక్కు వ అవుతాయి.అల్లోపతిలో సేడ్ఎఫెక్ట్స్ఉంటాయి ,ఆధునిక పోకడలతో ప్రకృతికి భిన్నం గా జీవన విధానం ఉండడం తో మనం రోగాలు తెచ్చుకొని అప్పుల పాలు అవుతున్నాం మరి మనకు



అందుబాటులో ఉండే ప్రకృతి వైద్యం పై నిర్ల క్ష్యం వీడాలిప్రకృతి వైద్యంతో ఆరోగ్యకరమైనజీవనంసాధ్యంచప్రకృతితో మమేకమై ఆరోగ్యక రమైన జీవితాన్ని గడపాలనే సందేశాన్నిప్రజలకుఅందించడ మే జాతీయ ప్రకృతి వైద్యదినో త్సవం ముఖ్య ఉద్దేశం. ప్రతి సంవత్సరం నవంబర్ 18న భారతదేశంలో జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవాన్ని నిర్వహి స్తారు. ప్రకృతి వైద్యం ప్రాము ఖ్యతను ప్రజలకు తెలియజే యడంతో పాటు ఆరోగ్య పరి రక్షణపై అవగాహన కల్పించేం దుకు ఈ రోజును జరుపుకుం టారు.ప్రకృతి వైద్యం అనేది సహజమైన జీవన విధానా లకు ప్రాధాన్యతనిచ్చే ఆరోగ్య విధానం. సమతుల్య ఆహారం, స్వచ్ఛమైన నీరు, తగినంత నిద్ర, యోగా, వ్యాయామం, ధ్యానం, ప్రకృతితోఅనుబంధం వంటి అంశాలుఆరో గ్యకరమైన జీవనానికి దోహదపడతాయి. ఆధునిక జీవనశైలిలో పెరుగు తున్న ఒత్తిడి, ఆహారపు అల వాట్లలో మార్పులు, శారీరక శ్రమ తగ్గడం వంటి సమస్యల నేపథ్యంలో ప్రకృతి వైద్యంపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది.

భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాగ్ మోహన్ సింగ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక)

బిజెపి మైనార్టీ మోర్చా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు జాగ్ మోహన్ సింగ్, భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ ఏర్పడుతుందని ప్రజలు గత బిఆర్ఎస్ పార్టీని ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదని ఇప్పటినుండి భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా యువ నాయకులు కష్టపడి పనిచేసి రాబోయే కామారెడ్డి జిల్లాలో నాలుగు అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రాజ్ నీస్, హరి ప్రతాప్ సింగ్, మైనార్టీ మోర్చా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు వసీం అక్రమ్, మాజీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ నేహాల్ జిల్లా జనరల్ సెక్రెటరీ రాజాసింగ్, ఉపాధ్యక్షులు నహీముద్దీన్ యూసుఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జన్మదినం.. ఆశీర్వచనాలు అందించిన వెంగళరావునగర్ జీటీఎస్ ఆలయ అర్చకులు



హైదరాబాద్, నవంబర్ 17 (జూబ్లీ హిల్స్, తెలంగాణ పత్రిక):

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని వెంగళరావునగర్ జీటీఎస్ ఆలయ అర్చకులు ఎమ్మెల్యే స్వగృహానికి విచ్చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

రాబో అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అవుతుంది

-జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం చిన్నరాజు



కామారెడ్డి ,నవంబర్ 17 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాగ్ మోహన్ సింగ్ కామారెడ్డి జిల్లా బిజెపి మైనార్టీ మోర్చా కార్యవర్గ సమావేశానికి మంగళవారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు జాగ్ మోహన్ సింగ్, భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ ఏర్పడుతుందని ప్రజలు గత బిఆర్ఎస్ పార్టీని ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదని ఇప్పటినుండి భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా యువ నాయకులు కష్టపడి పనిచేసి రాబోయే కామారెడ్డి జిల్లాలో నాలుగు అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రాజ్ నీస్, హరి ప్రతాప్ సింగ్, మైనార్టీ మోర్చా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు వసీం అక్రమ్, మాజీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ నేహాల్ జిల్లా జనరల్ సెక్రెటరీ రాజాసింగ్, ఉపాధ్యక్షులు నహీముద్దీన్ యూసుఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక

తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో నీటి సమస్య పరిష్కారానికి ముందడుగు

కామారెడ్డి, నవంబర్ 17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం జంగంపల్లి వద్ద గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో నీటి సమస్య తీర్చడానికిబోరు బావి తవ్వకానికి భూమి పూజ చేసిన ఎస్సార్ ఫౌండేషన్ అధినేత తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి అలాగే విద్యార్థులకు క్రికెట్ కిట్ లు అందించారు. కామారెడ్డి జిల్లాభిక్కనూర్ మండలం బేసిక్ వద్దగల తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న నీటి సమస్య పరిష్కారానికి ఎస్సార్ ఫౌండేషన్ అధినేత తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ముందుకు వచ్చారు. గతంలోనే బోరు బావి ఏర్పాటుకు ఆయన హామీ ఇచ్చారు.అది నేడు కార్యరూపం దాల్చింది. ఈ సందర్భంగా ఈరోజు మహిళా వసతి గృహ భవనం ,బాలుర వసతి గృహం లలో బోరు బావి తవ్వించనున్న ప్రదేశాలలో ఆయన భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అనుకూలంగా ఉందని అన్నారు. ఏ తరగతి మనిషి అయినా వారి స్థాయిని నిర్ణయించేది తరగతి గది మాత్రమే అని అన్నారు. అందుకే విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. స్థానికుడిగా క్యాంపస్ అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల నీటి సమస్య పరిష్కారానికి ముందుకొచ్చి బోరు బావి ఏర్పాటు చేయిస్తున్న తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డికి ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ తో పాటు యూనివర్సిటీ వర్గాలు కృతజ్ఞతలు తెలియజేశాయి. అలాగే విద్యార్థులు అడిగిన వెంటనే యుద్ధప్రాతిపదికన ఎస్సార్ ఫౌండేషన్ తరపున క్రికెట్ కిట్ లను కూడా అందజేశారు. ఇందుకు విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. రాజేశ్వరి, హాస్టల్ వార్డెన్ లు డా. యాలాద్రి, డా. జి. సునీత, ఏపీ ఆర్ ఓడా. సరిత పిట్ల, ఎన్ ఎస్ ఎస్ అధికారులు డా. సబిత, డా. ఎ. నారాయణ, అధ్యాపకులు డా. అంజయ్య బందేల, డా. మోహన్ బాబు, డా. ప్రతిజ్ఞ, డా. హరిత,డా.నాగరాజు, డా. రమాదేవి, దిలీప్, డా. ఇంద్రకరణ్, శ్రీకాంత్ గౌడ్, డా. కనకయ్య, డా. అఫ్రీన్, డా. వెంకటరెడ్డి, విజయ్, డా. సునీల్ , డా.సంతోష్ గౌడ్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

-మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి



భీమారం, నవంబర్ 17, తెలంగాణ పత్రిక:

భీమారం మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్ ఎస్ ఈ ఐ టి గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ తరఫున 14 రోజుల ఉచిత జ్యూట్ బ్యాగ్స్ ట్రైనింగ్ సెంటర్ ని మంగళవారం రోజున రాష్ట్ర మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... జ్యూట్ బ్యాగ్స్ ట్రైనింగ్ నేటికీ 8 రోజుల శిక్షణ కాలంలో మహిళలందరూ నేర్చుకొని తయారు చేసిన జూట్ బాగులను చూసి అన్ని మంచి మోడల్ బ్యాగులను తయారు చేశారని కొనియాడారు. అదేవిధంగా ఈ జూట్ బ్యాగులను అధికంగా వాడకంలో తేవాలని తద్వారా ప్లాస్టిక్ వినియోగం తగ్గుతుందని ఆయన తెలిపారు. ఈ జ్యూట్ బాగ్స్ ట్రైనింగ్ సెంటర్ నీ భీమారం లో ఏర్పాటు కు కృషి చేసి మహిళలను ప్రోత్సహించిన భీమారం సర్పంచ్ సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నం చందు ని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా వారిని ఉచిత భోజనం పేట్టి ట్రైనింగ్ పెట్టించినందుకు వాళ్లను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్ డి ఎం తిరుపతి, ఆర్ ఎస్ ఈ టి ఐ డైరెక్టర్ ఆశిష్ వాగ్రే రమాదేవి, ఉపసర్పంచ్ సత్తమ్మ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోడేటి రవి, ఎస్సీ సెల్ భీమారం మండల అధ్యక్షులు ప్రకాష్, మాజీ జశీఅవషిఅస్త్ర జరుపుల రాజ్ కుమార్ నాయక్, వార్డు సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



హత్య కేసులో పరారీలో ఉన్న నిందితుడి అరెస్ట్

-నిందితుడికి 15 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన గౌరవ న్యాయస్థానం.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 17



దుమ్ముగూడెం మండలం చినబండిరేవు గ్రామానికి చెందిన మేకల తాతయ్య (84) హత్య కేసులో ఘటన జరిగినప్పటి నుంచి పరారీలో ఉన్న నిందితుడు మేకల ధనుంజయ్ (45)ను దుమ్ముగూడెం పోలీసులు పర్ణశాలలో అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, భూమి వాటాకు సంబంధించిన డబ్బుల విషయంలో తండ్రితో నెలకొన్న వివాదం నేపథ్యంలో 02.11.2026న రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో ధనుంజయ్ తన తండ్రి తలపై ఇనుప రాడ్డుతో కొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన తాతయ్యకు తొలుత భద్రాచలంలో చికిత్స అందించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 10.11.2026న సాయంత్రం 03:56 గంటలకు ఆయన మృతి చెందారు. ఈ ఘటనపై మృతుడి పెద్ద కుమారుడు మేకల వీరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు 10.11.2026న రాత్రి దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 110/2026, సెక్షన్ 103(1) బీఎన్ఎస్ కింద హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో కేసులో పరారీలో ఉన్న నిందితుడిని పోలీసులు పర్ణశాలలో అరెస్ట్ చేసి, భద్రాచలంలోని గౌరవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. నిందితుడికి గౌరవ న్యాయస్థానం 15 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు

-జిల్లాలోని ప్రతి అర్హ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా వర్తించేలా చర్యలు

-గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాల నిర్వహణ

-ఈ నెల 19 నుంచి డిసెంబర్ 18 వరకు నాలుగు వారాల పాటు నమోదు ప్రక్రియ

-అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 18 నవంబర్



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించి, ఎవరూ మిగిలిపోకుండా బీమా నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని లిఅదనపు కలెక్టర్ నాగేష్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని పగడ్బందీగా అమలు చేయడానికి ఎంపీడీవో కార్యాలయ టెక్నికల్ సిబ్బంది కి ఆన్లైన్ ఎంట్రీస్ ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సుదీర్ఘంగా వివరించారు ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ జీవిత బీమా ఆన్లైన్ దరఖాస్తు నమోదును క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించనున్నట్లు వెల్లడించారు. ప్రతి కుటుంబం నుంచి 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసు కలిగిన ఒకరికి మాత్రమే బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు. ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీ ఆధారంగా అర్హత నిర్ణయించనున్నట్లు తెలిపారు. 1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించిన వారు ఈ పథకానికి అర్హులని వివరించారు. ఈ నెల 19వ తేదీ నుంచి డిసెంబర్ 18వ తేదీ వరకు ఈనాలుగు వారాల పాటు గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి, నమోదు ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జిల్లా స్థాయి అధికారులుగా పర్యవేక్షిస్తారన్నారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌లో 9490389880 హెల్ప్‌లైన్‌తో కూడిన పర్యవేక్షణ కేంద్రం పనిచేస్తుందని తెలిపారు. జిల్లాలోని 21 మండలాల పరిధిలో ఉన్న 490 గ్రామ పంచాయతీలతో పాటు మెదక్, రామాయంపేట , నర్సాపూర్, తూప్రాన్ మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి వార్డులో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు, ఆదివారాలతో సహా శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డు నంబరునే దరఖాస్తు నంబరుగా పరిగణిస్తారన్నారు. రేషన్ కార్డు లేని కుటుంబాలకు ప్రభుత్వం నిర్దేశించిన కోడ్ ఆధారంగా ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయించి నమోదు చేయనున్నారన్నారు.రేషన్ కార్డులో ఈ-కేవైసీ పెండింగ్‌లో ఉన్న కుటుంబాలు సంబంధిత రేషన్ షాపులో ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. శిబిరానికి బీమా పొందే వ్యక్తి స్వయంగా హాజరై తన వివరాలు, నామినీల వివరాలు అందించి, దరఖాస్తుపై సంతకం చేయడం తప్పనిసరి అని వివరించారు. ఇతరుల ద్వారా తీసుకొచ్చిన (లేదా) వేరే చోట సంతకం చేసిన దరఖాస్తులను స్వీకరించరాదని స్పష్టం చేశారు. బీమా పొందే వ్యక్తి ఆధార్ కార్డు ప్రతితో పాటు మొబైల్ నంబర్ అందించాలన్నారు. కుటుంబ సభ్యుల్లో ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా పేర్కొంటే, ప్రతి ఒక్కరికి కేటాయించే వాటాను స్పష్టంగా నమోదు చేయాలన్నారు. నామినీ వివరాలు, వాటాల వివరాలను దరఖాస్తుపై సంతకం తీసుకునే ముందు చదివి వివరించడం జరుగుతుందని తెలిపారు.రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేరు లేకపోతే, బీమా పొందే వ్యక్తి సంతకంతో ఆ వివరాలను దరఖాస్తులో నమోదు చేసుకోవచ్చన్నారు. పంచాయతీ కార్యదర్శి (లేదా) వార్డు అధికారి ధ్రువీకరించాలన్నారు. ఎంపీడీఓ (లేదా) మున్సిపల్ కమిషనర్ మాత్రమే తుది ధ్రువీకరణ చేయడం జరుగుతుందన్నారు. కుటుంబ వివరాలు అందుబాటులో లేకపోయినా, సవరణలు అవసరమైనా సంబంధిత వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, సమస్య పరిష్కారమయ్యే వరకు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. అనారోగ్యం (లేదా) ఇతర కారణాలతో శిబిరానికి రాలేని స్థితిలో ఉన్న బీమా పొందే వ్యక్తుల వివరాలను నమోదు చేసి, తదుపరి చర్యల కోసం ఉన్నతాధికారులకు నివేదించాలన్నారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 5 వరకు మొదటి విడత శిబిరాలు నిర్వహించి, ప్రతి కుటుంబాన్ని సంప్రదించడం జరుగుతుందని, డిసెంబర్ 6 నుంచి 15 వరకు రెండో విడతలో శిబిరాలకు హాజరు కాని కుటుంబాలు, తండాలు, పెండింగ్‌లో ఉన్న సవరణలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, డిసెంబర్ 16 నుంచి 18 వరకు నమోదు వివరాల పరిశీలన, డూప్లికేట్ నమోదుల తొలగింపు, రికార్డుల భద్రపరిచే ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలును అత్యంత ప్రాధాన్యతతో చేపట్టడం జరుగుతుందని, ప్రతి అర్హ కుటుంబానికి పథకం ప్రయోజనం అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

పేద కుటుంబాలకు ప్రభుత్వమే ఆర్థిక భరోసా ఎమ్మెల్యే కాలే యాదయ్య



-శంకర్‌పల్లిలో చేయూత పింఛన్లు, సీఎం సహాయనిధి చెక్కుల అందజేత..

ఇస్తేమాలో కలెక్టర్‌తో కలిసి హాజరు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక)

ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. మంగళవారం శంకర్‌పల్లి పట్టణంలోని మనీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శంకర్‌పల్లి మండలం, మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు నూతన 'చేయూత' పింఛన్ల మంజూరు పత్రాలను ఆయన అందజేశారు.

రూ.15.72 లక్షల చెక్కుల పంపిణీ

ఇదే వేదికపై ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 53 మంది బాధిత కుటుంబాలకు మంజూరైన రూ.15,72,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.



అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను చేరవేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత అండగా నిలుస్తోందని కాలే యాదయ్య పేర్కొన్నారు.

ఇస్తేమా కార్యక్రమంలో ప్రత్యేక ప్రార్థనలు

అనంతరం శంకర్‌పల్లి పట్టణంలో ముస్లిం సోదరుల కోసం ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇస్తేమా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్, తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలల ఉపాధ్యక్షులు ఫహీం ఖురేషీలతో కలిసి హాజరై మత పెద్దలు, ముస్లిం సోదరులను కలిశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026 ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి ,నవంబర్ 17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026పై కామారెడ్డి జిల్లాలో విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026 ప్రచార పోస్టర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ క్రీడా పోటీల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తూ, విద్యార్థులు యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, ఎల్లారెడ్డి ఆర్ డి ఓ ప్రభాకర్ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్ జిల్లా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి సౌజన్య, జిల్లా తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దీక్షా దివాస్‌ను విజయవంతం చేయండి. నవంబర్ 29 న







-రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి భారీగా తరలిరావాలి
-తెలంగాణ భవన్ లో బిఆర్ఎన్ పార్టీ
సిరిసిల్ల నియోజకవర్గ
-స్థాయి సమావేశం జరిగింది.

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 17:

ఈ నేపథ్యంలో దీక్షా దివాస్ ను విజయవంతం చేయండి నవంబరు 29 న ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మాజీ మంత్రివర్యులు ఎల్ రమణ కొండూరి రవీందర్ రావు. జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య మాట్లాడుతూ.. ఈనెల 29న కరీంనగర్ లో జరిగే దీక్ష దివాస్ కార్యక్రమానికి సిరిసిల్ల నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తెలంగాణ వాదులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తుల ఉమా,గూడూరి ప్రవీణ్, న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి జిందం చక్రపాణి గుజ్జుల రాజిరెడ్డి పాప వెంకట్ స్వామి గౌడ్ బొంపల్లి సురేందర్రావు గజబింకార్ రాజన్న వర్ష కృష్ణారి మున్సిపల్ కౌన్సిలర్లు సెస్ డైరెక్టర్లు ఫ్యాక్స్ చైర్మన్లు, సర్పంచులు మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు మాజీ కౌన్సిలర్లు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గంజాయి సేవించిన ముగ్గురికి వైద్య పరీక్షల్లో పాజిటివ్ డీ-అడిక్షన్ కేంద్రానికి తరలింపు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 17

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి ఇతర మత్తు పదార్థాల వినియోగంపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు చేపడుతున్నారు. ఇల్లందు డీఎస్పీ యు వెంకన్నబాబు మార్గనిర్దేశం లొ ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని వైద్య పరీక్షలు నిర్వహించగా, ముగ్గురికీ గంజాయి సేవించినట్లు పరీక్షల్లో నిర్ధారణ అయింది. వైద్య పరీక్షల నివేదికల ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యల్లో భాగంగా ముగ్గురినీ ఇల్లందు మెజిస్ట్రేట్ కోర్టు ముందు హాజరుపరిచారు.



అనంతరం వారిని భద్రాచలంలోని డీ-అడిక్షన్ కేంద్రానికి తరలించారు. ఈ సందర్భంగా ఇల్లందు సీఐ సురేష్ మాట్లాడుతూ, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల వ్యక్తుల ఆరోగ్యం, భవిష్యత్తు, కుటుంబ జీవితం తీవ్రంగా ప్రభావిత మవుతాయని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా సమాజ భద్రతకు కూడా ముప్పుగా పరిణమిస్తుందని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్య, ఉపాధి, ఉన్నత లక్ష్యాలపై దృష్టి సారించాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగానికి పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు బానిసైన వారు స్వచ్ఛందంగా డీ-అడిక్షన్ కేంద్రాల సేవలను వినియోగించుకుని వ్యసనాల నుంచి బయటపడాలని పోలీసులు సూచించారు. కార్యక్రమం లొ ఎస్సైలు ఉమ, పి ఎస్ పాణి మరియు సిబ్బంది లాల్ సింగ్,రవి, బాలు ప్రవీణ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ పెన్షన్లు అందించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం

-నూతన 'చేయూత' పింఛన్ల పంపిణీ..
-ఓదెల మండలంలో 664 నూతన పింఛన్లు మంజూరు..
-43 కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ..
కార్యక్రమంలో ప్రభుత్వ విప్. ఎమ్మెల్యే విజయ రమణారావు

ఓదెల/ నవంబర్ 17 (తెలంగాణ పత్రి

అర్హులందరికీ పెన్షన్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే విజయ రమణారావు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని పొత్కపెల్లి లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో నూతన పెన్షన్ పత్రాలను మరియు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ అర్హులందరికీ పెన్షన్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నూతన చేయూత పింఛన్లు పంపిణీ 664 లబ్ధిదారులకు అందించడం జరిగిందని అదేవిధంగా 43 కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చెక్కులను వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు అందుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు అదేవిధంగా ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి. అనేక నిధులు చేకూరడం జరిగిందని. నవంబర్ 19న ఇందిరా గాంధీ జయంతిన లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ.. కావడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా

త్వరలో వృద్ధుల పింఛన్ ను సైతం అందిస్తాం..
అని పేర్కొన్నారు

అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు 43 చెందిన లబ్ధిదారులకు రూ. 43,04,988 విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగిందని.. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలు, మహిళలు, చేనేత-గీత తదితర వృత్తిదారుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గతంలో పింఛన్ల కోసం ఏళ్ల తరబడి నిరీక్షించి ఇబ్బందులు పడ్డ అక్కాచెల్లెళ్లకు, సోదరులకు ఈరోజు ఊరట కలిగిస్తూ మండల వ్యాప్తంగా మొత్తం 664 మందికి నూతన పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మండలంలో 664 లబ్ధిదారులు 144 వికలాంగులు, 55 ఒంటరి మహిళలు, 125 మంది గీతా కార్మికులు, 331 వితంతువులు, 09 చేనేత లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. లబ్ధిదారులు ఎంపికలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం





సమర్థవంతంగా పనిచేసి అర్హులైన పేదలందరికీ న్యాయం చేయగలిగామని సంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ కారణాల చేత తిరస్కరణకు గురైన వారికి త్వరలోనే అందులో అర్హులైన వారిని గుర్తించి అందిస్తామన్నారు. చిన్న చిన్న సాంకేతిక కారణాలతో పింఛన్లు రాకుండా పోయాయని, అటువంటి వారు ఏమాత్రం ఆందోళన చెందవద్దని కోరారు. "మీ బిడ్డగా, మీ ఎమ్మెల్యేగా 100% పరిశీలన చేసి, రీ-సర్వే ద్వారా ఆ లోపాలను సరిదిద్ది భవిష్యత్తులో పింఛన్ ఇప్పించే పూర్తి బాధ్యత నాదే" అని పునరుద్ఘాటించారు. గతంలో 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న వారు ఏమాత్రం పెన్షన్లు అందించిన దాఖలాలు లేవని వివరించారు. తాను ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గంలో పాటు మరో నాలుగు నియోజకవర్గాలకు సాగునీరు అందించేలా ముఖ్యమంత్రితో మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ తో కలిసి నీరందించానని పంటలు ఎండిపోకుండా కాపాడాలని వివరించారు. కొందరు కావాలని ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కరువు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని అలాంటి వారి మాటలు నమ్మవద్దని వివరించారు. విద్యుత్ సంక్షోభం ఎక్కడ లేదని ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిరంతరాయంగా విద్యుత్ అందించే బాధ్యత తమదేనని తెలిపారు. గత పాలకులు ఎక్కడ ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని తాము అధికారంలోకి రాగానే 5 లక్షల రూపాయలతో నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మాణం చేసి అందించామని వివరించారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్క అర్హులకి ఇందిరమ్మ గృహాలు నిర్మించి ఇస్తామని ఇది తన హామీ అని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి 24 గంటల్లోనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తుందని వివరించారు. గత ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాల పోలేదని అడ్డగోలు కటింగ్లతో అడ్డంగా దోసుకున్నారని వివరించారు.అలాగే ఇందిరా గాంధీ జయంతికి ఖాతాలో పెన్షన్ డబ్బులు జమ మంజూరు ప్రొసీడింగ్స్ పొందిన లబ్ధిదారులందరికీ రాబోయే నవంబర్ 19న (మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి) సాయంత్రం లోపు నేరుగా బ్యాంక్ ఖాతాల్లో పింఛన్ సొమ్ము జమ అవుతుందని స్పష్టం చేశారు. మూడు సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగిన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చారని పెన్షన్లు సైతం 100% ఇస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు చెల్లిస్తూనే సంక్షేమ పథకాలను నిర్విరామంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు 29 రాష్ట్రాలలోనే ఎక్కడ లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్నారని వివరించారు. త్వరలో సహజ మరణానికి సైతం ఐదు లక్షల రూపాయల బీమాను అందించే విధంగా 3000 కోట్లు ఖర్చు చేసి బీమాను అందించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. మరియు వృద్ధులకు సైతం పెన్షన్లు అందిస్తాం ?గ్రామాల్లో పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులకు రాబోయే మార్చు,ఏప్రిల్ నెల నుంచి కొత్త ప్రక్రియ ప్రారంభించి, 3-4 నెలల వ్యవధిలో ప్రతి గ్రామంలో నూటికి నూరు శాతం అర్హులకు పింఛన్లు అందిస్తామని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేసిన అనంతరం, ప్రస్తుతం ఇస్తున్న రూ. 2,000 పింఛన్ మొత్తాన్ని ప్రభుత్వం భవిష్యత్తులో మరింత పెంచి ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు అలాగే మండలానికి మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లలో (రూ. 5 లక్షల ఆర్థిక సాయం) తో పేద ప్రజలు ఇప్పటికే ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించి పూర్తి చేసుకుంటున్నారని, ఇచ్చిన మాట ప్రకారం పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు.ఓదెల దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ, తహసిల్దార్ మహమ్మద్ షఫీ ఎంపీడీఓ, అనిల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు,సింగిల్ విండో చైర్మన్, పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో సర్పంచ్ లు ముఖ్య నాయకులు చేరిక



తానూర్:17నవంబర్(తెలంగాణ పత్రిక)

ముధోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ పెరుగుతోంది. కాంగ్రెస్, బిజెపి, పార్టీలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు గులాబీ గూటికి చేరారు. తానూర్ మండలానికి చెందిన పలువురు సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు మంగళవారం హైదరాబాదులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ముధోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రతినిధి డాక్టర్ పి. రమాదేవి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. తానూర్ మండలంలోని హంగీర్గ, దవగాం, ఏల్వి, జౌళ (బి), తొండాల, వడోనా, సింగన్గావ్ గ్రామాలకు చెందిన సర్పంచులతో పాటు జౌళ (బి), మహాలింగి, ఏల్వి గ్రామాల ఉప సర్పంచులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ చేరికలతో తానూర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కానుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశాం.

ఫరీద్‌పేట్ సర్పంచ్‌ను పదవి నుంచి తొలగించాలని వినతి



కామారెడ్డి ,నవంబర్ 17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాపల్వంచ మండలం ఫరీద్‌పేట్ సర్పంచ్ జీడిపల్లి నర్సింహారెడ్డిని సస్పెండ్ చేసి, శాశ్వతంగా పదవి నుంచి తొలగించాలని కోరుతూ గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్థులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. డూప్లికేట్ బిల్లుల ద్వారా నిధుల దుర్వినియోగం, 10 క్రిమినల్ కేసులు ఉన్నాయని ఆరోపిస్తూ పంచాయతీ రికార్డులు సీజ్ చేయాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.40 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే



హైదరాబాద్, నవంబర్ 17 (జూబ్లీ హిల్స్, తెలంగాణ పత్రిక):

ఆపదలో ఉన్న నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోంది.ఇందులో భాగంగా మంగళవారం యూసుఫ్‌గూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన మొత్తం రూ.40 లక్షల విలువైన 77 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారకుండా, ఆపద సమయంలో వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సహాయ కార్యక్రమాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బిజినె

జనరల్ అసిస్టెంట్ (అండర్ గ్రౌండ్) ఉద్యోగుల మార్పు వెబ్ కౌన్సెలింగ్ నిర్వహణ



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 17

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం రీజియన్ పరిధిలోని భూగర్భ గనుల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ఉపరితల (సర్ఫేస్) విధులకు మార్చేందుకు కొత్తగూడెంలోని ఆర్సీఓఏ క్లబ్‌లో వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా సీనియారిటీ ప్రాతిపదికన మొత్తం 145 మంది జనరల్ అసిస్టెంట్ (అండర్ గ్రౌండ్) ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగింది. వీరిలో 7 మంది ఉద్యోగులు కౌన్సెలింగ్‌కు గైర్హాజరు కాగా, మరో 3 మంది ఉద్యోగులు ఉపరితల విధులకు వెళ్లేందుకు తమ అంగీకారం లేదని తెలియజేశారు. మిగిలిన 135 మంది ఉద్యోగులకు వారి సీనియారిటీ ఆధారంగా జనరల్ అసిస్టెంట్ (సర్ఫేస్) పోస్టింగ్‌లు కేటాయించడం జరిగింది. ఇందులో కొత్తగూడెం ఏరియాకు 10 మంది ఉద్యోగులను, సత్తుపల్లి ఏరియాకు 125 మంది ఉద్యోగులను కేటాయించడం జరిగింది. ఈ వెబ్ కౌన్సెలింగ్ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, సీనియారిటీ ప్రాతిపదికన నిర్వహించి ఉద్యోగులకు పోస్టింగ్‌ల కేటాయింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు సిబ్బంది

ఎం. గోవిందరావు -- ఎస్ఓ టు జీఎం (కెజియం), సి. వెంకయ్య -- ఏజీఎం (ఐఈడీ), ఎస్. వెంకటేశ్వరరావు -- డీజీఎం (పర్సనల్), శంకర్ రెడ్డి -- డీజీఎం (ఐఈడీ), యోహాన్ -- డీజీఎం (ఐఈడీ), ఎల్. తిరుపతి -- పర్సనల్ మేనేజర్ (పియం), పి. కృష్ణ -- డిప్యూటీ పర్సనల్ మేనేజర్ (డిప్యూటీ పిఎం), ఎం. శ్రవణ్ -- డిప్యూటీ పర్సనల్ మేనేజర్ డిప్యూటీ పిఎం), కార్తీక్ శర్మ -- డిప్యూటీ మేనేజర్ (డిప్యూటీ మేనేజర్)తో పాటు పర్సనల్ ఐఈడీ శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటాపురం మేజర్ గ్రామ పంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలి

-ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ డిమాండ్



వెంకటాపురం. (నూగురు) నవంబర్ 17 : తెలంగాణ పత్రిక

మేజర్ గ్రామ పంచాయతీకి నియమితంగా కార్యదర్శిని నియించాలని జిఎస్పి జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు.వెంకటాపురం మండల కేంద్రంలో కొమరం భీం విగ్రహం ఆవరణంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిఎస్పి విద్యార్థి విభాగం నాయకులు పూనెం నితిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో.గోండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ హాజరై మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శి లేకపోవడంతో స్థానిక ప్రజలకు అనేక సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు.వెంకటాపురం గ్రామ పంచాయతీ ఇంచార్జిగా వ్యవహరిస్తున్న కార్యదర్శి ఎల్టిఆర్, 1/70 చట్టానికి విరుద్ధంగా వలస గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలకు ఇష్టానుసారంగా పర్మిషన్లు ఇస్తూ,ఏజెన్సీ చట్టాలు నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ నుండి బదిలీగా పంపించి,మళ్ళీ అదే కార్యదరికి తిరిగి వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీకి ఇన్చార్జిగా విధులు నిర్వహించడం పట్ల స్థానిక ప్రజానికానికి చాలా అనుమానాలకు తావిస్తుంది,దిన్ని జిల్లా అధికారులు ఒక్కసారి పరిశీలన చేయాలని తెలిపారు.దీని వెనుక ఉన్న అంతర్యామి ఏమిటో జిల్లా పంచాయతీ అధికారులు తేల్చిచెప్పాలని డిమాండ్ చేశారు. స్థానికంగా నివసిస్తున్న ఆదివాసులకు ఇంటి పన్నులు మంజూరు చేయకుండా అనేక ఇబ్బందులు పెడుతూ,ఆదివాసి కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్న పరిస్థితులు తలెత్తుతున్నాయని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 1/70కి విరుద్ధంగా మైదాన ప్రాంతాల నుండి అక్రమ వలసలు వస్తున్నప్పటికీ వాళ్లని నిరోధించకుండా వాళ్లకి అండగా నిలబడుతూ వారి అక్రమ భవనాలకు ఇంటి పన్ను మంజూరు చేస్తూ,1/70 ఎల్ టి ఆర్ చట్టాన్ని పాతర వేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా అధికారులు వెంటనే ఈ సమస్యల మరల పునరావృతం కాకుండా ఉండాలంటే వెంటనే వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీకి శాశ్వతంగా కార్యదర్శిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుంజా ప్రకాష్,పూనెం పార్థు,చంటి తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





-మొత్తం కొత్త పింఛన్ల అర్హులు: 4034 మంది

-ప్రతినెలా మొత్తం పింఛన్ వ్యయం: రూ.96,02,544

-ఎనిమిది మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో అర్హుల ఎంపిక

-ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 18 నవంబర్

మెదక్ నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి మరో ముందడుగుగా కొత్తగా చేయూత పింఛన్లకు అర్హత సాధించిన లబ్ధిదారులకు నేడు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేసారూ.ఎమెదక్ జిల్లా పరిధిలోని 8 మండలాలు, మున్సిపాలిటీలలో మొత్తం 4034మంది కొత్త పింఛన్లకు అర్హత సాధించారు. వీరికి ప్రతినెలా మొత్తం రూ.96,02,544 పింఛన్ రూపంలో అందనుంది. మండలాల వారీగా పింఛన్ల అర్హుల వివరాలు

1.హవేలీఘనాపూర్ మండలం -- 618 మంది

హవేలీఘనాపూర్ మండలంలో 618 మంది కొత్తగా చేయూత పింఛన్లకు అర్హత సాధించారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించడం అభినందనీయమని ఎమ్మెల్యే తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వర్గాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

2.మెదక్ మండలం -- 452 మంది

మెదక్ మండలంలో 452 మంది కొత్త పింఛన్లకు అర్హత పొందారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పాలనకు ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

3.మెదక్ మున్సిపాలిటీ -- 606 మంది

మెదక్ మున్సిపాలిటీ పరిధిలో 606 మంది కొత్త పింఛన్లకు అర్హత సాధించడం సంతోషకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో నివసించే పేదలు, ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని అన్నారు.

4.నిజాంపేట మండలం -- 257 మంది

నిజాంపేట మండలంలో 257 మంది కొత్తగా చేయూత పింఛన్లకు అర్హత సాధించారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు పేద ప్రజల సంక్షేమానికి కూడా ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

5.పాపన్నపేట మండలం -- 918 మంది

పాపన్నపేట మండలంలో అత్యధికంగా 918 మంది కొత్త పింఛన్లకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాపన్నపేట మండలంలోని అర్హులైన పెద్ద సంఖ్యలో లబ్ధిదారులకు పింఛన్లు అందడం ఆనందకరమని తెలిపారు. పేద కుటుంబాలకు ప్రతినెలా అందే పింఛన్ ఆర్థికంగా ఎంతో తోడ్పడుతుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు.

6.రామాయంపేట మండలం -- 323 మంది

రామాయంపేట మండలంలో 323 మంది కొత్త పింఛన్లకు అర్హత సాధించారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో భరోసా కల్పించడమే ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

7.రామాయంపేట మున్సిపాలిటీ -- 142 మంది

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో 142 మంది కొత్త పింఛన్లకు అర్హత పొందారు. పట్టణంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో చేయూత పింఛన్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

8.శంకరంపేట (ఆర్) మండలం -- 632

శంకరంపేట (ఆర్) మండలంలో 632 మంది కొత్త పింఛన్లకు అర్హత సాధించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి రాజకీయ వివక్ష లేకుండా సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే తమ ప్రభుత్వ విధానమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

నార్సింగ్ మండలం 4 గ్రామాల పెన్షన్స్ 86

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేదలు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. చేయూత పింఛన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు గౌరవప్రదమైన జీవనం సాగించేందుకు అండగా నిలుస్తాయని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడం మా ప్రభుత్వ బాధ్యత అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తూ మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే మా లక్ష్యం. ప్రజల ఆశీర్వాదం, సహకారంతో సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు.





నిరుపేదల కష్టాలను గుర్తించి ఇన్ని రోజులకు పెన్షన్ మంజూరు చేసిన ప్రభుత్వ విప్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు సర్పంచ్

ఓదెల/నవంబర్ 17 (తెలంగాణ పత్రిక)



గత కొన్ని సంవత్సరాలుగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుపేదల కళ్లలో ఆనందం నింపిన తెలంగాణ ప్రభుత్వానికి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావుకి జీలకుంట సర్పంచ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగిన సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రథమ పౌరురాలిగా గత కొన్నేళ్లుగా మా గ్రామ ప్రజల కష్టాలను ప్రతిరోజూ కళ్లారా చూశాను. ముఖ్యంగా భర్తను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న వితంతువు అక్కచెల్లెళ్లు, నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు, ఒంటరి మహిళలు, రేయింబవళ్లు మగ్గం నేసే పద్మశాలి చేనేత కార్మికులు, ప్రాణాలను పణంగా పెట్టి కల్లు గీసే గౌడ సోదరులు కొత్త పింఛన్ల కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూశారు. వారి కష్టాలని .ఆవేదనని అర్థం చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం... మన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు గారు ప్రజల కష్టాన్ని తన సొంత కష్టంగా భావించారు. పేదలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా, అర్హులైన ప్రతి పేదవాడి ఇంటికి వెలుగు నింపేలా తెలంగాణ ప్రభుత్వం ద్వారా పింఛన్లు మంజూరు చేయించి, నేడు స్వయంగా వారి చేతుల మీదుగా అందించడం ఎంతో సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు. ఆకలితో ఉన్నవాడికి అన్నం పెట్టడం కంటే, కన్నీళ్లలో ఉన్న పేదవాడి కళ్లలో ఆనందం చూడటం కంటే ఒక ప్రజాప్రతినిధికి ఇంతకంటే గొప్ప ఆత్మసంతృప్తి మరొకటి ఉండదని సర్పంచ్ కొనియాడారు. పింఛన్ అందుకుంటున్న ప్రతి ఒక్కరి గుండెల్లో ఎమ్మెల్యే చిరస్థాయిగా నిలిచిపోతారని, లబ్ధిదారుల దీవెనలు ఆయనకు, ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ రక్షగా ఉంటాయని ఆకాంక్షించారు. పేదల పక్షాన నిలబడి ఇంతటి భరోసా ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి మరియు ఎమ్మెల్యే విజయ రమణ రావు గారికి జీలకుంట గ్రామ ప్రజలందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

నూతన చేయూత పింఛన్ల పంపిణీ

-పేదల ముఖాల్లో చిరునవ్వులే లక్ష్యం..
అర్హులందరికీ సంక్షేమ పథకాలే అండ -- పోచారం

కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 17.

కోటగిరి ఉమ్మడి మండలంలోని పోతంగల్ ఎంఎంఆర్ ఫంక్షన్ హాల్ లో కోటగిరి రామ మందిర్ ఫంక్షన్ హాల్ లో నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో కొత్త ఆశలు నింపాలని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ సాయం అందాలన్నదే తన ఆకాంక్ష అని అన్నారు. పింఛన్ అనేది కేవలం నెలవారీ ఆర్థిక సాయం మాత్రమే కాదని, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేదలకు ఆత్మగౌరవంతో జీవించేందుకు ప్రభుత్వం అందిస్తున్న భరోసా అని పేర్కొన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు





అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అధికారం అనేది ప్రజలకు సేవ చేయడానికి ఒక బాధ్యత.. పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తన రాజకీయ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో అంగవైకల్యం ఎవరి జీవితానికీ అడ్డంకి కాకూడదనే మానవతా దృక్పథంతో, ఆర్థిక ఇబ్బందులతో సహాయక పరికరాలు పొందలేని వారికి పోచారం భాస్కర్ రెడ్డి తన సొంత నిధులతో లండన్ (ఖఖ)లో తయారైన ఆధునిక కృత్రిమ అవయవాలు, సహాయక పరికరాలను అందిస్తున్నామని తెలిపారు.

నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి అర్హులకు పరికరాలు అందిస్తామని, క్యాంపుల తేదీలను త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు. “ఇది రాజకీయాల కోసం కాదు.. ఓట్ల కోసం కాదు.. కేవలం మానవతా బాధ్యతతో చేస్తున్న సేవ. కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం” అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బర్ల మధుకర్ పోతంగల్ సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మండ్లు ఉమ్మడి మండలాల వివిధ గ్రామాల సర్పంచులు అధికారులు ఎంపీడీవో విష్ణు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల మహా పాదయాత్రను విజయవంతం చెయ్యండి

-ప్రత్యేక తెలంగాణ ఉద్యమ జ్వాలను రగిలించిన ఉద్యమకారులకు స్వరాష్ట్రంలో దక్కని గౌరవం
-ఈ నెల 22న ప్రారంభమయ్యే పాదయాత్ర కరపత్రం ఆవిష్కరించిన వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:(తెలంగాణ పత్రిక) నవంబర్, 17

ప్రత్యేక తెలంగాణ ఉద్యమ జ్వాల ఎలా రగిలిందో, ఆ ఉద్యమానికి ఊపిరి పోసింది ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. సకల జనుల సమ్మెతో, విద్యార్థుల ఆత్మబలిదానాలతో, ఉద్యోగుల పోరాటంతో, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల కదం తొక్కడంతో తెలంగాణ ఉద్యమ జ్వాల రగిలింది. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ఉద్యమకారులు నాడు వీధుల్లోకి వచ్చి కొట్లాడితేనే నేడు ప్రత్యేక తెలంగాణ వచ్చింది. కానీ ఆ ఉద్యమానికి ఊపిరి పోసిన ఉద్యమకారులకు ప్రత్యేక రాష్ట్రంలో దక్కాల్సిన గౌరవం దక్కలేదని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హన్మకొండ నయీమ్ నగర్ లోని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ తమ్మల శోభరాణి చేపట్టనున్న పాదయాత్ర కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ..నాడు తెలంగాణ ఉద్యమ జ్వాలను రగిలించింది ఉద్యమకారులే. నేడు ఆ ఉద్యమకారుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వారికి అధికారంలో వాటా లేదు, నీళ్లు, నిధులు, నియామకాలలో వాటా లేదు. ఇది అమరవీరుల ఆశయానికి తూట్లు పొడిచినట్లేనన్నారు. తెలంగాణ



ఉద్యమ నాయకురాలు శ్రీమతి తమ్మల శోభరాణి చేస్తున్న పోరాటం, ఈ పాదయాత్ర మరో ఉద్యమ జ్వాలను రగిలించే విధంగా ఉందని, నీళ్లు, నిధులు, నియామకాల కోసం నాడు పోరాటం – ఆత్మగౌరవం, అధికార పదవుల కోసం నేడు కదం తొక్కుదాం అనే ఆమె నినాదం ప్రతి ఉద్యమకారుడి గుండెల్లో మారుమోగాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్రతోనైనా ప్రభుత్వం దిగివచ్చి, ఉద్యమకారులకు అధికారంలో వాటా, నీళ్లు, నిధులు, నియామకాలలో వాటా ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరుతున్నాం. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులంతా ఈ పాదయాత్రలో పాల్గొని ఈ పాదయాత్ర విజయవంతం చేయాలని వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. వరంగల్ పోచం మైదాన్ రాణి రుద్రమదేవి విగ్రహం నుండి హైదరాబాద్ లోని అమరవీరుల స్మారక భవనం వరకు సాగే ఈ పాదయాత్రకు బీసీ సంక్షేమ సంఘం పూర్తి మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణా ఉద్యమ కారులు నరెడ్ల విజయ, కొడెపాక అన్నపూర్ణ, గిరిబోయిన రాధిక, ఇంజె బావన, జూపాక ఇందిరా, ప్రమాదదేవి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు

కామారెడ్డి ,నవంబర్ 17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లాలోని ప్రతి అర్హత కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాల నిర్వహణ నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు నమోదు ప్రక్రియ అర్హులైన ప్రతి కుటుంబం పథకంలో నమోదు చేసుకునేలా విస్తృత ప్రచారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించి, ఎవరూ మిగిలిపోకుండా బీమా నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపై ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు, మండల గణాంక అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పథకం విధివిధానాలు, ఆన్లైన్ దరఖాస్తు నమోదు ప్రక్రియపై కలెక్టర్ సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి అర్హ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ఒకరికి మాత్రమే బీమా వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీ ఆధారంగా అర్హతను నిర్ధారించనున్నట్లు తెలిపారు. 1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించిన వారు ఈ పథకానికి అర్హులని వివరించారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అర్హులైన కుటుంబాల నమోదు ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 25 మండలాల పరిధిలో ఉన్న 532 గ్రామ పంచాయతీలతో పాటు ఎల్లారెడ్డి, బిచ్కుంద, బాన్సువాడ, కామారెడ్డి మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి వార్డులో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సెలవు దినాలు మినహా ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పథకం నమోదు ప్రక్రియలో రేషన్ కార్డు నంబరునే దరఖాస్తు నంబరుగా పరిగణించనున్నట్లు కలెక్టర్



తెలిపారు. రేషన్ కార్డు లేని కుటుంబాలకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రత్యేక కోడ్ ఆధారంగా గుర్తింపు సంఖ్య కేటాయించి నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డులో ఈ-కేవైసీ పెండింగ్లో ఉన్న కుటుంబాలు సంబంధిత రేషన్ షాపులో వెంటనే ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. బీమా పొందే వ్యక్తి శిబిరానికి స్వయంగా హాజరై తన వివరాలు, నామినీల వివరాలను అందించడంతో పాటు దరఖాస్తుపై సంతకం చేయడం తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇతరుల ద్వారా తీసుకువచ్చిన లేదా వేరే చోట సంతకం చేసిన దరఖాస్తులను స్వీకరించరాదని అధికారులకు సూచించారు. దరఖాస్తుదారుడు తన ఆధార్ కార్డు ప్రతితో పాటు మొబైల్ నంబరును అందించాల్సి ఉంటుందని తెలిపారు. కుటుంబ సభ్యుల్లో ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా పేర్కొన్న సందర్భంలో ప్రతి నామినీకి కేటాయించే వాటాను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుపై సంతకం తీసుకునే ముందే నామినీ వివరాలు, వారికి కేటాయించిన వాటాల వివరాలను దరఖాస్తుదారునికి చదివి వివరించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలును అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని, జిల్లాలోని ప్రతి అర్హ కుటుంబానికి ఈ పథకం ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో సీపీఓ రఘునందన్, డీఆర్డీఓ దామోదర్ రెడ్డి, సీఈఓ చందర్, ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి, డీఎస్ఓ వెంకటేష్, డీఎం శ్రీకాంత్, సంబంధిత జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

దాసరి ఉష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా పోస్టర్ను ఆవిష్కరణ



ఓదెల/నవంబర్ 17 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లిలోని సిందూర ఐటీఐ కాలేజీలో ఈ నెల 22న ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ మరియు దాసరి ఉష ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఓదెల మండల కేంద్రంలో ఆవిష్కరించిన ఫిట్ అండ్ ఫ్యూచర్ జిల్లా అధ్యక్షులు మచ్చ రాహుల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లిలో 22న జరుగుతున్న ఈ ఈవెంట్లో ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలు పాల్గొంటున్నాయి. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్ పూర్తి చేసిన నిరుద్యోగులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం. రాబోయే రోజుల్లో ఉపాధి సమస్యలు రాకుండా, ఓదెల మండల ప్రజలు, మహిళలు, పెద్దపల్లి ప్రాంత ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని స్థిరపడాలి. స్థానిక అవసరాలను గుర్తిస్తూ, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో దాసరి ఉష చేస్తున్న కృషి ప్రశంసనీయం మేమంతా ఎల్లప్పుడూ వారి వెన్నంటే ఉంటాం నిరుద్యోగ భృతిని అరికడుతూ ఉంటాం. ఇ కార్యక్రమంలో ఫిట్ అండ్ ఫుచర్ జిల్లా అధ్యక్షులు మచ్చ రాహుల్. జిల్లా ఉపాధ్యక్షులు కాల్వల చరణ్. ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ ఓదెల గ్రామ ప్రెసిడెంట్ తుడి శ్రీధర్ (సిద్దు) బి ఆర్ ఎస్ నాయకులు బిరం రవి. పల్లె రాకేష్.తూడి సురేష్ మాట్ల సతీష్. బొడ్డు అనిల్ కుమార్ ముంజల మధు పాల్గొన్నారు

ఉచిత కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 200 మంది.. సర్టిఫికేట్లు అందజేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్



హైదరాబాద్, నవంబర్ 17 (జూబ్లీ హిల్స్, తెలంగాణ పత్రిక):

మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని శ్రీరామ్ నగర్‌కు చెందిన 200 మంది మహిళలు ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా యూసుఫ్‌గూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువపత్రాలను అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదిగి, తమ కాళ్లపై తాము నిలబడాలనే లక్ష్యంతో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు త్వరలోనే కుట్టుమిషన్లు కూడా అందజేస్తామని హామీ ఇచ్చారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సొసైటీ ప్రతినిధులు, శిక్షణ పొందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హెచ్.పి.వి వ్యాక్సిన్ శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

-హెల్త్ కమిషనర్ కాన్ఫరెన్స్ రివ్యూ

జగిత్యాల, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో మంగళవారం హెల్త్ కమిషనర్ అధ్యక్షతన కాన్ఫరెన్స్ రివ్యూ నిర్వహించారు. ఈ మీటింగ్‌కు జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ సుజాత జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ జైపాల్ రెడ్డి వివిధ విభాగాల అధికారులు హాజరయ్యారు. జిల్లాలో అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని కమిషనర్ క్షుణ్ణంగా సమీక్షించారు. ముఖ్యంగా హెచ్.పి.వి వ్యాక్సినేషన్ తల్లి శిశు ఆరోగ్యం టీకాల కార్యక్రమం శిశు మరణాల నివారణపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా హెల్త్ కమిషనర్ మాట్లాడుతూ హెచ్.పీ.వి వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం ఒక అవకాశం – ముందు జాగ్రత్త కోసం ఒక అడుగన్నారు. ఇది కేవలం టీకా కాదు ఆడపిల్లల భవిష్యత్తుకు రక్షణ అని వివరించారు. 9 నుంచి 14 ఏళ్ల బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్ అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దన్నారు.ప్రతి పాఠశాల ప్రతి గ్రామంలో లక్ష్యం పూర్తి కావాలని ఆయన ఆదేశించారు. శిశు మరణాలను తగ్గిద్దాం సురక్షిత భవిష్యత్తును నిర్మిద్దామని గర్భిణీలకు సకాలంలో పరీక్షలు పోషకాహారం ఆసుపత్రిలో ప్రసవాలు నవజాత శిశువులకు టీకాలు తప్పనిసరిగా అందాలని సూచించారు. ఆశా ఏఎన్ఎంలు క్షేత్ర స్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. ప్రజల్లో అపోహలు ఉంటే తొలగించి వ్యాక్సిన్ పై నమ్మకం కలిగించాలని అన్నారు. అలాగే జిల్లాలో ఆరోగ్య సూచీలు మెరుగుపడేలా ప్రతి ప్రోగ్రామ్ ఆఫీసర్ బాధ్యతగా పని చేయాలని వారానికి పురోగతి నివేదికలు అందించాలని కమిషనర్ సూచించారు. తల్లి శిశు మరణాలు లేని జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అందుకు అందరూ సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బిజినెస్

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలి

-శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



(తెలంగాణ పత్రిక) నవంబర్ 17,సూర్యాపేట :

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో హాస్పటల్ నిర్వాహకులు లాప్రోస్కోపి సర్జన్ వైద్యులు ఖమ్మంపాటి కృష్ణ గౌడ్, కొండపల్లి కార్తీక్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ సిద్ధి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వైద్యం అనేది సేవాభావంతో కూడుకున్నదని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. నూతనంగా ప్రారంభించిన ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ తమ ఆస్పత్రిలో జనరల్ సర్జన్, లాప్రోస్కోపిక్, యూరాలజీ, ప్లాస్టిక్ సర్జరీ సదుపాయాలు ఉన్నాయని సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, తెలంగాణ పర్యటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తీగలగుట్టపల్లిలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రం.

- ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య.



(తెలంగాణ పత్రిక) నవంబర్ 17 కరీంనగర్ ప్రతినిధి :

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనులు చేయాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ లోని 2 వ డివిజన్ తీగలగుట్టపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధ్యానం కొలుగోలు కేంద్రం ప్రారంభమైంది. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి, ధాన్యం తూకం వేసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య ను రైతులు, సంఘం నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ధ్యానం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. కొనుగోలు కేంద్రం లో రైతులకు అవసరమైన గన్ని బ్యాగులు, టార్పలిన్లు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. కాంటా వేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించే విధంగా రవాణా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులు తేమ శాతం లేకుండ ధాన్యం ఆరబెట్టాలని తేమ శాతం లేకుండా ఉంటేనే సరైన ధర వచ్చే అవకాశం ఉందని సూచించారు. రైతులు కూడ నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వాలు కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని పిలుపు నిచ్చారు. రైతులు ధళారుల మాటలు నమ్మి మోసపోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, నగునూరు సర్పంచ్ సాయిళ్ళ శ్రావణి-మహేందర్, మాజీ జెడ్పిటిసి కాశెట్టి శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై అధికారులతో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సమీక్ష సమావేశం



జగిత్యాల, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక):

ఖరీఫ్ (వానాకాలం) ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లాలో ప్రతిపాదించిన అన్ని కొనుగోలు కేంద్రాలలో పూర్తి స్థాయిలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం పంట సీజన్‌లో జిల్లావ్యాప్తంగా మొత్తం 438 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు ఫాక్ ప్రమాణాల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చిన వెంటనే కొనుగోలు చేసేలా అధికారులు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 30 శాతం పంట కోతలు పూర్తయ్యాయని ప్రస్తుతం ప్రైవేటు వ్యాపారులు మద్దతు ధర కంటే అధిక ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యంలో తేమ శాతం ఎఫ్.ఏ.క్యూ. నిబంధనల పరిధిలో ఉన్నట్లయితే కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అవసరమైన సందర్భాల్లో గోదాములో భద్రపరిచేందుకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ధాన్యాన్ని గోదాములకు తరలించే సమయంలో తేమ శాతం విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ధాన్యం కొనుగోలుకు వినియోగించే వాహనాల కదలికలను నిరంతరం పర్యవేక్షించేందుకు జీపీఎస్ ట్రాకింగ్ పరికరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ప్రైవేటు కొనుగోళ్ల పై రైతులకు స్పేచ్ఛ కల్పించాలి:

ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం జిల్లాలో పండించిన ధాన్యంను ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేసే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినప్పుడు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రైవేటు మార్కెట్‌లో రైతులకు మంచి ధర లభిస్తున్నప్పుడు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని రైతులపై ఎలాంటి ఒత్తిడి చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు తమ పంటను ఎక్కడ విక్రయించుకోవాలనే విషయంలో పూర్తి స్వేచ్ఛ ఉండాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ప్రసునాంబ సివిల్ సప్లై అధికారులు డిఏఓ సిపిఓ ట్రాన్స్పోర్ట్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నివాసం పై కాంగ్రెస్ దాడి అప్రజాస్వామికం

-ప్రజాతీర్పును జీర్ణించుకోలేకనే కాంగ్రెస్ నాయకుల కక్షసాధింపు రాజకీయాలు -- దావ వసంత సురేష్



జగిత్యాల, నవంబర్ 17 (తెలంగాణ పత్రిక):

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ మెట్‌పల్లిలోని నివాసంపై కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చేపట్టిన ముట్టడి దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ తీవ్రంగా ఖండించారు. కోరుట్ల నియోజకవర్గంలో డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యేగా విజయం సాధించడాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారనే విషయం వారి రాజకీయ వ్యవహారశైలిని చూస్తే అర్థమవుతోంది. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాల్సింది పోయి ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధి నివాసంపై ముట్టడికి దిగడం వారి రాజకీయ అసహనానికి నిదర్శనమని గతంలో కోరుట్ల ఎమ్మెల్యేగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషి ప్రజలకు అందించిన సేవలను గుర్తించిన ప్రజలు ఆయన తనయుడు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు. మంచి వైద్యుడిగా ఉన్నత విద్యావంతుడిగా ప్రజాసేవ పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తిగా ఆయనపై ప్రజలు విశ్వాసం ఉంచారు. తండ్రి చూపిన అభివృద్ధి బాటలో తనయుడు కూడా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు నియోజకవర్గ అభివృద్ధి యువతకు ఉపాధి విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. కానీ అభివృద్ధి ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడటం బాధాకరమని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం ఉంటే అభివృద్ధి పనుల్లో పోటీ పడాలి. ప్రజా సమస్యల పరిష్కారంలో పోటీ పడాలి. అంతేకానీ ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యే నివాసంపై దాడులు ముట్టడులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను డిమాండ్ చేస్తున్నాను.

సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలి

-టీఎస్ సీపీఎస్ఈయు జిల్లా అధ్యక్షులు లక్కపాక ప్రవీణ్ కుమార్



(తెలంగాణ పత్రిక) నవంబర్ 17,సూర్యాపేట:

సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్ సిపిఎస్ఈయు జిల్లా అధ్యక్షులు లక్కపాక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం టీఎస్ సీపీఎస్ఈయు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయం ఎదురుగా సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానంను పునరుద్ధరించాలని కోరుతూ ధర్మదీక్షను చేపట్టారు.ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా అధ్యక్షులు లక్కపాక ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ సీపీఎస్ రద్దు మూడు సంవత్సరాలైన జరగకపోవడం బాధాకరమని అన్నారు.వెంటనే సీపీఎస్ రద్దుకు చర్యలు చేపట్టాలన్నారు.సీపీఎస్ విధానంతో ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా లేదన్నారు.ఉద్యోగుల పదవీ విరమణ అనంతర జీవితానికి ఆర్థిక భద్రత కల్పించాలంటే పాత పెన్షన్ విధానాన్ని తిరిగి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ధర్మదీక్ష విజయవంతం అయిందని, సహకరించిన ఉపాధ్యాయ, ఉద్యోగస్తులందరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు, జిల్లా కోశాధికారి గుయ్యని ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ యూసుఫ్, నారాయణ సతీష్ కుమార్ మణి, ఖాసీం, వెంకటేశ్వర్లు, సుధాకర్, గోపిరెడ్డి, వీరారెడ్డి, జయంత్, బెల్లంకొండ సైదులు, నేతికండ్ల విజయ్, సుభాష్ చంద్రబోస్, శ్రీధర్, లింగరాజు, ఎర్రమళ్ళ శ్రీను, సుధాకర్, జయశ్రీ, రేణుక, వివిధ శాఖల సీపీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

20 ఏళ్లుగా ఎదురుచూపులు.. అనంతారం పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలి

-సీఎం ప్రజావాణి రాష్ట్రస్థాయి ఇన్‌చార్జి గడ్వాల విజయలక్ష్మికి వినతి

(తెలంగాణ పత్రిక),నవంబర్ 17 సూర్యాపేట :

పెన్‌పహాడ్ మండలం అనంతారం గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ గ్రామస్థులు సీఎం ప్రజావాణి రాష్ట్రస్థాయి ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా మండలి వైస్ చైర్‌పర్సన్ గడ్వాల విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని నిరుపేద కుటుంబాలు గత 20 సంవత్సరాలుగా సొంత ఇంటి స్థలాల కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. 2007లో అప్పటి ప్రభుత్వం సర్వే నంబర్ 73లోని ఎకరా 2.06 గుంటల భూమిని పేదలకు ఇంటి స్థలాలు కల్పించేందుకు సేకరించినప్పటికీ, ఇప్పటివరకు భూ పంపిణీ జరగలేదని వివరించారు.అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇదే సర్వే నంబర్‌కు బై నంబర్ ఏర్పాటు చేసి నాన్ అగ్రికల్చర్ భూమిగా నమోదు చేసే ప్రయత్నం జరిగిందని, స్థానికుల అభ్యంతరాలతో ఆ ప్రక్రియ నిలిచిపోయిందని వినతిపత్రంలో పేర్కొన్నారు.సంబంధిత రెవెన్యూ రికార్డులను సమగ్రంగా పరిశీలించి, అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలు కేటాయించడంతో పాటు, ఇంటి స్థలాలు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మామిడి అంబేద్కర్, మల్లికా తదితరులు పాల్గొన్నారు.

